

**మాస్టర్ ఎం.బి.యస్.**

మాస్టర్ ఎం.ఎన్. గారి ఆశీస్సులతో వారి సమక్షంలో 1940లో పిడుగురాళ్ళ యోగ స్కూలు ప్రారంభించి, 1940 నండి 1960 వరకు యోగ స్కూలు నిర్వహించిన మహనీయుడు

# మాస్టర్ ఎం.ఎన్.

## (శ్రీ మైనంపాటి నరసింహాం)

## గారి జీవిత చరిత్ర – ప్రవచనములు

(మాస్టర్ సి.వి.వి. గారి డైరెక్ట్ మీడియం)



భక్తి పూర్వకముగా మాస్టర్ ఎం.ఎన్ గారికి అంకితం.

**అక్కిరాజు విద్యారణ్యులు**

TO ORDER A C… J. NARAYANA MURTHY . CELL: 9849522671

**మాస్టర్ ఎం.ఎన్.**
(శ్రీ మైనంపాటి నరసింహం)
గారి జీవిత చరిత్ర - ప్రవచనములు
(మాస్టర్ సి.వి.వి. గారి డైరెక్ట్ మీడియం)
యోగమిత్రులకు ప్రచారము కొరకు


సర్వహక్కులు పబ్లిషర్స్‌వి.
Year of Publication **March 2012**


This book or part there of shall not be reproduced in any form
with out permission of the publisher



ప్రచురణ :
**సత్య యోగ సాధక మండలి,** పిడుగురాళ్ళ యోగ స్కూలు

మొదటి ముద్రణ : **700 కాపీలు**

పుస్తకములు దొరకు చోటు :
**శ్రీమతి యం. విజయభారతి &**
**శ్రీ జానపాటి నారాయణ మూర్తి**
సెల్ నెం: 98495 22671
పిడుగురాళ్ళ యోగా స్కూల్
జానపాడు రోడ్,
పిడుగురాళ్ళ - 522413
&
**A .గోవర్ధన శర్మ**
S/o. శ్రీ విద్యారణ్యులు
11-4-3, అరుణా అపార్ట్‌మెంట్స్ **G-1**
శేషయ్య మెట్ట - రాజమండ్రి - 533103
ఫోన్: 0883 - 2472568, సెల్ నెం: 9394094042

Price : **Rs.60/-**

ముద్రణ :
**తేజ గ్రాఫిక్స్,**
పిడుగురాళ్ళ. సెల్ : 9032261802



TO ORDER A COPY CONTACT: J. NARAYAN




**అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, ఆది**
**పరబ్రహ్మం, భక్తరహిత తారక రాజయోగ స్థాపకులు**
**మాస్టర్ సి.వి.వి.**
**కంసుపాటి వెంకటరావు వెంకాసామిరావు**

# పరిచయము

"శ్రేష్ఠుడైన పురుషుని ఆచరణమునే ఇతరులును అనుసరింతురు. అతడు ప్రతిష్ఠితము గావించిన ప్రమాణములనే లోకులందరు పాటించెదరు." అని గీతోపదేశము. మాస్టర్ సి.వి.వి. గారు స్థాపించిన భ్రుక్తరహిత తారక రాజయోగమును వారి అనంతరము ఆంధ్రప్రదేశమున సుప్రతిష్ఠితముగావించిన మహానుభావులలో అగ్రగణ్యులు, ఒంగోలు మాస్టర్‌గా ప్రసిద్ధులయిన శ్రీ మైనంపాటి నరసింహం గారు, వీరు.29.12.1919వ తేదీన కుంభకోణములో మాస్టర్ గారి వద్ద 'ఇనిషియేషన్' తీసికొనిరి. వీరు వృత్తి రీత్యా లాయరు. వీరు మొదట బాపట్లలో ప్రాక్టీస్ ప్రారంభించిరి. 1912లో ఒంగోలులో సబ్‌కోర్టు స్థాపించినపుడు, ఒంగోలు చేరి లాయర్‌గా అచ్చటనే స్థిరపడిరి. అనేక వ్యాధిగ్రస్తులకు యోగట్రీట్‌మెంట్ ద్వారా స్వస్థతకలిగించిరి. అట్లు ఉపశవనము పొందినవారు వీరి ద్వారా యోగములో చేరి ప్రాక్టీస్ చేసికొనెడివారు. 1927నాటికి దాదాపు 30-40 మందికి యోగదీక్ష నొసగిరిరి. 1927లో వారి వద్ద యోగములో చేరిన సాధకులలో ప్రముఖులు బ్రహ్మాండం కుటుంబరావు గారు, తాము కూడ కుంభకోణములో మాదిరిగా అన్ని కోర్సులు చేసెదమని, తమచే ఆకోర్సులు చేయించమని పట్టుపట్టిరి. ఎం.ఎన్.గారు మాస్టర్ గారి అనుమతితో సాధకులచే 1928 నుండి వరుసగా అన్ని కోర్సులు చేయించిరి. వీరు 1927, మార్చి 21వ తేదీన ఒంగోలులో యోగస్కూలు స్థాపించి అప్పటినుండి వారు 1940 మార్చి 11న శరీరము చాలించువరకు షుమారు రెండు వేలమందికి ఇనిషయేషన్ చ్చి మాస్టర్ గారి యోగసాధకులుగ చేర్చిరి. యోగ స్కూలు స్థాపించిన అనతికాలములోనే వీరు మాస్టర్ స్థితిని పొంది సాధికారముగా, కుంభకోణము మాస్టర్‌గారు స్థాపించిన యోగలక్ష్య సాధన కార్యక్రమమును ముందుకు కొనసాగించిరి. వీరివద్ద యోగములో చేరినవారందరు యోగసాధనలో ఉన్నత స్థితికి చేరినవారే. వీరిలో మారెళ్ళ ఆదినారాయణగారు, బ్రహ్మాండం కుటుంబరావుగారు, మన్నవ హనుమంతరావుగారు, వేదాంతం లక్ష్మీనారాయణ గారు, గూడూరు వెయ్యన్నగారు, మారెళ్ళ బసవశేషగిరిరావు గారు, గంగరాజు వేంకట కృష్ణయ్య గారు, కవులూరి సీతారామయ్యగారు, ప్రముఖులు మాస్టర్ ఎం.ఎన్. గారి జీవితచరిత్రను చాల కాలము క్రిందట గూడూరు నమశ్శివాయ



**ముచికుంద మహర్షి అంశలో జన్మించిన మహనీయుడు,**
**ఒంగోలు మాస్టర్‌గా ప్రసిద్ధికెక్కిన మాస్టర్ ఎం.ఎన్.**
**(మైనంపాటి నరసింహం)**

TO ORDER A COPY CONTACT: J. NARAYAN



అక్కిరాజు విద్యారణ్యులు

## మాస్టర్ ఎం.ఎన్. గారి జీవిత చరిత్ర ప్రవచనములు

### విషయసూచిక

#### ప్రథమ భాగము


పేజీలు

మాస్టర్ గారి జీవిత చరిత్ర

1. మొదటి దశ

జననము, బాల్యము, విద్యాభ్యాసము 1 - 4

2. రెండవ దశ

వివాహము, న్యాయవిద్యాభ్యాసము, గ్రంథరచన, అనారోగ్యము, తల్లిదండ్రుల నిర్యాణము, న్యాయవాదవృత్తి, క్రీడాసక్తి, సంసారము-సంతానము, మనోవ్యాకులత భ్రికుటిరహిత తారక రాజయోగ ప్రవేశము, బాపట్ల నివాసము, పెద్ద కుమార్తె వివాహము 5 - 12

3. మూడవ దశ

వృత్తి నిర్వహణ, భ్రికుటిరహిత తారకరాజయోగాభ్యాసము, యోగచికిత్స, ఒంగోలులో స్వగృహనిర్మాణము, యోగాను భూతిసత్యయోగ స్కూలు స్థాపన, యోగోపదేశములు, యోగ సమావేశములు, యోగప్రవచనములు, సంసార బాధ్యతలు సర్దుబాట్లు, దేహత్యాగము 12-33


#### ద్వితీయ భాగము

**యోగసిద్ధాంతవ్యాసములు - యోగ ప్రవచనలు**


4. సింబల్స్ 34 - 35
5. రాశి కోర్సు - ప్రాక్టీస్ చేయువిధానము 35 - 39
6. ట్రిపుల్ 39 - 42
7. శ్వాన్ - షైన్ 43 - 46
8. యోగప్రవచనములు 46 - 109
9. అనుబంధము - ఉపదేశములు 110- 119
10. ప్రేయర్ ఫారమ్ 120- 123


TO ORDER J. NARAYANA MURTHY . CELL : 98495226..

## ముందుమాట

మా తండ్రిగారు కీర్తిశేషులు అక్కిరాజు విద్యారణ్యులు గారు 2003 సం॥లో లైఫ్ అండ్ సేయింగ్స్ ఆఫ్ మాస్టర్ ఎం.ఎన్. అనుపేరుతో శ్రీ మైనంపాటి నరసింహం గారి జీవితల చరిత్ర ప్రవచనములను ఆంగ్లములో రచించి అచ్చు వేయించిరి. చాలా మంది యోగమిత్రులు తెలుగులో ఎం.ఎన్. గారిపై గ్రంధమును ప్రచురించమని కోరగా వారు దానిని తెలుగులో వ్రాయుటకు పూనుకొనినారు. తదుపరి యోగా థియరి మరియు కోర్సెస్ అను రెండు ఆంగ్ల గ్రంధములను యోగసాధకులకు అందించారు.

మా తండ్రి ఏప్రియల్ 25, 2011న పరమపదించగా ఎం.ఎన్. గారి తెలుగు ప్రవచనములను నాన్న గారి మోగమిత్రులు శ్రీ భావన్నారాయణ గారి ద్వారా నాన్న గారి మిత్రులు సమకాలీకులు అయిన శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తిగారికి పంపి దీనిని అచ్చువేయుటకు వీలుగా మార్చమని కోరగా వారు దయతో అంగీకరించి వారి యోగమిత్రుల సహకారముతో దీనిని ప్రచురణకు సిద్ధం చేసినారు. శ్రీ భావన్నారాయణ గారికి, శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తిగారికి వారికి సహకారం అందించిన యోగమిత్రులకు మా అందరి తరపున ధన్యవాదములు తెలుపుకొనుచున్నాను.

ఈ గ్రంధమును అచ్చువేయుటకు సహకారం ఆర్ధిక సహాయము అందించిన యోగమిత్రులు, సర్వశ్రీ

| | | |
|---|---|---|
| 1) | డి. రాఘవేంద్ర ప్రసాద్ | - 6000 |
| 2) | డి. శ్రీనివాసరావు | - 5000 |
| 3) | యు.ఎ. భరద్వాజ్ | - 5000 |
| 4) | శ్రీనివాస్ - గోదావరిఖని | - 1000 |
| 5) | ఆర్. సరోజని | - 1000 |
| 6) | యం. బాలసుబ్రహ్మణ్యం | - 2000 |
| 7) | అజ్ఞాత సాధకుడు | - 750 |
| | మొత్తము | 20,750 |

ఈ గ్రంధమును అచ్చువేయించిన పిడుగురాళ్ళ యోగస్కూల్ నిర్వాహకులు శ్రీ జానపాటి నారాయణమూర్తి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

యోగసాహిత్యం ప్రచారం బాగా జరగాలని అందరికి ఆఫలం అందాలని మా తండ్రి గారు నిరంతరం కోరుకొనేవారు. వారి ఆకాంక్షకు అనుగుణంగా ఈ గ్రంధాన్ని యోగసాధకులు చదివి తరించాలని కోరుతూ...

రాజమండ్రి.

తేది.21.03.2012. అక్కిరాజు. గోవర్ధన శర్మ.

గారు, 'మాగురు దేవులు' అను చిన్న పుస్తకమును వెలువరించి, అందు క్లుప్తముగా వారి జీవిత విశేషములు తెలుపబడినవి. కీ॥శే॥ యోగమిత్రులు అక్కిరాజు విద్యారణ్యులు గారు 2003లో ఆంగ్లములో లైఫ్ అండ్ సేయింగ్స్ ఆఫ్ మాస్టర్ ఎం.ఎన్. అనుపేరుతో మాస్టర్ ఎం.ఎన్. గారి జీవిత చరిత్ర ప్రవచనములు అను పుస్తకములను ప్రకటించిరి. అందు ఒంగోలు మాస్టర్ గారిని గురించి వారు చేసిన ప్రసంగములను గురించి విపులముగా తెలిపిరి. ఈ పుస్తకము ఆంగ్ల భాషలో నుండుటచే ఆ భాషరాని యోగసాధకులు, ఆశించిన ప్రయోజనము పొందలేక పోయిరి. శ్రీ అక్కిరాజు విద్యారణ్యులు ఇటీవల పరమపదించిన తరువాత, వారి వద్ద నున్న యోగ పుస్తకములలో వారు బహుకాలము క్రిందట తెలుగులో ఎం.ఎన్. గారి జీవితచరిత్ర - ప్రసంగములు అనే పుస్తకము వ్రాతప్రతిని వారి జ్యేష్ఠ కుమారులయిన ఎ. గోవర్ధన శర్మ గారు చూచిరి. అది కొంతవరకు శిథిలావస్థలో నున్నది. దానిని అచ్చొత్తించి సాధకులకందించవలెనని వారికి కోరికలిగినది. ఆకుటుంబమునకు చిరపరిచితులైన ఖమ్మం యోగమిత్రులు భావనారాయణగారితో ఈ విషయము ముచ్చటించి దానిని వారికప్పగించి, ప్రచురణకనుకూలముగా దానిని సరిచేసి యిచ్చిన తాను సాధకుల సహకారముతో ప్రకటించెదనని తెలిపిరి. మిత్రులు భావనారాయణగారు, ఆ వ్రాతప్రతిని నాకందించి ఆభారమును వహింపవలసినదిగా కోరిరి. నా ఓపిక కొలది ఆ పుస్తకమును అచ్చొత్తించుటకు అనువుగా శుద్ధప్రతిని తయారుచేసి, వారికి పంపితిని, ఈ పుస్తకము మొదటి భాగములో సవివరముగా వారి జీవిత చరిత్ర రెండవ భాగము ఎం.ఎన్ గారు అనేక సందర్భములలో చెప్పిన విశేషములు, అనుబంధములో మరికొన్ని ప్రవచనములు చేర్చబడినవి. శుద్ధప్రతిని తయారుచేయుటలో సహకరించిన యోగమిత్రుడు దామరాజు శ్రీనివాసరావుకు మాస్టర్‌గారి కరుణాకటాక్షములు లభించుగాక! యోగసాధకుల యోగడెవలప్‌మెంట్‌కు ఈ పుస్తకము ఎంతయు దోహదము చేయగలదని ఆశిస్తున్నాను.

ఇట్లు,
యోగమిత్రుడు
**రాజశేఖరుని కృష్ణమూర్తి**

సికింద్రాబాద్,
ది.30.09.2011

TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL. 9849522671

# నివేదన

## శ్రీ అక్కిరాజు విద్యారణ్యులు గారిని గురించి సూక్ష్మంగా....

1925 సం. సెప్టెంబర్ నెల 20వ తేదీన ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు శ్రీ నిత్యానందం, శ్రీమతి వేంకట బుచ్చి సుబ్బమ్మ పుణ్యదంపతులకు ప్రథమ సంతానంగా గుంటూరు జిల్లా, నర్సరావుపేటలో జన్మించారు.

వీరి తండ్రి శ్రీనిత్యానందంగారు ఉపాధ్యాయవృత్తిని చేపట్టి వెనుకబడిన పల్నాడు ప్రాంతాన్ని కుల, మత, వర్గ రహితంగా మార్చిన గొప్ప సంఘ సేవకుడు, సంస్కారి.

శ్రీ విద్యారణ్యులు గారికి పెదతండ్రి వరుస అయిన శ్రీ అక్కిరాజు ఉమాకాంత విద్యాశేఖరులు చెన్నపట్నం ప్రెసిడెన్సీ కళాశాలలో సంస్కృత ప్రొఫెసర్‌గా పనిచేశారు.

వీరి ధర్మపత్ని శ్రీమతి వేంకట ప్రేమలత 1932 నవంబరులో జన్మించారు. 14వ ఏటనే వివాహం జరిగింది. 5గురు కుమారులు, 4గురు కుమార్తెలు జన్మించారు. ఆమె తమ మనుషులను, మనుమరాండ్రను మునిమనుమరాండ్రను చూచుకుని మురిసిపోయేవారు. ఆమె 2005 జూన్ 23న స్వర్గస్తురాలైనారు.

శ్రీ విద్యరణ్యులు గారిలో సాహితీప్రియుడు కూడ ఉండేవారు. 1963-64 సం.లో తన ఆరోగ్యం మెరుగుపడడానికి ఒక పండితుని సలహామేరకు శ్రీ. చంద్రశేఖర మకుటంతో ఒక శతకం. 1966లో ఒక పత్రికలో కథనం ఆధారంగా కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పినట్లు "శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాక్ష్యం, అలాగే 1972లో అమరశిల్పి జక్కన జీవితచరిత్ర ఆధారంగా కళాతపస్వి శ్రీ ఆదిశంకరాచార్యుల జీవితంలోని ముఖ్య ఘట్టాలతో రకార ప్రాసతో శంకర మాలిక, "మహామనస్వి" చిన్నారులను ఆశీర్వదిస్తూ హితాసీస్సువంటి పుస్తకాలు రచించారు.

శ్రీ విశ్వనాధ సత్యనారాయణ శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి శ్రీపంతుల లక్ష్మీనారాయణ శ్రీ దివాకర్ల వేంకటావధాని, శ్రీ జమ్మలమడక మాధవరామ శర్మవంటి మహాకవులు, పండితుల నుండి ప్రసంశలు పొందారు.

రాజా ఆఫ్ తుని శ్రీ రాజా వత్సవాయి వేంకట సూర్యనారాయణ జగతి బహద్దూర్ వారిచే స్వామి అనే పిలిపించుకొన్న యశస్వి, మనస్వి, తపస్వి శ్రీవిద్యారణ్యులు గారు, శ్రీ రాజా వారు "అక్కిరాజు వారు ఆంధ్రావనిలో అలంకారులైన సంగీత సాహిత్య కళాకారు" లని పొగిడేవారు.

మహా మనస్వి శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర సరస్వతిస్వామివారి సమక్షంలో శంకరమాలిక గానం చేసినందులకు గాను కంచిపీఠం తరపున శాలువ రుద్రాక్షలు స్వామి వారి అనుగ్రహం, ఆశీస్సులు పొందారు. వీరికి కవికోకిల, కవిభూషణ బిరుదులను కౌముదీ పరిషద్ (ఆంధ్ర రీచర్చ్ యూనివర్శిటీ) విజయనగరం వారు ప్రదానం చేసారు.

శ్రీ విద్యారణ్యులు గారు తమ అరవయేటనే శ్రీ మాస్టర్ సి.వి.వి. గారి భృక్త రహిత తారక రాజయోగమ్మునకు అంకితమై (ధ్యానయోగం) పరిపూర్ణముగా విశ్వసించి ఆఖరి శ్వాసవరకు యోగమును భక్తి శ్రద్ధలతో సాదన చేశారు. అదే తమ కుటుంబ యోగక్షేమాలను కాపాడుతుందని విశ్వసించారు.

యోగ విషయాలలో వారు ఒక స్రష్ఠ, యోగాకోర్సెస్, అడ్జెస్ట్మెంట్స్ ఆఫ్ మాస్టర్ సి.వి.వి అను యోగా పుస్తకాన్ని సంకలనంచేసి యోగసాధకులకు అందచేశారు. ఒంగోలు మాస్టర్ గారైన శ్రీ మైనంపాటి నరసింహం గారి జీవితంపై "లైఫ్ అండ్ సేయింగ్స్ ఆఫ్ మాస్టర్ ఎం.ఎన్." అనే గ్రంథాన్ని రచించారు. మాస్టర్ ఎం.ఎన్.గారి జీవిత చరిత్ర - ప్రవచనములు" అనే ఈ తెలుగు ప్రచురణ వారి జీవిత మజిలిలో ఆఖరి పుస్తకం.

2010లో కుంభకోణంలో జరిగిన లోటస్ కాంగ్రిగేషన్‌లో నూతన సాధకులకు వారిచ్చిన సందేశము అవస్యమనుసరణీయము. సర్వకాల సర్వావస్థలయందు మాస్టర్ నామస్మరణమే తన బలము, జయము అని పేర్కొనేవారు.

వారు హోమియో డాక్టర్‌గా కూడా ప్రజలకు సేవలందించారు. ఇవన్నీ ఎలా సాధ్యం అని ప్రశ్నించినపుడు శ్రీ మాస్గర్ గారి అనుగ్రహం అని వినయంగా చెప్పే వారు. వీరికి 2000 ఫిబ్రవరి 14వ తేదీన సహస్ర చంద్రదర్శనం వేడుక జరపడం, ఆ కార్యక్రమాన్ని కనులార వీక్షించడం సాధకమిత్రుల అదృష్టము.

2011 సం. ఏప్రియల్ 25వ తేదీన వారి ఆకస్మిక మరణం వారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు, యోగ సాధకులకు తీరనిలోటు. వారి ఆశయాల సాధనకు మన మందరము కృషి చేయాలి. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ...

- **ఆచంట హనుమంతరావు**
యోగమిత్రుడు, రాజమండ్రి

TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

## మాస్టర్ ఎం.ఎన్. గారి జీవిత చరిత్ర ప్రవచనములు

### ప్రథమ భాగము


పేజీలు

మాస్టర్ గారి జీవిత చరిత్ర

1. మొదటి దశ
జననము, బాల్యము, విద్యాభ్యాసము 1 - 4

2. రెండవ దశ
వివాహము, న్యాయవిద్యాభ్యాసము, గ్రంథరచన, అనారోగ్యము, తల్లిదండ్రుల నిర్యాణము, న్యాయవాదవృత్తి, క్రీడాసక్తి, సంసారము-సంతానము, మనోవ్యాకులత,భక్తిరహిత తారక రాజయోగప్రవేశము, బాపట్ల నివాసము, పెద్ద కుమార్తె వివాహము 4 - 10

3. మూడవ దశ
వృత్తి నిర్వహణ, భక్తిరహిత తారకరాజయోగాభ్యాసము, యోగచికిత్స, ఒంగోలులో స్వగృహనిర్మాణము, యోగాను భూతిసత్యయోగ స్కూలు స్థాపన, యోగోపదేశములు, యోగ సమావేశములు, యోగప్రవచనములు, సంసార బాధ్యతలు సర్దుబాట్లు, దేహత్యాగము 10 - 28

ద్వితీయ భాగము

యోగసిద్ధాంతవ్యాసములు - యోగప్రవచనలు

4. సింబల్స్ .. 29
5. రాశి కోర్సు - ప్రాక్టీస్ చేయువిధానము 29 - 33
6. ట్రిపుల్ 33 - 36
7. శ్వాన్ - షైన్ 37 - 39
8. యోగప్రవచనములు 40 - 91
9. అనుబంధము - ఉపదేశములు 91 - 102
ఆర్డర్ ఫారమ్


## మాస్టర్ నమస్కారమ్

మానవ కళ్యాణము కోసం మహనీయులు జన్మిస్తుంటారు. మామూలువుల్లాగా జీవిస్తూ తమ శక్తి మేరకు తోటివారి అభ్యున్నతికి, వారి ఆధ్యాత్మిక ప్రగతికి సాయపడటం వారి ఆశయం. తాము తరించి యితరులను తరింపజేయటం వారి లక్ష్యం.

ఈ కోవకు చెందినవారే శ్రీ మైనంపాటి నరసింహం గారు. వీరి వంశాన్ని జీవిత చరిత్రను, గురించి రచించినదే ఈ గ్రంథం. ఈ రచనకు శ్రీవారి శిష్యులు పచ్చల తాడిపర్రు వాస్తవ్యులు శ్రీ లింగంపల్లి వేంకట పున్నయ్య గారు 1959 సం॥లో సేకరించిన విషయాలు ఆధారం.

శ్రీవారి జీవిత కాలము సుమారు 57 సంవత్సరాలు.. (25-8-1883 నుండి 11-3-1940) ఈ కాలాన్ని మూడు దశలుగా (ఒక్కోదశ 19 సంవత్సరాలు) పరిగణించి, వారి జీవిత చరిత్రను రచించడమైనది.

మొదటి దశ - 1883- 1902 1) జననము, 2) బాల్యము, 3) విద్యాభ్యాసము

రెండవ దశ - 1902 - 1921

1) వివాహము, 2) న్యాయవిద్యాభ్యాసము, 3) గ్రంథరచన, 4) అనారోగ్యము, 5) తల్లిదండ్రుల నిర్యాణము, 6) న్యాయవాదవృత్తి, 7) క్రీడాసక్తి, 8) సంసారము-సంతానము, 9) మనోవ్యాకులత 10) భక్తిరహిత తారక రాజయోగప్రవేశము, 11) బాపట్ల నివాసము, 12) పెద్ద కుమార్తె వివాహము

మూడవ దశ - 1921 - 1940

1) వృత్తి నిర్వహణ, 2) భక్తిరహిత తారకరాజయోగాభ్యాసము, 3) యోగవిధానంలో చికిత్స, 4) ఒంగోలులో స్వగృహనిర్మాణము, 5) యోగాను భూతి 6) సత్యయోగ స్కూలు స్థాపన, 7) యోగోపదేశములు, 8) యోగ సమావేశములు, 9) యోగప్రవచనములు, 10)సంసార బాధ్యతలు సర్దుబాట్లు, 11) దేహత్యాగము



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL. 9849522671

శ్రీ మైనంపాటి నరసింహం గారి జననము - 25.8.1883 నాయుపేట (నెల్లూరు జిల్లా). యోగోపదేశము మాస్టర్ సి.వి.వి గారిచే 29.12.1919, సా॥ 4గంటలకు కుంభకోణము, నిర్యాణము - ఒంగోలు 11.3.1940 సా॥ 4 గంటలకు ఒంగోలు.

మైనంపాటి వారు ఆరువేల నియోగి బ్రాహ్మణులు. వీరిది భారద్వాజ గోత్రము. ఆపస్తంభ సూత్రము. వీరు విశిష్టాద్వైత మతానుయాములు. గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకాలోని మైనంపాడు గ్రామం వీరి జన్మస్థలం. మైనంపాటి వారిది మధ్యతరగతి కుటుంబం. శ్రీ నరసింహం గారి ఏడవతరానికి చెందిన శ్రీ పేర్రాజు గారు, మైనంపాడు గ్రామానికి గ్రామకరణంగా ఉండేవారు. శ్రీ నరసింహం గారి తాతగారైన సుబ్బయ్య గారు (భార్య వెంకమ్మ గారు) ఒంగోలుకు పదిమైళ్ల దూరంలోని సముద్ర ప్రాంతమైన కొత్తపట్నానికి తరలివచ్చి, ఆ గ్రామములో స్థిరనివాసం యేర్పరచుకున్నారు. వీరి కుమారుడు శేషయ్య గారు.

శ్రీ శేషయ్యగారు ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి కొత్తపట్నంలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తుండేవారు. ఆ రోజుల్లో నెల్లూరు జిల్లా నాయుడుపేటలో, తాలూకా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం చేస్తున్న శ్రీ టంగుటూరు గోపాలకృష్ణయ్య గారు వారి కుమార్తె శ్రీమతి రంగమ్మ గారిని, శ్రీ మైనంపాటి శేషయ్య గారికి యిచ్చి సంప్రదాయానుసారంగా వివాహం చేశారు. ఈ పుణ్యదంపతులకు నలువురు కుమారులు, నలువురు కుమార్తెలు జన్మించారు. పురుషసంతతిలో శ్రీ నరసింహం గారు జ్యేష్ఠుడు.

శ్రీ నరసింహం గారి జీవితం ప్రథమ దశ : 1883 - 1902

**1. జననం :** నెల్లూరు జిల్లా, నాయుడుపేట 25.8.1883 శనివారము.

స్వస్తిశ్రీ చాంద్రమాన స్వభాను నామసంవత్సర శ్రావణ మాస బహుళ అష్టమి స్థిరవాసర (శనివారము) నాడు, కృత్తికా నక్షత్ర యుక్త తులాలగ్నంలో, సూర్యోదయాది ఘ॥ 10.30 విఘడియలకు, శ్రీకృష్ణాష్టమికి, సరియగు ఆంగ్ల



సంవత్సరము 1883 ఆగష్టు నెల 25వ తేదీన (25.8.1883న) నెల్లూరు జిల్లాలోని నాయుడుపేటలో వారి తాత శ్రీ గోపాలకృష్ణయ్య గారి ఇంటిలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు వీరికి "జ్వాలా నరసింహం" (శతముక్కల గ్రామములోని జ్వాలా నరసింహస్వామి దేవుని పేరు) అని నామకరణం చేశారు. వ్యావహారికంఆను, వాడుకలోను "నరసింహం" అని వ్యవహరింపబడింది.

నరసింహం గారి జాతకం

| | | | |
|---|---|---|---|
| | కే 4 | శని కి చం.12 | కు 6 |
| | **రాశి** | | గు 4 |
| | | | ర.3 శు। |
| | | రా ల 6 | బు 10 |

| | | | |
|---|---|---|---|
| చం | శు | | రవి శని |
| | **నవాంశ** | | గురు కేతు |
| రా బు | | | |
| లకు | | | |

| | సం | నెల | రో | ఘడి |
|---|---|---|---|---|
| రవి గర్భ భుక్తి | 4 | 6 | 12 | 15 |
| రవి శేషం | 1 | 5 | 17 | 45 |

శ్రీ నరసింహం గారిది మాలికా యోగ జాతకం.

**2. బాల్యము - విద్యాభ్యాసము**

శ్రీ నరసింహం గారి బాల్యము కొంతవరకు కొత్తపట్నంలో తల్లిదండ్రుల వద్ద గడిచింది. తండ్రి శేషయ్య గారు వీరి ఐదవ యేటనే అక్షరాభ్యాసం చేశారు. ప్రైమరీ స్కూలు విద్యను తండ్రి వద్దనే అభ్యసించారు. తదుపరి ప్రాథమిక ఉన్నత విద్యను కొంతకాలం ఒంగోలులోని ఉన్నత పాఠశాలలో అభ్యసించి, పెద్ద మేనమామ గారైన శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారితో కలసి రాజమహేంద్రమునకు వెళ్లి అక్కడ ఆంగ్ల భాషాధ్యయనం చేశారు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

పూవుకు తావిలాగ పుట్టుకతో వచ్చిన తెలివి, పట్టుదల, అవిశ్రాంత కృషి ఫలితంగా అనతికాలంలోనే తోటి విద్యార్థుల్లో మేటిగా ప్రకాశిస్తూ, ఉపాధ్యాయుల మన్ననలను పొందగలిగారు. శ్రీ నరసింహం గారు వారి ప్రతిభకు ఫలితంగా వీరికి ప్రభుత్వ స్కాలర్ షిప్ లభించింది. ఫోర్తు, ఫిఫ్త్ ఫారాలు, విద్యార్థి వేతనంలో చదివారు. మద్రాసు క్రిస్టియన్ కాలేజిలో మెట్రిక్యులేషన్ చదివి, 1901వ సంవత్సరంలో మేటి విద్యార్థిగా ఉత్తీర్ణులైనారు.

**కాలేజి విద్య :-** మద్రాసు విశ్వవిద్యాలయంలో (1901 - 1905)

ఇంటర్మీడియట్ చదువుతూ మెక్లియన్‌టౌష్ స్కాలర్ షిప్ పోటి పరీక్షలో ఉత్తమ విద్యార్థిగా నెగ్గి, స్కాలర్‌షిప్‌ను సాధించారు. ఇంటర్మీడియట్ పరీక్షలో మద్రాసు విశ్వవిద్యాలయములో ద్వితీయులుగా విజేయులై, అదే విశ్వవిద్యాలయములో బి.ఏ. ఫిజిక్స్‌లో 1905లో ఉత్తీర్ణులై రాజమండ్రికి తిరిగి వచ్చారు.

**యల్.టి. విద్యా** (నేటి బి.ఇ.డి. తో సమానము) రాజమండ్రి - 1907

రాజమండ్రికి వచ్చిన తరువాత యల్.టి. పరీక్ష వ్రాసి ఉత్తీర్ణులై పట్టానందుకొని ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించారు.

**ఉపాధ్యాయ వృత్తి** - 1908 - 1909

బెజవాడలోని చర్చి మిషన్ స్కూలు (సి.యమ్.యస్.)లో ఉపాధ్యాయునిగా రెండు సంవత్సరాలు పనిచేశారు. శ్రీ పత్తిపాటి శేషాచలం గారు (మీడియం నం.394) అదే పాఠశాలలో వీరి వద్ద చదువుకున్నారు. ఈ స్కూలునే పురపాలక సంఘం వారు వారి యాజమాన్యంలోకి తీసుకొని, గాంధీజీ మునిసిపల్ హైస్కూలని పేరు పెట్టారు.

**వివాహము** - 1904

శ్రీ ప్రకాశం పంతులు గారు, కర్నూలు వాస్తవ్యులు, శ్రీ చిలకలపూడి సుబ్బారావు పంతులు గారి అన్నగారైన శ్రీ వేంకటప్పయ్య గారి ఏకైక కుమార్తె



శ్రీమతి రంగనాయకమ్మ గారితో శ్రీ నరసింహం గారి వివాహం 1904లో ఏర్పాటు చేసి జరిపించారు.

**న్యాయవాద విద్య :-**

శ్రీ నరసింహం గారికి ఉపాధ్యాయ వృత్తిపై నిరుత్సాహం కలిగింది. మేనమామ శ్రీ ప్రకాశం పంతులుగారి లాగా తానుకూడ ప్లీడరు కావాలనే కాంక్ష ప్రబలింది. అదే సమయంలో శ్రీ ప్రకాశం గారు రాజమండ్రిలో ఫస్ట్‌గ్రేడ్ ప్లీడరుగా ఉండేవారు. జిల్లా కోర్టులో వాదించేందుకు అవకాశం లేనందున వారు బారిస్టర్ చదువు కోసం ఇంగ్లాండ్ వెళ్ళి, మధ్యలో (1905) ఒకసారి తిరిగి వచ్చినప్పుడు మేనల్లునితో యల్.టి. వల్ల లాభం లేదని బి.ఎల్. చదవమని ప్రోత్సహించారు.

ఆంతర్యంలోని ఆలోచనకు అంకురార్పణ జరిగినందుకు, ఆనందించి మేనమామను మనసులోనే అభినందించారు నరసింహం గారు. బారిస్టర్ డిగ్రీ పొందిన శ్రీ ప్రకాశం గారు 1906లో తిరిగి వచ్చి మద్రాసులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తర్వాత శ్రీ నరసింహం గారిని మద్రాసుకు తీసుకువెళ్ళి 'లా' చదివించారు.

**న్యాయ విద్యాభ్యాసము** : 1910 - 1911 ఉద్యోగము

మద్రాసులో “ లా” కాలేజీలో చదివి బి.ఎల్. పరీక్షలో ఉత్తీర్ణులైనారు. ఆ సమయంలోనే మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో ఫిజిక్స్ డిమాన్‌స్ట్రేటరుగా కూడ పనిచేశారు. ఫిజిక్స్ సబ్జక్ట్ యందు వీరికి మక్కువ యెక్కువ. తీరిక సమయాలలో ఈ విషయంలో పరిశోధన చేశారు.

**గ్రంథ రచన :**

న్యాయ విద్యాభ్యాసం చేస్తూనే విజ్ఞాన చంద్రికామండలి వారికి “భౌతిక శాస్త్రము” ను (ఫిజియోగ్రఫీని) 1910లో రచించి యిచ్చారు. ఈ గ్రంథాన్ని వారు “విజ్ఞాన చంద్రికా గ్రంథమాల” 16వ సుప్రసిద్ధ ప్రచురణగా



TO ORDER A COPY CONTACT: J. NARAYANAMURTHY. CELL: 9849522671

ప్రచురించారు. శ్రీ నరసింహం గారికి వారు అయిదు వందల రూపాయలు పారితోషికంగా యిచ్చారు. ఈ గ్రంథం అందరి మన్ననలను అందుకొన్నది. వారి ప్రతిభకు యిదొక నిదర్శనం.

**ఆనారోగ్యం : 1911**

నిరంతర విద్యార్జనం రచనా వ్యాసంగం వల్ల, బి.ఎల్. చదువుచున్నప్పుడు 1911 డిశంబరు నెలలో, తీవ్రమైన అనారోగ్యానికి గురైనారు. సన్నిపాత జ్వరం (టైఫాయిడ్) వచ్చింది. ఈ జ్వరం విషమించి ప్రమాదకరంగా మారింది. రక్తస్రావం యేర్పడ్డది. ఇదొక అతి తీవ్రమైన లక్షణం. డాక్టర్లు వచ్చి చూచి బ్రతుకడని చెప్పారు. ఆ రోజుల్లో ఆ జ్వరానికి తగినంతగా వైద్య చికిత్స లేనందున శ్రీ నరసింహం గారిని చన్నీళ్ల తొట్టిలో వుంచి తొట్టి స్నానం చేయించానని ఆ విధంగా ఆరోగ్యం చేకూరి అందరను ఆశ్చర్యపరిచాడని శ్రీ ప్రకాశం పంతులు గారు వారి "జీవితయాత్ర" అనే గ్రంథంలో వ్రాశారు.

**తల్లిదండ్రుల నిర్యాణం : 1911 - 1912**

మద్రాసులో వుండి బి.ఎల్. చదువుచున్న రోజుల్లోనే తండ్రి శ్రీ శేషయ్య గారు అత్తగారైన చిలకలపూడి మంగమ్మ గారు 1911లోను, తల్లి రంగమ్మ గారు 1912 లోను, మద్రాసులోనే స్వర్గస్తులైనారు. (ప్రతి సంవత్సరం తల్లి గారి తిథిని ముందురోజున ఆ మర్నాడు తండ్రి గారి తిథి జరుపుకునేవారు) తండ్రి గారి మరణానంతరం సమిష్టి కుటుంబ బాధ్యతలు, శరీర ఆరోగ్య స్థితి, వారి మనస్సును బాగా కలవరపరిచినవి. మనశ్శాంతి కోసం మహాభారత, భాగవత, రామాయణ గ్రంథాలను కూలంకషంగా చదివారు.

**లా అప్రెంటిస్‌షిప్ : 1912 న్యాయవాద వృత్తి : 1912 - 1919 ఒంగోలు**

మద్రాసు నుండి రాజమండ్రికి వచ్చి మేనమామ శ్రీ ప్రకాశం పంతులు గారి వద్ద న్యాయవాద వృత్తిలో శిక్షణ (అప్రెంటిస్) పొందారు. అటుతర్వాత కొంతకాలం బాపట్లలో లాయరుగా పనిచేసి ఒంగోలులో కోర్టును యేర్పాటు



చేయడం వల్ల 1912 చివరలో తన ప్రాక్టీసులో అక్కడకు మార్చుకొని ఒంగోలులోనే వుంటూ, సబ్‌కోర్టు బాపట్లలో వున్నందున ఆ కోర్టులో అప్పీళ్ళ నిమిత్తం బాపట్లకు వస్తూపోతూ వుండేవారు. మంచి పేరు ప్రతిష్ఠలు లభించినవి. అనతికాలంలోనే సివిల్, క్రిమినల్ కేసుల్లో మంచి పేరు గడించిరు. "లీడర్ ఆఫ్ ది బార్" గా లాయర్లందరి మన్ననలతో పిలువబడినారు.

**క్రీడాసక్తి :**

శ్రీ నరసింహం గారికి టెన్నిస్ బిలయర్డ్సు అభిమాన క్రీడలు. ఈ ఆటలలో ప్రావీణ్యతను సంపాదించి తోటి క్రీడారుల ప్రశంసలందుకున్నారు. ఒంగోలు సి.వి.యస్. క్లబ్‌లో స్వంత ఖర్చుతో బిలయర్డ్సు టేబుల్ కొని యితరులను ప్రోత్సహించి, వారికి ఈ ఆటను నేర్పారు. ఈ క్లబ్‌లో వీరు జీవిత సభ్యులైనారు. చీట్ల పేకాటలోను వీరు సిద్ధహస్తులే.

**సంసారము, సంతానము** : ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు

శ్రీ నరసింహం, శ్రీమతి రంగనాయకమ్మ దంపతులకు 1909లో కుమార్తె జన్మించింది. వీరి పేరు లక్ష్మీనరసమ్మ. 1913 మార్చినెల 8వ తేది రాత్రి గం॥ 10-15 ని॥లకు పెద్ద కుమారుడు జన్మించారురు. వీరి పేరు శ్రీనివాసరావు. రెండవ కుమారుడు 1915 నవంబరు నెల 18వ తేదీన సాయంత్రం గం.5-30ని॥లకు జన్మించారు. వీరి పేరు శేషుమాధవరావు. రెండవ కుమార్తె శ్రీమతి సావిత్రి, మూడవ కుమారుడు 1921 జూన్ నెల 21వ తేది సా॥ 4 గం॥లకు జన్మించారు. వీరి పేరు హృషీకేశ వెంకటఅప్పారావు. మూడవ కుమార్తె శ్రీమతి శారద. నాల్గవ కుమారుడు 1924 సెప్టెంబరు నెల 29వ తేదీన జన్మించారు. వీరి పేరు మధుసూదన రావు. ఐదవ కుమారుడు దామోదరరావు బాల్యంలోనే పరమపదించారు.

1912 నుండి 1919 వరకు ఒంగోలులో లాయరుగా ప్రాక్టీసు చక్కగా సాగింది. కాని సమిష్టి కుటుంబ బాధ్యత, కనిష్ట సోదరుడు శ్రీ సత్యనారాయణ (10సం॥రాలు) ఆకస్మిక మరణం (1913) శ్రీ నరసింహం గారికి



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

మనోవ్యాకులతను కలిగించి, మనశ్శాంతి లేకుండా చేసాయి. ఆనాటికి వీరి వయస్సు 37 సం॥లు (1883-1919).

**శ్రీరంగం ప్రయాణం :**

శ్రీ ప్రకాశం పంతులు గారు బారిస్టర్ డిగ్రీని పొంది రాజమండ్రి నుండి మద్రాసు వెళ్లి అక్కడ ప్రాక్టీసు ప్రారంభించారు. 1919లో శ్రీరంగ దేవస్థానానికి సంబంధించిన దావాలో, ప్రత్యేకంగా శ్రీరంగం కోర్టులోనే పనిచేయుచున్నందున ఆ పట్టణంలో యిల్లు యేర్పరచుకున్నారు. శ్రీ ప్రకాశం గారు ఆ సంవత్సరం డిశంబరు నెలలో శ్రీరంగంలో జరిగే ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి గాను కుటుంబ సమేతంగా మద్రాసుకు రమ్మని ఒంగోలులోని శ్రీనరసింహం గారికి, శ్రీ ప్రకాశం గారు జాబు వ్రాశారు. మేనమామ గారి ఆదేశం మేరకు శ్రీ నరసింహం గారు కుటుంబ సమేతంగా మద్రాసు వచ్చి చిన్న మేనమామ గారైన డాక్టరు టంగుటూరి జానకిరం గారి యింటిలో బసచేశారు. ఆ సమయంలో ఆకస్మాత్తుగా శ్రీ ప్రకాశం గారి పెద్ద కుమారుడు నరసింహారావుకు స్ఫోటకం కన్పించినందున శ్రీరంగం ప్రయాణం నిలచిపోయింది. అందరు మద్రాసులో ఆగిపోయారు.

డాక్టర్ జానకిరాం గారు ప్రఖ్యాత హోమియో వైద్యులు. యూరపు దేశమంతా పర్యటించారు. జర్మనీకి వెళ్ళి హోమియో వైద్య విధానాన్ని కూలంకషంగా అధ్యయనం చేశారు. హోమియో వైద్యాన్ని ప్రాక్టీసు చేసేవారు. మద్రాసులో వుండేవారు. 1918లో వీరు మాస్టర్ సి.వి.వి. వారి భృక్తరహిత తారక రాజయోగంలో శ్రీవారిచే మీడియమ్‌గా ఇన్షియేట్ అయినారు. వీరి మీడియం వరుస నెంబరు 614.

శ్రీ నరసింహం గారు తన మేనమామ డాక్టర్ జానకిరాం గారు సాయంకాలం 6 గంటలకు యోగా ప్రాక్టీసు చేయడాన్ని శ్రద్ధాసక్తులతో గమనించారు. వారి ద్వారా భృక్త రహిత తారకరాజయోగ విధానాలను, విశేషాలను వివరంగా అడిగి తెలిసికొని, తాను కూడ ఆ యోగంలో చేరాలనే తన



అభిలాషను, అభిరుచిని తెలియజేసి తనను కూడ ఈ యోగంలో చేర్పించమని మేనమామ గారిని అభ్యర్థించారు.

**భృక్త రహితతారక రాజయోగ ప్రవేశం :**

దక్షిణ భారతదేశంలో పవిత్ర కావేరీ నదీ తీరాన గల కుంభకోణంలో బ్రహ్మాంశ సంభూతులైన మాస్టర్ సి.వి.వి. మానవుని స్థూల శరీరాన్ని, వ్యాధి, జరా, మరణ రహితంగా తీర్చిదిద్ది, సమస్త మానవులకు సంపూర్ణ చేతనావస్థలో స్థిరతాన్ని, స్వాతంత్ర్యాన్ని నిరంతరానందాన్ని కల్పించే పవిత్ర సంకల్పంతో ది.29.5.1910న "భృక్త రహితతారక రాజయోగ" మనే వినూత్న యోగాన్ని స్థాపించారు. యోగ సమావేశాలు ప్రతి ఏట మే, డిశంబరు నెలల్లో జరుగుచుండేవి.

శ్రీ నరసింహం గారి శ్రీరంగ యాత్ర అనూహ్యంగా ఆత్మయాత్రగా మారింది. 1919 డిశంబరు నెలలో జరిగే యోగ సమావేశానికి శ్రీ జానకిరాం గారితో శ్రీ నరసింహం గారు కుంభకోణం వెళ్ళారు. అక్కడ యోగస్కూల్లో శుచిగా శ్రీ మాస్టర్ వారి సన్నిధికి డాక్టర్ జానకిరాం గారితో వెళ్ళి శ్రీవారిని దర్శించి పాదాభివందనం చేసి, వారి సమీపంలో కూర్చున్నారు. మాస్టర్ గారు శ్రీ నరసింహం గారిని చూచి చిరునవ్వుతో 'ఏమి కావలని యిక్కడకు వచ్చావని" ప్రశ్నించారు. అందుకు సమాధానంగా "మనశ్శాంతి" కావాలని అన్నారు. శ్రీ నరసింహం గారు 'ఇచ్చాను ' అన్నారు శ్రీవారు.

తర్వాత టెస్టు రిపోర్టు తీయించారు. ఆనాటి సాయంత్రం (29.12.1919) 4 గంటలకు మాస్టర్ సి.వి.వి. శ్రీ నరసింహం గారికి ఇనిషియేషన్ ఇచ్చి శిష్యునిగా స్వీకరించారు. ఆ సంవత్సరంలో జరిగిన చివరి ఇనిషియేషన్ శ్రీ నరసింహం గారిదే. వీరి వరుస నెం.666 ఈ విధంగా వీరి ముప్పది ఏడవ యేట (37) వీరి యోగ జీవితం ప్రారంభమైంది.

**నాడీగ్రంథాల వివరణ :**

సంస్కృత భాషలో నున్న "ధృవనాడి" అనే గ్రంథంలో మాస్టర్ సి.వి.వి. గారి జాతకమే గాక వారి శిష్యులైన డైరెక్టు మీడియమ్స్ 752 మంది జాతకములు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

కూడ వ్రాయబడి వున్నాయి. అందులో శ్రీ మైనంపాటి నరసింహం గారిది "ముచికుందుని" అంశగా వ్రాయబడినది.

ముచికుందుడు మాంధాత మహీపతి కుమారుడు. దేవదానవుల యుద్ధలలో దేవతలకు విజయం చేకూర్చి అలసి మానశ్శాంతి కోసం (శైలగహ్వారంలో) గుత్తికొండబిలంలో దీర్ఘకాలం నిద్రించాడు. తనకెవరైనా నిద్రాభంగం కలిగిస్తే తన కంటి చూపుతో వారు భస్మమయ్యేలా దేవతల నుండి వరాన్ని పొందాడు. తర్వాత కొంతకాలానికి కాలయవనుడు అనే రాక్షసుడు శ్రీకృష్ణుని తరుముకుంటూ ఈ బిలంలోకి వచ్చి నిద్రిస్తున్నది మాయావి కృష్ణుడే అనుకొని కాలితో తన్నాడు. నిద్రాభంగమయి మేల్కొన్న ముచికుందుని కంటి చూపుతో నూరేండ్లకైనా చావని కాలయవనడు కాలి బూడిదైనాడు. శ్రీకృష్ణుడు ప్రత్యక్షమే "క్షత్రియ ధర్మంతో పూర్వజన్మలో చేసిన పాపాన్ని తపస్సుతో పోగొట్టుకొమ్మని మరోజన్మలో బ్రాహ్మణునిగా పుట్టి నన్నుపొందగలవు అని అనుగ్రహిస్తాడు. (శ్రీకృష్ణ కథామంజరి).

మిత్రుని యోగోపదేశం కోసం మానాన్న గారు అక్కిరాజు నిత్యానందం గారు వానితో ఒంగోలు వెళ్లారు. మాస్టర్ ఎం.ఎన్. గారు (శ్రీ మైనంపాటి నరసింహం గారు) అతన్ని చూచి మీదేవుర్రా అన్నారు. అయ్యా, నాది గుత్తికొండ అన్నాడాయన. మరి నాదేవూరు? అన్నారు. ఎం.ఎన్. గారు తమరిది ఒంగోలు అన్నాడాయన. కాదురా! నాదీ గుత్తికొండేరా! నా తపోధనమంతా గుత్తికొండ బిలంలో దాచారా! అన్నారు ఎం.ఎన్. గారు మా నాన్న గారే ఈ విషయం నాతో చెప్పారు. (మాస్వగ్రామం గుత్తికొండ) ఈ సందర్భంలో గుత్తికొండ బిలాన్ని గూర్చి మా నాన్న గారు అక్కిరాజు నిత్యానందం గారు రచించిన రెండు పద్యాలను ఉదహరిస్తున్నాను.

" కలదొక శైలగహ్వరము కానన మధ్యమునందు, శాంతికిన్
నిలయము, మౌనివాసము, వినిర్మలతోయ సరఃప్రదేశ, సం



కలతము, పావన స్థలము, ఖ్యాతివిశిష్టము, నైజసృష్టి, స
త్ఫలదము, "గుత్తికొండ బలధామము, సర్వజనోపలక్ష్యమై"
"దరి యిచ్చోటు మహాప్రసిద్ధ ముచుకుందక్షేత్రరాజమ్మ" ను
స్థిరపుణ్యప్రణిధాన మారయగ నీతీర్థమ్ము, దీక్షాధురం
ధర మౌనీశ్వరపావితమ్మిటుల! నేతత్ క్షేత్రప్రభావమ్ము, వి
స్తరిలన్ ఖ్యాతిని గూర్చి యొక్క యితిహాసం బొత్తి భాషించెడున్"

శ్రీ ఎం.ఎన్. గారు వారి పూర్వజన్మల్లోని ఒక జన్మలో, తాను తంజావూరు చోళరాజుల్లో ఒకరైన పరాంతక రాజు 1 (907-942 ఎ.డి.)గా వున్నట్లు స్వయంగా ది.20.1.1935 గల వారి నోట్సులో వ్రాశారు. మీడియమ్ గ వారి నెం.666. ఈ నెంబరును గురించిన వ్యాఖ్యనము.

బైబిల్ గ్రంథం జాన్స్ రివలేషన్స్ ఛాప్టర్ 13, 18వ పేరా

"Here is wisdom. Let him, that hath understanding, count the number of Beast, for, it is the number of a man. And his number is six hundred three score and six (666).

BEAST - "B" is 2
"E" is 5
"A" is 1
"S" is 18 and
"t" is 19
= 45 = 9; 666 = 18 = 1+8 = 9, Medium number

ఈ విషయాన్ని ఎం.ఎన్. గారికి జాబు వ్రాయగా, వారు శ్రీ కప్పగంతుల సత్యనారాయణ మూర్తి గారికి వ్రాశారు. (వీరు సబ్‌జడ్జిగా పనిచేశారు. శ్రీ వేపా రామేశం గారి అల్లుడు మరియు యోగ మీడియమ్) శ్రీరామేశం గారు కూడ



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

మీడియమే. శ్రీ సత్యనారాయణ గారు సమాధానంగా "Your Bible quotation is quite opt and pertinent M.N. and K.S. also expressed the same opinion అని శ్రీ గోవాడ రాఘవయ్య గారు ది.10.12.1930న వ్రాసిన లేఖలో ఉదహరించారు.

**బాపట్ల నివాసం** : 1920 - 1923

శ్రీ నరసింహం గారు 1920లో బాపట్లలో సబ్ కోర్టు స్థాపించినందున కాపురాన్ని బాపట్లకు మార్చి ప్రాక్టీసు ప్రారంభించారు. పెద్ద కుమార్తె శ్రీమతి లక్ష్మీనరసమ్మ వివాహం శ్రీమతి రంగనాయకమ్మ (భార్య) పినతండ్రి కుమారుడు చిలకలపూడి దశరథ రామయ్యతో నిశ్చయించి, ఐదు రోజుల వివాహం జరపటానికి (1921 ఆషాఢ బహుళ విదియ నాటి రాత్రి) నిర్ణయించారు. ఆనాటి రాత్రి వివాహం జరిగింఇ. ఆ మర్నాడు ఒంగోలులో శ్రీ ప్రకాశం గారి జాతీయ పాఠశాలలో పనిచేస్తున్న వేములపాటి మహదేవరావు (శ్రీ ఎం.ఎస్.గారి సోదరి పాపాయమ్మ భర్త) కు సీరియస్‌గా వున్నదని, ప్లీడరు మల్లవరపు సుబ్బారావు టెలిగ్రాం యివ్వడంతో, వివాహ కార్యక్రమాన్ని ఒకరోజుతోనే ముగించి ఒంగోలు వెళ్ళారు. కాని ప్రయోజనం లేకపోయింది. బాపట్లలో వివాహం జరిగిన రాత్రే మహదేవరావు గతించారు. అప్పటి పరిస్థితులు 1) తోబుట్టువు పాపాయమ్మ వివాహమయి యేడాదయింది. రజస్వల కూడ కాలేదు బాల్యస్థితి. 2) భార్య రంగనాయకమ్మ గారు బాలింత 3) అవివాహితుడైన మూడవ తమ్ముడు కామేశ్వరరావు, నెల్లూరు పోస్టాఫీసులో ఉద్యోగం చేస్తూ ఎవరికి తెలియకుండా మిలటరీ సర్వీసులో చేరి, మోసపటోమియా వెళ్ళి అక్కడ మరణించినట్లు, పెళ్ళయిన రెండవ రోజులకు టెలిగ్రామ్ వార్త. ఇన్నింటికి తట్టుకొని, నిగ్రహంతో నిలవగలిగారు శ్రీ నరసింహం గారు.

**మూడవ దశ** : 1921 - 1940

1) వృత్తి నిర్వహణ 2) యోగాభ్యాసము



వృత్తి బాధ్యతలను నిర్వహిస్తూ, యోగసాధన సాగిస్తూ బాపట్లలో వుండగా ఎం.ఎస్. గారు ఈ దిగువ నుదహరించిన కోర్సులు ప్రాక్టీసు చేశారు.

| | | |
|---|---|---|
| 1. | మెర్క్యురీ కోర్సు | 9.1.1922 నుండి 3.2.1922 వరకు 26 రోజులు |
| 2. | ఆరి కోర్సు | 4.2.1922 నుండి 14.2.1922 వరకు 11 రోజులు |
| 3. | సింపుల్ కోర్సు | 14.2.1922 నుండి 24.2.1922 వరకు 11 రోజులు |
| 4. | ఆర్డర్ కోర్సు | 25.2.1922 నుండి 12.3.1922 వరకు 17 రోజులు |
| 5. | హాలర్ కోర్సు | 12.3.1922 నుండి 18.3.1922 వరకు 7 రోజులు |
| 6. | వెండర్ కోర్సు | 18.3.1922 నుండి 19.3.1922 వరకు 2 రోజులు |
| 7. | యమ్ కోర్సు | 20.3.1922 నుండి 30.4.1922 వరకు 42 రోజులు |

'వెండర్' కోర్సు పూర్తి చేసిన తర్వాత, తదుపరి సలహాలు యిచ్చేవరకు ‘బిలీడియర్ థర్డ్ నేమ్’ ను (మూడవ ప్రార్ధన) 20.3.1922 నుండి ప్రతిరోజు ఉదయము, సాయంత్రము తమ సూచనల మేరకు జనరల్ ప్రాక్టీసుగ చేయమని, మాస్టర్, సి.వి.వి. గారు శ్రీ ఎం.ఎస్. గారికి చివరగా వ్రాసిన మెమోలో ఆదేశించారు. ‘ఎం. కోర్సు’ ప్రాక్టీసు చేసేందుకు మాస్టర్ సి.వి.వి. మూడు సెంటర్లను నిర్ణయించారు.

మొదటి సెంటరు : కుంభకోణం శ్రీవారా సాన్నిధ్యంలో

రెండవ సెంటరు : మద్రాసు శ్రీ కప్పగంతుల సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో

మూడవ సెంటరు: బాపట్ల, శ్రీ మైనంపాటి నరసింహం గారి ఆధ్వర్యంలో

ఈ సంధర్భంలో మాస్టర్ సి.వి.వి. ఎం.ఎస్. గారికి వ్రాసిన లేఖలు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

1) No.451/1922, 64, Dabir East Street, Kumbatonam, 11.3.1922
Master C.V.V.

My Dear M.N.

Permission is come for "M" Course being practised by the mediums there, in a group. The course consists of 2006 names. A copy of the same will be sent to you, and you should take care that the book never goes out of your possession for any purpose. The above course must be done by all the mediums at a regular time daily morning and evening at the same place. I wish you all arrange for a suitable room where all of you can meet conveniently and practice. I hope all of you, except Mr. Venkatadri, finish "Vendor" course in a day or two. After "Vendor" course is completed, you may do the "M" course at 100 names per day, fifty in the morning and fifty in the at half a minute practice and half a minute rest. I wish you meet each of the mediums there and try to fix a coomon place and time for practicing "M" course. On receipt of your reply I shall advise you, for further particulars.

- with best wishes

C.V.V.

(2). No.587/1922, Yoga School, Dabir East Street, Kumbakonam, Master C.V. Vencasami Rao, 24.4.1922

My dear M.N.



I have asked messrs. G. Lakshmana Sarma and C.R. Dutt to met you. Let them begin "M" course together on earliest convenient day, and do at 100 rate in your house. The books must be in your house alone. I hope you will give them necessary instructions and help them.

- with best wishes

C.V.V.

బాపట్లలో 'యమ్' కోర్సు ప్రాక్టీసు చేసిన వారి పేర్లు (20.3.1922) మీడియం సంయోగంలో చేరిన సంవత్సరము.

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ మైనంపాటి నరసింహం | 666 | 1919 |
| 2. | శ్రీ వెలగపూడి సుబ్బారావు | 727 | 1921 |
| 3. | శ్రీ ప్రయాగ రాఘవయ్య | 570 | 1917 |
| 4. | శ్రీ మాధవపెద్ది కాళిదాసు | 731 | 1921 |
| 5. | శ్రీ కొండూరు సత్యనారాయణ | 733 | 1921 |
| 6. | శ్రీ చోరగుడి రామదత్తు | 744 | 1921 |
| 7. | శ్రీ గొల్లపూడి లక్ష్మణ శర్మ | 605 | 1918 |

ఈ కోర్సు చేయడం ది.20.3.1922న ప్రారంభించినపుడు మొదటి ఐదుగురు మాత్రమే వుండగా, తర్వాత 6,7 వారికి పైన ఉదహరించిన లెటరు ద్వారా అనుమతి వచ్చినందున వారిని కూడ కలుపుకొని కోర్సుకు పూర్తి చేశారు.

1922 మే నెలలో ఎం.ఎన్. గారు కుంభకోణం వస్తానని మాస్టర్ గారాఇకి లెటరు వ్రాశారు. అందుకు సమాధానంగా శ్రీ వారు యీ దిగువ ఉదహరించిన లెటరు వ్రాశారు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL. 9849522671

టెలిగ్రామ్ "మాస్టర్ కుంభకోణం"    యోగా స్కూలు

మాస్టర్ సి.వి. వెంకటసామిరామ్    డబీర్ యాస్టు స్ట్రీట్

ప్రియమైన ఎం.ఎన్.    కుంభకోణం 3.5.1922

నీ లెటరు అందింది "ఎం. కోర్సు"" బుక్స్ భద్రంగా వుండేందుకు, అక్కడి మీడియమ్ మెవరికైనా యిచ్చి "క్రొత్త గ్రూప్" వారు ప్రాక్టీసు చేసేందుకు అవసరమైన ఏర్పాటు చేసిన తర్వాత, నీవు అనుకున్నట్లుగా యిక్కడకు రాగలవు.

శుభాకాంక్షలతో...

- సి.వి.వి.

పై జాబు వచ్చుటకు ముందే. ఎం.ఎన్.గారు 30.4.1922 నాటికి మీడియమ్స్‌తో కలసి, ఎం. కోర్సు ప్రాక్టీసును పూర్తి చేశారు. అయినప్పటికి, మాస్టర్ వారి జాబు ప్రకారం కుంభకోణం వెళ్ళేందుకు బాపట్ల నుండి, మద్రాసుకు, వెళ్ళారు. కాని ప్రయాణం అనుకున్నట్లు కొనసాగలేదు. మద్రాసులోని యోగమిత్రుల ద్వారా మాస్టర్ వారు, స్థూల శరీరాన్ని వదలి వెళ్లారని, విని, కుంభకోణం, వెళ్ళకుండా, బాపట్లకు తిరిగి వచ్చారు.

'మాస్టర్ . సి.వి. వెంకసామిరావు' గారు 29.05.1910న కుంభకోణంలో ప్రారంచిన యోగ స్కూల్లో 1922 జనవరి నెలాఖరు వరకు 615 మంది పురుషులకు, 134 మంది స్త్రీలకు, మొత్తము 749 మందికి ఇనిషియేషన్ ఇచ్చారు. వీరందరు డైరెక్టె మీడియమ్స్. వీరికి 'ఒలిడియర్' జనరల్ ప్రాక్టీసు చేసుకోవడానికి అనుమతినిచ్చారు. ఈ గ్రూపు వారిని ఒలిడియర్ గ్రూప్‌గా గుర్తించారు. 1921 డిశంబరు జనరల్ కాల్‌తో, ఈ గ్రూఢ వ్యవధిని ముగించినప్పటికి, తర్వాత 1922 జనవరి నెల వరకు కాలాన్ని పొడిగించారు.

1922 ఫిబ్రవరి, మార్చి నెలల్లో చేరిన యిద్దరు పురుషులను, ఒక స్త్రీని "లింక్ మీడియమ్స్‌"గా చేర్చుకొని "ఇనిషియేషన్స్‌ను" ముగించారు. ఆనాటికి ఇన్షియేషన్ పొందిన వారు పురుషులు 617 స్త్రీలు 135 మొత్తము 752 మంది



చివరగ చేరిన ముగ్గురికి మాస్టర్స్ నేమ్ చేసుకోవడానికి అనుజ్ఞను యిచ్చారు. ది.29.5.1910 నుండి ది.12.5.1922 (మాస్టర్ గారు శరీరము చాలించిన తేదీ) వరకు 11 సం॥ల 11 నెలల 11 రోజులు, శ్రీవారి ప్రత్యక్ష సాన్నిధ్యంలో యోగ స్కూల్ నిర్వహణ జరిగింది. ప్రస్తుతం ఈ యోగ విధానాన్ని శ్రీవారి దేహత్యాగం.

ది.11.05.1922న శ్రీవారి ప్రముఖ శిష్యులలో ఒకరైన శ్రీ యస్. నారాయణ అయ్యర్ (వారిది మార్కండేయాంశ అని నాడీగ్రంథంలో ఉదహరించబడింది) ఉదయం పది గంట వరకు శ్రీ వద్దనే వుండి, తన భార్య ప్రసూతి సమయమని 'టెలిగ్రామ్' వచ్చినందున మాస్టర్ గారికి ఆ విషయం మనవి చేసి వారి అనుజ్ఞతో మద్రాసుకు వెళ్లారు. అదే రోజున సాయంత్రం గం.3.30 ని॥లకు మాస్టర్ గారు ఈ దిగువన ఉదహరించిన విషయం చెప్పారు.

"ఇంజనీరు, బిల్డింగు కట్టేందుకు అన్ని వస్తువులు సేకరించి బయటి నుండి వస్తువులు రాకుండ, తాను సేకరించిన వస్తువులు బయటకు పోకుండ, బిల్డింగు నిర్మాణం పూర్తి చేయవలసివున్నది. ఇదే విధంగా మనయోగము". "మనుష్య సంబంధం లేకుండా యెక్కడో ఒంటరిగా ఉండాలట, ఎక్కడో? ఎలాగో? ఈ వుండటం" అని. ఈ విషయాన్ని విన్న మీడియమ్స్ శ్రీ పోతురాజు నరసింహం (నెం.123) శ్రీ యల్. హరిహర అయ్యర్ (నెం.443) లకు దీని అర్థము గోచరించలేదు.

ఆ మర్నాడు ది.12.5.22 ఉదయం దంతావధానం చేసుకుంటూ, మాస్టర్ గారు స్పృహతప్పి పడిపోయి, కొంతసేపటికి లేచారు. ఇదేమిటని ఆందోళనతో చూచినవారు అంటుండగా "ఏమి పర్వాలేదని" చెబుతూ యింట్లోకి వెళ్లారు. తర్వాత తనకు ఈ పూట సరిగా లేదని, చారు అన్నం మాత్రం తీసుకుంటానని చెప్పి అదే ఆహారం తీసుకొని, కొంతసేపు నిద్రపోయి లేచారు. ఆ సాయంత్రం గం.2.15 ని॥లకు హృదయంలో నొప్పిగ వున్నదని చెప్పగా ఇంటోని వారు శ్రీ పోతరాజు నరసింహం గారి కబురు పంపగా, పి.ఎన్.గారు సమీపంలో వున్న మరికొందరు వచ్చారు. పి.ఎన్. గారు వచ్చి శ్రీవారిని చూచి డాక్టర్‌ను తీసుకు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

వస్తానని చెప్పి వెళ్లి గణపతి అయ్యర్ అనే గొప్ప డాక్టర్‌ను తీసుకు వచ్చారు. డాక్టర్ పరీక్ష చేసి, యింజక్షను యిస్తానని చెప్పి సిరంజిని మందుతో నింపారు.

ఆ సమయములో శ్రీవారు, తన సన్నిధిలో ఎల్లప్పుడు వుండే ఆచారి ఒడిలో అనుకొని వుండి ఈ చికిత్సకు తమ అయిష్టతను కనబరిచారు. ఇంజక్షను యిచ్చేందుకు సిద్ధమవుతుండగా, మాస్టర్ గారు ఆనాటి సాయంత్రం గం.3.30 ని॥లకు (12.5.1922 గం.3.30 ని॥లకు) చివరి శ్వాస విడిచారు. చివరి క్షణాల్లో ఆచారి ఆవేదనతో "మమ్ములను విడిచివెళ్తారా?" అని అనగా "ఉండండి వస్తా" అని అన్నారు. ఈ సంగతులు తనతో స్వయముగా శ్రీ పోతరాజు నరసింహం గారు, శ్రీ యస్. నారాయణ అయ్యర్ గారు చెప్పినట్లు, ఎం.ఎన్‌గారి శిష్యులు సింగంపల్లి వేంకట పున్నయ్య గారు తెలియచేశారు.

**ఎం.ఎన్. గారి ఒంగోలు నివాసం** : 1924 - 1940

కుంభకోణం ప్రయాణం మానుకొని ఎం.ఎన్. గారు బాపట్లకు తిరిగి వచ్చారు. మాస్టర్ గారి దేహత్యాగానంతరం మీడియమ్స్‌లో సందేహాలు, సంశయాలు 1922 మే నెల 12 నుండి 1924 వరకు యేర్పడ్డాయి. అయినా ఆత్మవిశ్వాసంతో, వివేచనతో కొందరు మీడియమ్స్, శ్రీవారి ఆదేశానుసారం, యోగసాధన కొనసాగించారు. ఎం.ఎన్. గారు బాపట్లలో వుండగా, యోగచికిత్స ద్వారా అనేక మందికి వ్యాధులను నయం చేశారు. యోగప్రవేశం కల్పించారు. శ్రీ మారెళ్ళ ఆదినారాయణ గారు వారి భార్య నాగమ్మ గారు ఎం.ఎన్.గారి వద్ద 1923 డిశంబరులో ఉపదేశం పొందారు. 1924లో ఒంగోలులోనే సబ్‌కోర్టు ఏర్పాటయినందున కాపురాన్ని తిరిగి ఒంగోలుకు మార్చారు. అచట, లాయరుపేటలో స్థలాన్ని సేకరించి, స్వగృహాన్ని నిర్మించారు. యోగసాధన, యోగ చికిత్స చేస్తూనే వృత్తిధర్మాన్ని, కుటుంబ బాధ్యతలను నిర్వహించారు.

ఎం.ఎన్.గారి అల్లుడు, చిలకలపూడి దశరధరామయ్య బొంబాయిలో ఇంజనీరింగ్ కోర్సు చదువుటకు వెళ్ళి కర్నూలుకు వచ్చిన తర్వాత, టైఫాయిడ్ ఫీవర్ వచ్చి డెలీరియం(సంధి) స్థితి యేర్పడ్డది. ఎం.ఎన్.గారు ట్రీట్ చేయగా



జ్వరం డెలీరియం తగ్గి, ఆరోగ్యం చేకూరింది. తర్వాత వారికి ఇన్‌స్పిరేషన్ యిచ్చారు. ది.2.8.1925 నుండి శ్రీదశరథ రామయ్య గారు కర్నూలులోని కొత్తపేట ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో యోగ చికిత్సలు చేయటం ప్రారంభించారు.

**ఒంగోలులో సత్యయోగ స్కూలు స్థాపన**

ఒంగోలులో ఎం.ఎన్.గారు "సత్యయోగ స్కూలు" ను "భక్తిరహిత తారక రాజయోగ మండలి" అనుబంధ సంస్థగా వారి 44వ యేట ప్రారంభించారు. తొలి సమావేశం జరిగిన రోజు క్షయనామ సంవత్సర ఫాల్గుణ బహుళ 3 సోమవారం చిత్త వెళ్ళగా స్వాతి 3- స్వాతి ఫంగుని నెల 8 బ్రహ్మకల్పాది. అని పంచాంగంలో వ్రాయబడినది. 21.3.1927న ప్రథమ సమావేశం జరిగినది. మొత్త 21 మంది హాజరైనారు. 31.3.1927న నూతనంగా యోగంలో చేరేందుకు, శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారి ద్వారా యోగాన్ని గురించి వినియున్న నిడుబ్రోలు వాస్తవ్యులు సర్వశ్రీ జంపని ఆంజనేయులు, కొసరాజు శ్రీరామయ్య గార్లు, ఒంగోలు వచ్చి యోగంలో చేరారు. శ్రీ జంపని ఆంజనేయులు, ఎం.ఎన్.గారి ప్రముఖ శిష్యులలో ఒకరుగా పేరొందారు.

తదుపరి ది.14.4.1927న తమిళ సంవత్సరాది అనగా సౌర సంవత్సరాది (దక్షిణ దేశస్తులు అవలింబించు నూతన సంవత్సరం) నాడు ద్వితీయ సమావేశం జరిగింది. నూతనంగా చాలా మంది వచ్చి చేరారు.

**బాపట్లలో యోగ సమావేశం** : 24.4.1927 నుండి 30.4.1927

బాపట్లలో శ్రీ వెలగపూడి సుబ్బారావు గారు సుప్రసిద్ధ న్యాయవాది. వారి కాలికి దబ్బరకమను వ్యాధి వచ్చి, చికిత్స కోసం ఎం.ఎన్ గారి వద్దకు వచ్చారు. చికిత్స సమయంలో శ్రీ సుబ్బారావు గారికి మాస్టర్ సి.వి.వి గారి రూపం కన్పించడంతో వారిని ఎం.ఎన్.గారు కుంభకోణం తీసుకొని వెళ్ళి శ్రీవారి దర్శనం చేయించారు. మాస్టర్ గారు శ్రీ సుబ్బారావు గారిని 'ఏమి కావాలని ప్రశ్నించగా' జ్ఞానము (నాలెడ్జి) కావలని అభ్యర్థించారు శ్రీ సుబ్బారావు గారు



TO ORDER A COPY CONTACT: J.NARAYANA MURTHY. CELL: 9849522671

"ఇచ్చానన్నారు" శ్రీవారు వీరి మీడియమ్ నెంబరు 727. వీరికి యోగథియరీని గురించి చెప్పగలిగే శక్తి కలిగింది. (శ్రీ బ్రహ్మాండం కుటుంబరావు గారితో వీరి యింటికి వెళ్ళి ఒకనాటి సాయంత్రం ప్రార్ధన చేసుకునే అదృష్టం ఈ రచయితకు కల్గింది. వారెంతో ఆప్యాయంగా మాట్లాడారు. ఆశీర్వదించారు)

ది.24.4.1927 నుండి 30.4.1927వ వరకు బాపట్లలోని, మీడియమ్ శ్రీ సుబ్బారావు గారి యింట్లో యోగసమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు.

1) శ్రీ వెలగపూడి సుబ్బారావు, మీడియమ్ నెం.727

2) శ్రీ మైనంపాటి నరసింహం, మీడియమ్ నెం.666

3) శ్రీ వావికొలను వేంకట రమణ రావు, మీడియమ్ నెం.686

4) శ్రీ యస్. నారాయణ అయ్యర్, మీడియమ్ నెం.46

5) శ్రీ టి.యస్. గోపీనాధరావు, మీడియమ్ నెం.392

6) శ్రీ యన్.ఆర్.బి. వేంకటాచలపతి అయ్యర్, మీడియమ్ నెం.650

7) శ్రీ మాధవపెద్ది కాళిదాసు, మీడియమ్ నెం.731

8) శ్రీ చోరగుడి రామదత్తు, మీడియమ్ నెం.744

9) శ్రీ గొల్లపూడి లక్ష్మణశర్మ, మీడియమ్ నెం.605

10) శ్రీ బండ్ల వెంకయ్య, మీడియమ్ నెం.698

11) శ్రీ కొండూరు సత్యనారాయణ, మీడియమ్ నెం.733

12) శ్రీ ప్రయాగ రాఘవయ్య, మీడియమ్ నెం.570

మొత్తం 12 మంది మీడియమ్స్ మరియు ఒంగోలులో చేరిన నూతన సాధకులు పాల్గొన్నారు. శ్రీ జోషియార్ (యన్.ఆర్.బి.వి.) నాడీగ్రంథ విషయాలను గురించి ఈ సమావేశాలలో వివరించారు. శ్రీనారాయణ అయ్యర్ గారు, యోగథియరిని గురించి విశదంగా మాట్లాడారు. వారం రోజులపాటు ఈ సమావేశం చక్కగా జరిగింది.



**మాస్టర్ సి.వి.వి. జన్మదిన వర్ధంతి : 13.08.1927**

యం.యస్. గారు 1927 ఆగష్టు నెం 12,13,14 తేదీలలో స్వస్తిశ్రీ ప్రభవనామ సం॥ర ధనిష్ఠా నక్షత్ర యుక్త శ్రావణ బహుళ పౌర్ణమికి సరియగు ది.13.8.1927న శ్రీవారి జన్మదిన వర్ధంతిని ఒంగోలులో ఘనంగా జరిపించారు. యోగ మిత్రులందరకు ది.10.7.1927న ఆహ్వానాలు పంపించారు. (ది.13.8.1927 శ్రీవారి వర్ధంతి సందర్భమున) 12,13,14 లలో యోగ మిత్రుల సమావేశములు, బీదలకు అన్నదానము ఏర్పాటు చేశారు. సమావేశములకు ఆనాటికి చేరియున్న 40 మంది మిత్రులే గాక చాలామంది క్రొత్తవారు కూడ హాజరైనారు.

అప్పటి స్థితి శ్రీ మాస్టర్ వారి ఫోటోను చూచి, వారి నామమును "మాస్టర్ సి.వి.వి." అని స్మరించి నమస్కరించటం. ప్రార్ధన వాక్యము, తెలుగులో ప్లేక్టొస్టయిల్ చేయించి యిస్తుండేవారు.

**యోగ సమావేశాలు :**

బాపట్ల తాలూకా నిడుబ్రోలులో అక్టోబరు నెల దసరా రోజుల్లో యోగ సమావేశం జరిగింది. ది.27.10.1929న ఈ సమావేశంలో చేరిన వారికి శ్రీకృష్ణ - రాధలకు గల ప్రేమతత్త్వము అనుభవములోనికి వచ్చినది. జాతకరీత్యా ఎం.ఎన్. గారికి ఆ రోజున గురుదశలో, శుక్రాంతర్దశలో, శుక్రవిదశ ప్రారంభమైంది. తదుపరి గురుమహాదశలో రాహు అంతర్దశలో శుక్రవిదశలో 18.2.1935 నుండి 22.7.35 వరకు, ముఖ్యముగా 13.4.1935, 1.5.35 మరియు 6.5.35 తేదీలలో ఈ ప్రేమతత్త్వము వారికి స్వానుభవములో గోచరించిందని శ్రీ సింగంపల్లి వేంకట పున్నయ్య గారు వ్రాసారు. నిడుబ్రోలు సమావేశానంతరం 1927 డిశంబరు నెలలో సర్వశ్రీ జంపని ఆంజనేయులు, గోవాడ రాఘవయ్య, చిలకలపూడి దశరధరామయ్య సాధకులతో ఎం.ఎన్. గారు కుంభకోణం వెళ్లి వచ్చారు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANAMURTHY CELL: 9849522671

1928 అక్టోబరు నెల 20, 21, 22 తేదీలలో, తెనాలి తాలూకా, గోవాడలో 1928 నవంబరు నెల 10 నుండి 14వ తేదీ వరకు గుంటూరులోని మిత్రులు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో యోగసమావేశాలు జరిగాయి. గుంటూరులో సమావేశం ఎం.ఎన్. గారి అంగీకారంతో బ్రాడీపేటలోని కొండా వేంకటేశ్వర్లు గారి ఇంట్లో గొప్పగా జరిగింది. భోజనాలు కూడ ఏర్పాటు చేశారు. సమావేశంలో రాధాకృష్ణుల ప్రేమతత్వం, భగీరథ ప్రయత్నంలో దివి నుండి భువికి దిగన గంగావతరణం లాగ ప్రాణధార కలగటం ముఖ్యానుభవాలు ఎం.ఎన్. గారి శక్తి సంపూర్ణంగా ఈ సమావేశంలోనే ప్రకటితమయింది.

1928లో యోగమిత్రులు సర్వశ్రీ బ్రహ్మాండం కుటుంబరావు, గంగరాజు వేంక పున్నయ్య, జంపాల ఆంజనేయులు, ఇలపావులూరి వేంకట రమణయ్య, మారెళ్ళ ఆదినారాయణ, గోవాడ రాఘవయ్య ప్రభృతులు ఒంగోలు వెళ్లి ఎం.ఎన్. గారిని "యోగా కోర్సెస్" యివ్వమని కోరారు. అందుకు, అనుమతి లేదని, యిచ్చుటకు వీలుకాదని వారి అభ్యర్ధనను ఎం.ఎన్.గారు నిరాకరించారు. అందుకు ఉద్రేకించిన శ్రీ బ్రహ్మాండం కుటుంబరావు గారు ఆవేశంతో విలపిస్తూ రుక్మిణీకళ్యాణంలోని ఈ దిగువ నుదహరించిన పద్యాన్ని చదివి ఈ జన్మలో మాకు స్పెషల్ కోర్సులు యివ్వకపోతే వేయి జన్మలకైనా సాధించి తీరుతామని వాపోయారు.

**భాగవతము రుక్మిణీ కళ్యాణంలోని పద్యము :**

"ఘనులాత్మీయ తమోనివృత్తి కొఱకై గౌరీశు మర్యాద, నె
వ్వని పాదాంబుజతోయమందు మునుగన్ వాంఛింతు రేనట్టి, నీ
యనుకంపన్ విలసిల్లనేని, వ్రతచర్యన్, నూరు జన్మంబులన్
నిను చింతించుచు ప్రాణముల్ విడిచెదన్, నిక్కంబు ప్రాణేశ్వరా!"

శ్రీ కుటుంబరావు గారి విలాపానికి చలించిన ఎం.ఎన్.గారు వెంటనే ప్రేయర్ రూమ్‌లోకి వెళ్ళి శ్రీవారిని సంకల్పించి, విషయాన్ని విన్నవించారు. శ్రీవారు



అనుగ్రహిస్తూ, సాధకులకు కోర్సులు యివ్వడానిక అనుజ్ఞను ప్రసాదించారు. ఎం.ఎన్. గారు గది నుండి బయటకు వచ్చి "మీరు ఆరుగురే వున్నారు. ఏడవ వ్యక్తిని తీసుకు రండి, స్పెషల్ కోర్సులు యిస్తాను" అని అన్నారు. అప్పుడా సాధకులు బయటకు వెళ్ళి ఆ దోవలోనే పోతున్న శ్రీ. బొమ్మరాజు వేంకట సుబ్బయ్య గారిని (సినీ ధ్రువతార శ్రీమతి భానుమతి తండ్రి) పిలిచి మాట్లాడి వారితో కలసి లోపలికి వచ్చి కూర్చున్నారు. ఆ యేడుగురితో స్పెషల్ కోర్సులు యివ్వటం ఆరంభమైంది. ఆ తర్వాత యేదో సందర్భంలో మాట్లాడుతూ ఎం.ఎన్.గారు "Apparently B.K. (Brahmandam Kutumbarao) is responsible for opening the Tap" అని అన్నారు. (కోర్సుల ద్వారా ప్రాణధార ధారాళముగా క్రిందికి రావటానికి కారకుడు బ్రహ్మాండం కుటుంబరావు) ఒంగోలులో 1928 నుండి ప్రతి సంవత్సరం మే, ఆగష్టు, డిశంబరు నెలల్లో యోగసమావేశాలు విధిగా జరుగుచుండేవి. ప్రత్యేకంగా అప్పుడప్పుడు యితర ప్రాంతాలకు వెళ్లినపుడు, ఆయా సెంటర్లలో కూడ యోగసమావేశాలు జరుగుచూ వుండేవి. దాదాపు ప్రతి సంవత్సరమూ కోర్సులు యిచ్చి సాధకుల చేత ప్రాక్టీసు చేయించడం జరిగేది. మాస్టర్ సి.వి.వి. యిచ్చిన కోర్సుల నుండి తనకు ఇన్‌ట్యూషన్‌లో వచ్చిన (మనసుకు తోచిన) కోర్సులను ఎం.ఎన్.గారు చేయించేవారు. (కోర్సుల ఆచరణలో) సాధకుల అనుభవాలను, సందేహాలను ప్రత్యేకంగా విని వారికి, వారి వారి అనుభూతులకు తగిన విధంగా సూచనలిచ్చేవారు. యోగ సంబంధమైన విషయాలను, నోట్సుగా డిక్టేట్ చేసేవారు. ముఖ్యమైన సంగతులను క్లుప్తంగా సమయస్ఫూర్తితో ముచ్చటించేవారు. యోగ సమావేశాల్లో ఎం.ఎన్. గారు చెప్పిన విషయాలను చేసిన ప్రసంగాలను ఈ గ్రంథములలో రెండవ భాగంగా చేర్చడమైనది.)

**విచిత్రానుభూతి :**

1934 మార్చి నెల బెజవాడలో ఎం.ఎన్.గారి శిష్యుడు పరిమిశివయ్య గారి యింట్లో యోగ సమావేశం జరుగుచున్నది. సుమారు 250 మంది



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL. 9849522671

హాజరైనారు. శిష్యులకు క్రొత్త కోర్సులు యిచ్చి ప్రాక్టీసు చేయిస్తున్నారు. ఉదయం గం.10.40 ని॥లు అయింది. ఎం.ఎన్. గారు హఠాత్తుగా తన చేతిని వాసన చూచుకున్నారు. వారి ముఖంలో యేదో మార్పు కన్పించింది. శిష్యులు గమనించారు. కొద్దిసేపు ధ్యానంలో వున్నారు. శిష్యులతో అప్పుడేమీ మాట్లాడలేదు. ఆ రోజు సాయంత్రం, జనరల్ ప్రేయర్ అయిన తర్వాత "ఇండిపెండెన్సు కోర్సు" ను యిచ్చి ప్రాక్టీసు చేయించారు. ఆ తర్వాత యిష్టాగోష్టిలో మాట్లాడుతూ "పురుషుడంటే ఎవర్రా?" అని ప్రశ్నించారు. ప్రకృతిని తన వశం చేసుకున్నవాడే పురుషుడని శిష్యుడు గూడూరు వియ్యన్న గారనగా, "నిజం వియ్యన్నా" ఈనాడు నేను పురుషుణ్ణయినానని, చెప్పి 1940 మార్చి 11వ తేదీ సాయంత్రం ఏం జరుగుతుందో పరిశీలించాలి." డేట్ నోట్ చేయండని చెప్పారు. అందరు నోట్ చేసుకున్నారు. కాని ఆ మాటలు ఎందుకన్నారో? యెవరికి అర్థం కాలేదు.

ఆ మర్నాడు ఎం.ఎన్. గారు వారి డైరీలో "తన భౌతిక శరీరం దగ్ధమై, తాను నూతన శరీరాన్ని పొందినట్లు, శరీరం కాలుతున్నపుడు దుర్వాసన వేసిందని, చేయి వాసన చూసుకుంటే, కంపు కొట్టిందని, అనూహ్యమైన అనుభూతి కలిగిందని వ్రాసియున్న విషయాలను, శిష్యులు గమనించారు. ఆ రాత్రి ప్రార్ధన అనంతరం శిష్యులతో మీకు ఇండిపెండెన్స్ యిచ్చానని చెప్పి, అంతవరకు చేస్తున్న మాస్టర్స్ నేమ్ సి.వి.వి. కోర్సును తన ఇనీషియల్స్ ఎం.ఎన్.తో కలిపి ప్రాక్టీసు చేయించారు. ఆ తర్వాత ఎం.టి.ఏ. నామాన్ని కూడ కలిపి ప్రార్ధన చేయించి, వర్కింగ్ ఎలా వున్నదని శిష్యులను ప్రశ్నించారు. మామూలుగానే ఉన్నదని, శిష్యులు సమాధానం చెప్పారు. అప్పటి నుండి మాస్టర్ ఎం.టి.ఏ. మాస్టర్ సి.వి.వి, మాస్టర్ ఎం.ఎన్. నామములను కలిపి ప్రాక్టీస్ చేయటం ప్రారంభమైంది. పైన ఉదహరించిన విచిత్రానుభూతి కల్గిన నాటికి ఎం.ఎన్.గారి వయస్సు 50 సం॥ల 7 మాసాలు. వారి యోగ జీవితం 1919 డిశంబరు 29 నుండి 1934 మార్చి వకు 14 సం॥ల 3 మాసాలు. ఆనాటి నుండి వారిలో అతీతమైన దివ్యశక్తులెన్నో ఆవిర్భవించాయి.



ఈ విషయాన్నే మరోమారు ప్రస్తావిస్తూ ఎం.ఎన్.గారు, శిష్యులతో ఈ విధంగా అన్నారు. "మీరు పురుషశబ్దానికి అర్హులు కారు. ఈ రోజు నేను పురుషుడనైనానని చెప్పుకోటానికి ధైర్యం వచ్చింది. కొందరికి వారిలోని పూర్వపు జ్ఞాపక రూఆలను గుర్తుకు తెచ్చుకొనేందుకు తగిన దృష్టి లేదు. ఇప్పుడాశక్తిని మీకిస్తాను. భగవంతుడు, తన మహోన్నత స్వభావన్ని మీకు కనబర్చాలి. మీరా ఉన్నత స్థితికి చేరాలి. ఇందుకు తగిన "మనస్సు, దృష్టి" రెండు అవసరం. మీ కుండలనిలో యోగశక్తి బీజాన్ని స్థాపించాలి. ఉపదేశానికి వచ్చినవారు స్త్రీలు, ఉపదేశకర్త లేక ప్రాణశక్తిని ప్రసాదించగల శక్తి సంపన్నుడే "పురుషుడు". అటువంటి శక్తి ఉన్నదని చెప్పేటందుకు యిపుడు నాకు అధికారం ప్రాప్తించింది. ప్రేమంటే సంపూర్ణ శరణాగతి. తనను తాను అర్పించుకోవడం. శరణాగతే ప్రేమించే శక్తిని మీకు ప్రసాదిస్తుంది. ఇవ్వాలనే భావాన్ని నాలో కలిగిస్తుంది. మీరు నన్ను అపార్థం చేసుకోవచ్చు. కాని ఫరవాలేదు. ఎందుకంటే, మీరందరు పురుషులని చమత్కారంగా అన్నారు.

మరో సమయంలో శిష్యుల నుద్దేశించి మాట్లాడుతూ "పితృవాత్సల్యంతో, యే తండ్రయినా, తన బిడ్డలు తన కన్న గొప్పవారు కావాలని ఆశిస్తాడు. మీరందరు నా బిడ్డలు. అందువల్ల మీరందరు నాకన్నా గొప్పవారుగా అభివృద్ధి చెందాలని అభిలషిస్తున్నాను" అని అన్నారు. మనమందరము డిప్లొమా పాయింట్స్ కావాలి. అనగా ఎటువంటి యాక్టివిటీనైనా స్వీకరించి, నిలువచేసుకొని, అవసరమైనపుడు పంచిపెట్టు జీవకళతో కూడిన మానవ రూపాలుగా కావాలిఅన్నారు.

**వృద్ధ తపస్వి :**

ఒంగోలులో ఒక రోజు ఎం.ఎన్.గారు కుర్చీలో కూర్చొని హిందూ పత్రికను చదువుచున్నారు. ఆ సమయంలో తేజస్సంపన్నుడైన వయోవృద్ధుడొకాయన వచ్చి ఎం.ఎన్.గారికి పాదాభివందనం చేశాడు. ఎం.ఎన్. గారా వృద్ధ తపస్విని వెంటనే లేవదీసి కుర్చీలో కూర్చోబెట్టి అయ్యా "మీరెవరో నాకు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

తెలియదు, నాకన్న పెద్దవారు నాకు నమస్కరించడమేమిటి? నన్ను మీరెవరనుకొన్నారో? నేను లాయర్ని, నాపేరు మైనంపాటి నరసింహం. మీరేదో పొరపడినట్లున్నారు. మీరెవరికోసం వచ్చారు? మీ వివరాలేమిటి? దయచేసి చెప్పమన్నారు. అందుకా తపస్వి ఎం.ఎన్. గారితో "మహానుభావా, నాకన్నీ తెలుసు, తెలిసే మీవద్దకు వచ్చాను. ఈ ప్రాంతంలోని ఓ గుహలో తపస్సు చేసుకుంటున్నాను. నా వయస్సు 150 సంవత్సరాలు.

ఇటీవలే ఒకనాడు నా ధ్యాన సమయంలో, నా ఆరాధ్యదైవమైన కృష్ణపరమాత్మ ప్రత్యక్షమై అగ్నిలో తప్తమౌతున్న మీ ఆకారాన్ని అందుండి వెలువడుతున్న దివ్యమంగళ విగ్రహ స్వరూపాన్ని చూపించి. "ఆ వ్యక్తి నా అవతారం. నీ కోర్కెలనన్నింటిని తీర్చగల సమర్థుడు, నీవు అతని ఆశ్రమంలో రెన్నాళ్ళుండు, నీ తపస్సు ఫలిస్తుందని" చెప్ప అదృశ్యుడైనాడు. నేను మీ కోసమే వచ్చాను. నాకన్నీ తెలుసు. మహానుభావా! నా అభ్యర్థనను మన్నించి, నన్ను కృతార్థుని జేయండని ఎం.ఎన్.గారిని అర్థించాడాతపస్వి. ఆ మాటలను చిరునవ్వుతో ఆలకించిన ఎం.ఎన్. గారు వారి కోరికననుమతించారు. ఎం.ఎన్.గారి సాన్నిధ్యంలో రెండు రోజులుండి వారి ఆశీస్సులతో కృతార్థుడై, సెలవు తీసుకొని వెళ్ళాడా వృద్ధ తపస్వి విజయవాడలో మార్చి 1934లో ఎం.ఎన్. గారికి కల్గిన అనుభూతి తర్వాత ఒంగోలులో ఈ తపస్వి ఆగమనానికి, ఎం.ఎన్. గారితో వీరి సన్నివేశానికి, అవినాభావ సంబంధమున్నదని శిష్యులు భావించారు.

**ట్యూన్ దిమైన్డ్ టుది ఇన్ఫినిట్ - మనస్సును భగవదాయత్తం చేయడం.**

ఈ వేళ మీకొక మహత్తర విషయం చెప్పబోతున్నాను. మనస్సును, భగవంతునితో (ఇన్ఫినిట్) అనుసంధానం చేయండి. భగవంతుని, నేను చూపించను. చూడాలన్న ఆసక్తి ఉంటే తప్ప, మీరు చూడలేరు. ముందుగా మీ మనస్సును సమాయత్తం చేయాలి. చేయకపోతే, పలుమార్లు భ్రమపడి భంగపడ్డ దుర్యోధనుడి మాదిరిగా అయతుంది. "నా పరిశుద్ధతత్త్వ మేమిటో ఈ వేళ రుచి చూపిస్తాను". దాని ప్రభావం తెలుసుకోవాలంటే, స్థూలప్రజ్ఞ నశించి,



దానికి పైనుండే ఘట్టానికి పోతేనే గాని "పరిశుద్ధతత్త్వం" (ప్యూర్‌లవ్) పూర్తిగా తెలిసేది గారు. మన యోగంలో అలాగాదు. అంతేకాకుండా, పైఘట్టాల్లోని జ్ఞాపకాలు మళ్లీ మనము క్రిందికి (స్థూలానాకి) దిగివచ్చేటపుడు ఉండాలి. "స్థూలప్రజ్ఞను" తెలియటమే మన ఉద్దేశ్యము. ప్రేమ (లవ్) అనే శబ్దం చెవినపడగానే ఉద్రేకం కలుగుతుంది. కాని దాన్ని మనం మనదేహంలో యిమడ్చుకోవాలి.

ప్యూర్ లవ్ ఘట్టము పరబ్రహ్మతత్త్వము మనకు దగ్గరగా ఉంటుంది. అది దశల వారిగా క్రిందకు దిగివస్తూ క్రమంగా రానురాను లోయర్ గ్రేడ్‌లో వికృతరూపాన్ని తీసుకుంటుంది.

ప్యూర్ లవ్ ప్రేమ యొక్క పరిశుద్ధ స్వరూపము. సరియైన ఘట్టములో, భ్రిక్త అనే శబ్దము, దాని అంశంలో తీసుకొని కొంత కాకపోతే కొంతైనా దాని ప్రభావం చూపింది కృష్ణావతారము. 'కృష్ణ' భ్రిక్తం యొక్క అంశం. భ్రిక్త విశ్వానికి మూలము. ఎక్కడ చూచినా అదే రూపము చూపకలిగింది. కృష్ణావతారము, గోపికలకు వారిలోనే వారు కృష్ణుని లాగాకనిపించారు. 'కృష్ణ' విష్ణువు కాదు. కృష్ణగోలోకం నుండి వచ్చినవాడు. గోలోకము, బ్రహ్మ, విష్ణు, రుద్ర లోకాలకుపైన వున్నది. కృష్ణ శబ్దములో వున్న దానికంటే పైది భ్రిక్తం. ఆదిరూపం తీసికోవాలంటే భ్రిక్తగా మారాలే. డైరెక్టు మీడియమ్స్‌పైన మేము భ్రిక్తరూపాలుగా భావింపబడుచున్నఅము. మీరును భ్రిక్త రూపాల్లోకి మార్చబడాలి. పరిశుద్ధ ప్రేమను తప్పనిసరిగా అనుభవించాలి. ఆ ప్రేమ స్వస్థానాన్ని, మీరు అనుభవపూర్వకముగా తెలిసికొని తీరాలి అని ఎం.ఎన్.గారు శిష్యులకు వివరించారు.

### Pure love is the level of Bhriktha

దృశ్యప్రపంచములోని ప్రతి అణువు పవిత్ర ప్రేమ నుండి సృష్టింపబడి పోషింపబడుచున్నది. ఈ పవిత్ర ప్రేమను వృద్ధి పొందించి, భవిష్య స్థితికి సిద్ధం చేయటానికై మనము తప్పని రిగా ప్రయత్నించాలని ఎం.ఎన్. గారు వారి



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

శిష్యులకు విశదీకరించారు. వారు శిష్యుల (సాధకుల) అనుభవాలను సందేహాలను ప్రత్యేకంగా విని వారికి తగు విధంగా సూచనలిచ్చేవారు. యోగ సంబంధమైన విషయాలను నోట్స్‌గా డిక్టేట్ చేసేవారు. ముఖ్యమైన సంగతులను క్లుప్తంగా సమయస్ఫూర్తితో ముచ్చటించేవారు.




1 భక్తి పరిశుద్ధ ప్రేమతత్వము
2 కృష్ణ
3 రాధ
4వ బ్రహ్మాండము 1 రా స్క్వేర్స్ గా విభజింప బడినది.

యోగ సమావేశములలో ఎం.ఎన్.గారు చెప్పిన విషయాలను, చేసిన ప్రసంగాలన ఈ పుస్తకము రెండవ భాగములో ఇవ్వబడినవి.

**హైడ్రోసెల్ ఆపరేషన్ : 1936**

ఆపరేషన్‌కు ది.6.5.1936లో ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. 7.5.1936న ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపాలయ్యర్, క్లోరోఫాం యివ్వకుండా కొకొరిన్ యింజక్షన్ యిచ్చి ఉదయం గం.10.30 ని॥లకు ఆపరేషన్ చేశారు. ది.12.5.36న హైఫీవర్ (తీవ్రంగా జ్వరం) వచ్చింది. ది.13.5.36న ఆస్పత్రి నుండి కులాసాగ యింటికి వచ్చారు. దరిమిలా పచ్చలతాడిపర్రు వచ్చినప్పుడు, తనకు ది.14.5.36న తేదీన డెత్ ఎక్స్పీరియన్స్ (మరణానుభవం) వచ్చినదని ఎం.ఎన్.గారు చెప్పారు.

**ఒంగోలులో 1939 డిశంబరు సమావేశాలు :**

ఈ యోగ సమావే:లో ది.29.12.1939వ తేది సాయంత్రం 4 గంటలకు (ఎం.ఎన్.గారు యినిషియేట్ అయినది 29.12.1919 సాయంత్రం 4గం॥లు) "ఫిజికల్ ఇండిపెన్‌డెన్స్" ప్రేయర్ చేయించారు.

"హు దట్ సైన్స్ ది ఫిజికల్ ఇండిపెన్డెన్స్ టు గైడ్ ది సోల్స్" అనే ప్రాక్టీస్ యిచ్చి, తరువాత ఉత్తర్వులు యిచ్చేవరకు ఆ ప్రాక్టీస్ చేస్తుండమని చెప్పారు.



ది.31.12.1939 సాయంత్రం 6 గంటలకు ప్రార్థన అయిన తర్వాత ఎం.ఎన్.గారు తన కుడికాలు, కుడిచేతిలో, కొద్దిగా మార్పు కలిగినట్లు గమనించారు. భోజన సమయంలో, కుడిపార్శ్వంలో పెరాలిసిస్ (పక్షవాతం) ప్రారంభమైనదా? అన్నట్లు తోచింది. ట్రీట్‌మెంట్ ప్రాక్టీస్ చేశారు. ఆయుర్వేద వైద్యుడు, శిష్యుడైన గూడూరి వియ్యన్న గారు ఔషధం యిచ్చారు. ది.1.1.1940న ఉదయం అభ్యంగన స్నాం చేశారు. మూడు రోజులు, మూడు నెలలు, మూడు సంవత్సరాలు అని చెప్పి వర్కింగ్‌లో మార్పు ప్రారంభమైనదని, ప్రతి చర్యలోను, భయంతో మార్పు కల్గుతున్నదని, తలంటేటప్పుడు అన్నారు. రాత్రి 10 గంటల సమయంలో కొందరు శిష్యులు ప్రయాణానికి అనుమతి కోసం వెళ్ళినప్పుడు ఎం.ఎన్. గారు తనలో తాను యేదో మాట్లాడుకుంటున్నట్లు గమనించామని "శౌరి" అనే శబ్దం స్పష్టంగా విన్పించిందని, తాము వెళ్లేందుకు శ్రీవారు అనుమతి యిచ్చినా, అమ్మగారు 2వ తేది మధ్యాహ్నం వరకు ఉండమని చెప్పినందున మా ప్రయాణం ఆగిందని శ్రీ శింగంపల్లి వేంకట పున్నయ్య గారు తెలియచేశారు.

ది.2.1.1940న ఉదయం శిష్యులతో మాట్లాడుతూ "చేత్తో ఏ వస్తువునైనా ముట్టుకోవాలన్నా, పట్టుకోవాలన్నా, ఒక చోట పెట్టాలన్నా చేజారిపోతున్నది, పట్టు చిక్కడం లేదు. దీనికేం కోర్సు? బ్రెయిన్ డల్‌గా వుంటున్నది. అయినా, ఈ తేదీకి తగ్గింది. కొద్దిగా వున్నది" అని అన్నారు. శిష్యులు శ్రీవారి వద్ద అనుజ్ఞ తీసుకొని ప్రయాణమై వెళ్లారు.

**బాపట్ల ప్రయాణం :**

ది.24.2.1940న బాపట్లకు వెళ్లారు. శ్రీ వెలగపూడి సుబ్బారావుగారితో మూడు రోజులు గడిపారు. అక్కడ నుండి, తెనాలికి వెళ్లారు. తెనాలిఓ శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ గారింట్లో ఒక రోజు వున్నారు. శిష్యుడు లక్ష్మీనారాయణ గారి చేతి గడియారం తీసుకొని తన చేతికి పెట్టుకుని "నీ గడియారం ఒంటోలు వచ్చినపుడు తీసుకో, ఎప్పుడొస్తావు? అని అన్నారు. అందుకు సమాధానంగా ది.11.3.1940న రావాలనుకుంటున్నానన్నారు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

లక్ష్మీనారాయణ గారు "మర్చిపోకు, తప్పకరా! ఆనాడు నీ గడియారం తీసుకో" అని అన్నారు. ఆ తర్వాత మన్నవ హనుమంతరావు వచ్చి 'చేతావని' అనే పుస్తకం యిచ్చి, 555 నెంబరు గల కలకత్తా స్లిప్పర్సును ఎం.ఎన్.గారి కాళ్లకు తొడిగారు. అప్పుడు శిష్యుడు హనుమంతరావుతో "I have given what ever is to be given, which the last and final physcial Independence Course, Nothing more than this wait for the result" అని అన్నారు. (మీకు ఇవ్వవలసిన కోర్సులన్నీ ఇచ్చాను. చిట్టచివరి కోర్సు అయిన ఫిజికల్ ఇండిపెండెన్స్ కోర్సుకూడా ఇచ్చాను. ఒక ఇచ్చేదేమి లేదు. ఫలితము కొరకు ఎదురుచూడండి.) ది.27.2.1940న తిరిగి ఒంగోలు వచ్చారు. ఆరోజు సాయంత్రం, గుమస్తా కొండపి సుబ్బయ్య తనకు జీతం పెంచమని అడగ్గా మార్చి 11వ తేది వరకు ఆగమని చెప్పారు. ది.2.3.1940న చివరగా బాపట్ల వెళ్ళి శ్రీ వెలగపూడి సుబ్బారావు గారిన కలిసి మాట్లాడి ది.3.3.1940న ఒంగోలుకు తిరిగి వచ్చారు.

**సంసార బాధ్యతలు, సర్దుబాట్లు :**

1940 ఫిబ్రవరి నెలలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఒంగోలు వచ్చారు. శ్రీ ఎం.ఎన్.గారు వారితో సంసార బాధ్యతలు, కుమారుల ఉద్యోగాలను గురించి మాట్లాడారు. ప్రకాశం గారు మాట్లాడుతూ యిలా అన్నారు. "Well Narsimham, don't worry yourself, I have taken charge of your sons already" (మంచిది, నరసింహం నీవేం దిగులుపడకు, నీ కుమారుల బాధ్యలను నేనిదివరకే స్వీకరించాను). ఆ తర్వాత పెద్ద కుమారుడు శ్రీనివాసరావు ఎం.ఎ., ఎం.ఎల్. శ్రీ ప్రకారం పంతులు గారి వద్ద ఆంతరంగిక కార్యదర్శిగాను, తదుపరి హైదరాబాద్ శాసనసభ కార్యదర్శి గాను పనిచేశారు. రెండవ కుమారుడు శేషమాధవ రావు హైదరాబాదులో ప్రభుత్వ మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు.

పెద్ద కుమారుడు శ్రీనివాసరావు హైకోర్టులో అడ్వకేట్‌గా సనత్ దరఖాస్తు చేయుటకు ది.6.3.1930న మద్రాసు వెళ్ళి అచ్చట సనత్ దరఖాస్తు చేసి ఆ



విషయం, తండ్రి గారిక జాబు వ్రాశారు. ఆ జాబు ది.10.3.1940న చేరినది. జాబు చూచుకొని భార్య రంగనాయకమ్మ గారితో ఈ సంతోష వార్త చెప్పారు. కుమారుడు లాయరైనాడని కుటుంబ బాధ్యతల నుండి తనకు విముక్తి కల్గుతుందని అన్నారు.

మార్చి 10వ తేదీన మామూలుగా కోర్టుకు వెళ్లారు. తోటి ప్లీడర్లతో బార్ రూమ్‌లో కులాసాగ కబుర్లు చెప్పారు. ది.11.3.1940న ఉదయం తలంటి స్నానం చేసి వేళకు భోజనం చేశారు. తర్వాత నూతన వస్త్రాలు ధరించి, తలపాగ చుట్టుకొని శిష్యుడు మన్నవ హనుమంతరావు తనకు ది.27.2.1940న తెచ్చి యిచ్చిన 555 నెంబరు గల కలకత్తా స్లిప్పర్స్ వేసుకొని కోర్టుకు వెళ్లారు. కోర్టులో పని అయిన తర్వాత బార్‌రూమ్‌లో మధ్యాహ్నం వరకు పడుకొని నిద్రపోయారు. మెలకువ రాగానే, లేచి గడియారం చూచుకున్నారు. 3 గం॥ల 40 ని॥లు అయినది. చేతినాడిని చూచుకున్నారు. శరీరం చల్లగా వున్నదని, వకీలు నరసింహులు నాయుడి గారితో చెప్పి, కోర్టు నుండి తిన్నగా, యింటికి నడిచే వచ్చారు. త్రోవలో కనిపించిన వారినందరిని పలకరించి, కుశల ప్రశ్నలడిగారు. ఇంట్లోకి రాగానే తలగుడ్డ, కోటు వంకెకు తగిలించారు. తివాచీ వేయమన్నారు. అందుకు బదులుగా హాల్లో మంచం వాల్చారు. మంచం మీద కూర్చొని చొక్కా విప్పబోతుండగా భార్య రంగనాయకమ్మ గారు చొక్కా విప్పవద్దు, వుంచుకోండనగా, చొక్కా విప్పలేదు. తర్వాత మధ్యాహ్నం తీసుకున్న భోజనం వాంతి చేసుకున్నారు. రొమ్ములో నొప్పిగా వున్నదని చెప్పారు. డాక్టరును పిలవమంటారా? అని రంగనాయకమ్మ గారడగ్గా అక్కర్లేదు. మరో వాంతి అయినే అదే తగ్గుతుందన్నారు. తవుడు వెచ్చజేసి తెచ్చి కాపడం పెడదామని రంగనాయకమ్మ గారు వంట యింట్లోకి వెళ్లారు. మంచం మీదనే పద్మాసనం వేసుకొని కూర్చొని, నౌకరు బాబు సాహెబును కుడికాలు బొటనవ్రేలు పట్టుకోమన్నారు. ఆ ప్రకారం అతను ఎం.ఎన్.గారి బొటనవ్రేలు గట్టిగా పట్టుకొని వుండగా వెన్నుముకను రెండు ప్రక్కలకు విరచి దగ్గు వచ్చినట్లుగా దగ్గి



TO ORDER A COPY CONTACT: J. NARAYANAMURTHY. CELL: 9849522671

(తెచ్చుకున్న దగ్గు) చివరి శ్వాస విడిచేముందు, నాలుగు గంటలు అయిందా అని చేతికున్న గడియారం చూచుకొని వెనక్కు వ్రాలారు. సంపూర్ణ జాగ్రదావస్థలో సంసారతాపత్రయం లేకుండా స్వేచ్ఛగా స్థూల శరీరాన్ని విడిచారు.

కుంభకోణంలో ఎం.ఎన్.గారు ఇన్సియేషన్ అయిన సమయం సాయంత్రం 4 గంటలు (ది.29.12.1919 సా॥4 గంటలు) ఆ సమయంలోనే వారి దేహత్యాగం స్వచ్ఛందంగా జరిగింది. జీవాత్మ స్థూలశరీరాన్ని వదలి, స్వయం నిర్మిత దివ్యదేహంలో ప్రవేశించింది.

ఎం.ఎన్.గారు ది.22.5.1933న జరిగిన యోగ సమావేశంలో మాట్లాడుతూ "బొందితో కైలాసమని నేను చెప్పలేదే? Even if we die, we die a glorious death, why should we deal with the subject of death lessness" (మనము శరీరము చాలించినా, మన మరణము దివ్యముగానే జరుగుతుంది. ఐనా మరణరాహిత్య విషయమును గురించి మాట్లాడే అవసరమేమిటి?) అన్నారు. వారి మాటలు వాస్తవమైనాయి. మంచివారి స్థితి మరణ సమయంలో చూడాలంటారు పెద్దలు. వారి దేహత్యాగ సమయం తేది, నెల, సంవత్సరంతో 1934 మార్చి నెలలో 6 సంవత్సరాలకు ముందుగానే వారికి అనుభవ పూర్వకముగా తెలిసింది.

ఎం.ఎన్.గారు శరీర త్యాగం చేసిన సమయంలో యింటిలో వున్నవారు భార్య రంగనాయకమ్మ గారు (ఎం.ఎన్. గారు ప్రాణం విడిచే సమయంలో, వీరిని తన వద్ద లేకుండా చేశారు) వంటమనిషి కొండపి చిలకమ్మ గుమస్తా కొండపి సుబ్బయ్య, చాలా కాలం నుండి వుంటున్న నౌకరు బాబు సాహెబ్.

పెద్ద కుమారుడు శ్రీనివాసరావు మద్రాసులో ఉన్నారు. అచట సనత్‌కు దరఖాస్తు చేసి, తండ్రి. ఎం.ఎన్.గారికి ఆ విషయం తెలియజేస్తూ వ్రాసిన లెటరు ది.10.3.1940న చేరింది. ఎం.ఎన్. గారా లెటరు చూచుకున్నారు. రెండవ కుమారుడు శేషమాధవరావు, మూడవ కుమారుడు హృషీకేశ వేంకట అప్పారావు మద్రాసులోనే చదువుకొంటున్నారు. నాల్గవ కుమారుడు మధుసూదన దాసు,



మూడవ కుమార్తె శారద స్కూలుకు వెళ్లారు. శ్రీ వేదాంతం లక్ష్మినారాయణ గారు, ది.11.3.1940న ఒంగోలుకు వస్తానని చెప్పినందున ఆనాడు ఒంగోలుకు వచ్చారు. శ్రీ లక్ష్మినారాయణ గారు, ఎం.ఎన్.గారి కుమారులకు యోగ మిత్ర లందరకు టెలిగ్రాములు యిచ్చారు. శిష్యులందరు వచ్చారు. మద్రాసు నుండి కుమారులు శ్రీనివాసరావు, శేషుమాధవరావు, అప్పారావు, మేనల్లుడు వేంకట రమణ, టెలిగ్రాం అందిన వెంటనే బయల్దేరి, ఆ రాత్రికి ఒంగోలు వచ్చారు. మర్నాడు పెద్దమ్మాయి, లక్ష్మినరసమ్మ గారు వచ్చారు. శ్రీనివాసరావు గారు యథావిధిగా అంత్యక్రియలు జరిపించారు.

మాస్టర్ సి.వి.వి. గారి భ్రుక్త రహిత తారక రాజయోగ సిద్ధాంతాన్ని అనుష్ఠానపరంగా, సిద్ధాంతపరంగా బహుళ ప్రచారం చేసి, వేలమంది శిష్యులకు 'నియేషన్' ఇచ్చి వారిని యోగసాధకులుగా తీర్చిదిద్దిన మాస్టర్ ఎం.ఎన్. గారు చిరస్మరణీయులు. ఈ యోగంతో పాటు వారు చిరంజీవులు.



TO ORDER A COPY CONTACT: J.NARAYANA MURTHY. CELL: 9849522671

# మాస్టర్ నమస్కారమ్

## మాస్టర్ ఎం.ఎన్.గారి ప్రవచనములు

"పూర్ణమధః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణ మేవావశిష్యతే"

(ఈశావాస్యోపనిషత్తు)

అది పూర్ణము. ఇది పూర్ణము. పూర్ణము నుండి పూర్ణము వెడలును. పూర్ణము నుండి పూర్ణము బయటకు వచ్చినను మిగిలేది కూడా పూర్ణమే.

(The whole is all that. The whole is all this The whole is born of the whole. Taking whole from the whole what remains is whole)

మాస్టర్ ఎం.ఎన్.గారు పై విషయమును గూర్చి 1.1.1933 తేదీన వివరముగా ముచ్చటించిరి.

సింబల్స్

Half Symbol

Master  C.V.V. నమస్కారమ్

1. మొదట "సి" గీయవలెను.

2. అర్ధవృత్తములో "ఎన్" గీయవలెను.

3. "ఎన్" అను అక్షరము ప్రారంభము నుండి "ఎన్" చివర బిందువును కలపవలెను.

Full Symbol



21.5.1933 :- నేను ఇప్పుడు పురుషుడనైతినని ప్రకటించుకొనుచున్నాను. గత ఆరు సంవత్సరముల నుండి నాలో మానవత్వమునకు దైవత్వమునకు ఘర్షణ జరుగుతూ వచ్చింది. కాని (ఇప్పుడు) నిన్నటి నుండి (20.5.33) నాలో ఒక్కటి మాత్రమే (దైవత్వము) పనిచేయుచున్నది. అనుభవపూర్వకముగా చెప్పుచున్నాను.

నేను ఇప్పుడు ప్రాణము ఇవ్వగలను. (Now I can give life)

**రాశిప్రార్థన :**

మాస్టర్ ఎం.ఎన్.గారు ఒంగోలు యోగ స్కూలులో రాశి ప్రార్థన మొదటిసారి సాధకులచే 15.10.29 నాడు చేయించిరి. అంతకుముందు 20.6.29 తేదీన రాశి ప్రార్థనకు సంబంధించిన చిత్రమును గీచవ్రాసికొనుమని చెప్పిరి. వారు చేయించిన ప్రార్థనలు, కోర్కులు అన్నింటికి వరుస నెంబర్లు ఇచ్చి సాధకులచే చేయించెడివారు. రాశి ప్రార్థన చేయు పూర్తి విధానము, మూడు దశలలో (మూడు వరుస నెంబర్లు గల ప్రేయర్స్‌ను (నెం.27, 29, 107) సంయుక్తగా చేయించిరి. ఇప్పుడు వివరించబడునది ఈ మూడు ప్రేయర్స్ కలిపి చేయు విధానము మీరున్న చోటు నుండి బయలు దేరి మొద రాశికి (మేషం) చేరవలెను. (1 నెం. చదరమును ఉహామాత్రముగా గీసిన తరువాత) అక్కడ "ఆరి" అని ఉచ్చరించికొంత తడవు ధ్యానము చేయవలెను. తరువాత రెండవ చదరము (వృషభం) గీచి అందులో ప్రవేశించి 'సింపుల్' అను పదము ఉచ్చరించి ధ్యానము చేయవలెను. ఇదే విధముగా మూడవ చదరము గీయవలెను. అది మిధునరాశి ఇచ్చట "ఆర్డర్" అను కోర్కు ప్రార్థన చేయవలెను (ధ్యానము చేయవలెను). ఈ విధముగా మిగతా మూడు వైపుల మూడు మూడు చదరములను వరుసగా గీయుచు, ఒక్కొక్క దానిలో రాశిపేరు దానికి సంబంధించిన కోర్కు నామము ఉచ్చరిస్తూ ప్రతి రాశిలో కొంత తడవు ధ్యానము చేస్తూ, ఒక్కొక్క రాశిని దాటుకొనుచూ మానసికంగా ప్రయాణము చేస్తూ, వర్కింగ్ పరిశీలించుకుంటూ 12వ దైన "మీనరాశి" ని చేరవలెను.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL. 9849522671

మీనరాశి మాస్టర్ గారి స్థానము. ఈ రాశిలో ఆరినామములలోని 12వ దైవ సిగ్నర్ మరియు 13వ నామమైన 'బీటర్' ఉచ్చరించవలెను. ఇదే రాశిలో 'సులోచన' అను నామమును 25 సెకండ్లకు ఒకసారి చొప్పున 5ని॥లలో 12 సార్లు ఉచ్చరిస్తూ ధ్యానించవలెను. ఆ తరువాత మీనరాశి నుండి ఊర్ధ్వముగా నున్న 'లెవెల్స్' (గడులు) ఒకదాని తరువాత ఒకటి దాటుకొనుచూ పదవ లెవల్‌కు చేరవలెను. అచ్చట కొంత తడవు ధ్యానించి, ప్రాణశక్తికి మూలమైన 'ఆల్‌బిట్' నుండి శక్తిని () గ్రహించుచున్నట్లు సంకల్పించి పై నుండి క్రిందికి వరుసగా దిగివనస్తూ 2వ గడి 3 అనగా పరనిర్వాణ లెవెల్ వరకు దిగిరావలెను. పిదప యొదటి లెవెల్ (గడి)కు (నిర్యాణ లెవెల్‌కు చేరి అచ్చట ఆరి అను కోర్సు ప్రార్ధన చేయవలెను. ఆ తరువాత తిరుగు ప్రయాణములో 'మీనరాశి' నుండి మేషరాశి వరకు క్రమముగా సింపుల్, ఆర్డర్, హేలర్, వార్డర్, ట్యూటర్, వైటర్, వెండర్ కాలర్, హస్బర్, బ్రక్సర్, సిగ్నర్ అను కోర్సు నామములను ఉచ్చరిస్తూ ప్రయాణించవలెను. అనగా మేషరాశి నుండి మీనరాశి వరకు ప్రయాణించునపుడు ఉచ్చరించు 'ఆరి' నామముల వరుసతీరు తిరిగి వచ్చునపుడు ఉచ్చరించు 'ఆరి' నామములు వేరన్నమాట. మేషము నుండి తిరిగి భూమికి మనమున్న చోటికి చేరుటలో రాశి ప్రార్ధన ప్రాక్టీసు ముగియును.

రాశి ప్రార్ధన చిత్రము.



ఇందు 12 రాశుల పేర్లు, ఆరి కోర్సు నామములు (13) మీనరాశికి పైన గల 10 లెవెల్స్ (లోకములు) వాటి పేర్లు గుర్తింపబడినవి.

రాశికోర్సు నేమ్స్ - ('ఆరి' కోర్సు పేర్లు)

1) ఆరి 2) సింపుల్ 3) ఆర్డర్, 4) హేలర్, 5) వార్డర్, 6) ట్యూటర్, 7) వైటర్, 8) వెండర్ 9) కాలర్, 10) హస్బర్, 11) బ్రక్సర్, 12) సిగ్నర్, 13) బీటర్

గమనిక :-

1) రాశి ప్రాక్టీసులో పైకి పోవునపుడు మేషము నుండి 'కుంభము' వరకు పైన చెప్పబడిన 11 నామములు, 12వ రాశి (మీన)లో 12, 13, (సిగ్నర్, బీటర్) కోర్సు నేమ్స్ ఉచ్చరించవలెను.

2) 10వ లెవెల్ నుండి 'ఎ' లెవెల్ నుండి క్రిందికి దిగివచ్చునపుడు 1వ గడిలో (నిర్వాణ) ఆరి అని ఉచ్చరించి,

3)

4)

5)

6)

7)

**రాశులు ఏర్పడిన విధానము**

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు (త్రిమూర్తులు) కలిసిన మూర్తి 'ట్రిపుల్' దీనికి తాను ఏమిచేయవలెనో తెలియలేదు. అప్పుడు సమాధి (ధ్యానము ప్రారంభించనది. 12 సార్లు సమాధి స్థితిలో ధ్యానము పూర్తి చేసినది. ఒక్కొక్క సారి ధ్యానము పూర్తి కాగానే ఒక్కొక్క రాశి ఏర్పడినది. ఈ విధంగా 12 సమాధి స్థితులు పూర్తి చేయగా ఖగోళములో 12 రాశులు ఏర్పడినవి. సమాధికాలము మొత్తము 185 (188) సంవత్సరములు - ధ్యాన వివరములు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

రాశులు ధ్యాన సమాధికాలము

| | |
|---|---|
| 1) ఆరి | .. 6 సం॥ |
| 2) సింపుల్ | .. 7 సం॥ |
| 3) ఆర్డర్ | .. 5 సం॥ |
| 4) హాలర్ | .. 15 సం॥ |
| 5) వార్డర్ | .. 13 సం॥ |
| 6) ట్యూటర్ | .. 10 సం॥ |
| 7) వైటర్ | .. 11 సం॥ |
| 8) వెండర్ | .. 13 సం॥ |
| 9) కాలర్ | .. 40 సం॥ |
| 10) హస్బర్ | .. 20 సం॥ |
| 11) బ్రక్సర్ | .. 16 సం॥ |
| 12) సిగ్నర్ | .. 17 సం॥ |
| 13) బీటం | .. 12 సం॥ |
| | 185 సం॥ |

మొత్తము 185 సం॥ కాని ఇది 188 ఉండవలెను. 12 రాశులు ఏర్పడిన తరువాత తాను ఏమి చేయవలెనో గోచరమైనది. ధ్యాన కాలములో తనకు క్షేత్రము ఏర్పడినట్లు అవగతమైనది. సమాధి స్థితి అనంతరము బాహ్యమునకు వ్యక్తము చేయుటకు శక్తి ఏర్పడినది.

### ట్రిపుల్

(పదార్థమును () వశ పరచుకొని (విజయము సాధించి) బహిర్గతమైన బ్రహ్మశక్తి నే ట్రిపుల్ అందురు. ట్రిపుల్‌కు మూడు అని శబ్దార్థము. ఆదికి ముందు పరబ్రహ్మతత్వము నుండి సూక్ష్మీకరింపబడిన శక్తి అణువు బయల్వెడలినది. అదే కుండలిని. ఈ చర్యయే సృష్టికి ప్రారంభము. సృష్టికి మూలము ఈకుండలిని ఇప్పటికి మూడు రకములైన సృష్టి విధానములను పూర్తి చేసినది. అవి ఖనిజ వృక్ష, జంతు వర్గములు, అనగా ఈ కుండలిని ఒక్కొక్క అనుభవమును తీసికొనపుడు, అది దానికి ఒక పొరగానేర్పడినది.



ఇట్లే రెండవ అనుభవమును పూర్తి చేసినపుడు రెండవ పొను, మూడవ సృష్టిని పూర్తి చేసినపుడు మూడవ పొరను ఏర్పరచుకొని, మూడవ కుండలినిగా పేర్కొనబడుచున్నది. ప్రస్తుత సృష్టి విధానము నాల్గవ కుండలిని చర్య వాస్తవానికి నాల్గవ కుండలినిలో ఇంకను నూతన అనుభవము గడించుటకై మూడవ కుండలిని లేక గ్లోబు నుండి బయటికి వచ్చిన మూడు పోరలు (కవర్లు) కలిగియున్న నాల్గవ కుండలిని ప్రథమ దశను ట్రిపుల్ లేక ట్రిపుల్ కోటెడ్ కుండలిని అందురు. సాంకేతికముగా దీనిని కె3 లేక మేజర్ ట్రిపుల్ అందురు. ఈ నాల్గవ బ్రహ్మాండములోని సృష్టి మానవసృష్టి. నాల్గవకుండలిని (బ్రహ్మాండము) మానవసృష్టి విధానమును సగము వరకు పూర్తి చేసినది. ఈ సృష్టిని ముందుకు నడుపునాది మేజర్ ట్రిపుల్. దీనినే మేన్ ఫారమ్ పిట్యూటరి అని కూడా అందురు. 4వ బ్రహ్మాండమును ఒక వృత్తాకారముగా ఊహించు కొనిన సౌలభ్యము కొరకు ఈ వృత్తము నూరు చదరములుగా విభజింపబడినది. ఇప్పటికి 5 చదరములలో సృష్టి పూర్తి అయి 6వ చదరములో ప్రస్తుత సృష్టి నడుచుచున్నది. ఇప్పటి వరకు జరిగిన దంతము గ్రంథములలో వ్రాయబడిన దంతము ఈ 6వ స్క్వేర్‌లోని విషయములై యున్నవి.

**26.5.29**




ఎ. ఆది అంతకుముందు అనాది. ఎ అనాది నుండి ఒక యాటమ్ (అణువు) అనుభవము పొందుటకై మొదటి మూడు క్షేత్రములలో () అనుభవమును పొంది, ఇప్పుడు నాల్గవ క్షేత్రములో అనుభవమును పొందుచున్నది. (సృష్టిని కొనసాగించుచున్నది. 4వ వృత్తము నూరు స్క్వేర్‌గా విభజింపబడినది.

K4





TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

కె.యమ్. గారు ఎం.టి.ఏ.తోనా పని అంతా నేను చూచుకుంటాను నీవు వూరుకో. నీ క్రింద ఉండిన ప్రపంచమునంతను రక్షించిన తరువాత నీకు (ఎం.టి.ఏ.) కూడ మోక్షము యిస్తాను అని అన్నారు. ఆలెబిట్ స్టోరేజి (నిల్వ) నుండి (1) మీడియమ్స్‌కు (2) ఎం.టి.ఏ.కు ప్రాణ డిస్ట్రిబ్యూట్ చేసినారు. ఎం.టి.ఏ.కు ఇచ్చినదానిని, ఆయన పూర్వము వలెనే, ఇది వరకటి కాస్మిక్ రూట్ ద్వారానే, తన క్రింద పని చేయుచున్న (సబార్డినేట్స్) యైన గ్రహములు (ప్లానెట్స్) మొదలగు వారిని డిస్ట్రిబ్యూట్ చేయును. ఎం.టి.ఏ. క్రింద నున్న వర్కు అంతయు పూర్తి ఐన తరువాత ఎం.టి.ఏ.కు (సగుణబ్రహ్మము) కూడా ముక్తి ఇవ్వబడును.




మేజర్ త్రిపుల్ నాల్గవ బ్రహ్మాండములో సృష్టి కొనసాగించుటకై, క్రింది ప్లేన్స్‌లో అనేక కుండలిను లను ఏర్పరచినది. ఇవన్నియు త్రిపుల్ కోటెడ్ కుండలినులే. మేజర్ త్రిపుల్ దేవగణములు, సప్తర్షులు,దేవతలు గ్రహములు, అన్నింటికి అధిపతి. ప్రస్తుత సృష్టి నాల్గవ బ్రహ్మాండములోని నాల్గవ ప్లేనయిన బుద్ధిక్ ప్లేనులోని నాల్గవ అంతర్భాగమైన బుద్ధిక్ ప్లేను నుండి జరుగుచున్నది. ఈ బుద్ధిక్ ప్లేను ప్రారంభమున లేక మూడవ ప్లేను క్రింద (చివరన)నున్న కుండలినియే ప్రస్తుత సృష్టిని నడుపుచున్నది. దీనినే మైనర్ త్రిపుల్ లేక అవతార ఘట్టము అందురు.

4వ బ్రహ్మాండము.




ఈ నాల్గవ బ్రహ్మాండములో 7 వ ప్లేను అయిన ఈథరిక్ ప్లేనులో చివరిది ఎడవది అయిన ఫిజికల్ ప్లేనులోనే మన భూమి మానవులు, ఖనిజములు, వృక్షములు, జంతుజాలము, ఇతర ప్రాణులు ఉన్నవి. మొదటి మూడు బ్రహ్మాండములలో (K1,K2,K3) వరుసగా ఖనిజ, వృక్ష, జంతు వర్గ సృష్టి జరిగినను, అవి ఘనీభవించలేదు. అనగా Condense కాలేదు. 4వ



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY, CELL: 9849522671

6వ స్ప్రేర్ 7 సమాన సమానాంతర ప్లేన్స్‌గా విభజింపబడినది.

1. ఫిజికల్ ప్లేను
2. యాస్ట్రల్ ప్లేను
3. మెంటల్ ప్లేను
4. బుద్దిక్ ప్లేను
5. నిర్వాణిక్ ప్లేను
6. పరనిర్వాణిక్ ప్లేను
7. మహాపరనిర్వాణిక్ ప్లేను




ఒక్కొక్క ప్లేను తిరిగి అదే పేర్లతో 7 విభాగములుగా విభజింపబడినది. మూడు పొరలు గల కుండలినిని ఒక దానిలో ఒకటి ఇమడి యున్న మూడు వృత్తములుగా గూడ వూహించు కొనవచ్చును.




మేజర్ ట్రిపుల్ నాల్గవ బ్రహ్మాండములో సృష్టి కొనసాగించుటకై, క్రింది ప్లేన్స్‌లో అనేక కుండలిను లను ఏర్పరచినది. ఇవన్నియు ట్రిపుల్ కోటెడ్ కుండలినితే. మేజర్ ట్రిపుల్ దేవగణములు, సప్తర్షులు,దేవతలు గ్రహములు, అన్నింటికి అధిపతి. ప్రస్తుత సృష్టి నాల్గవ బ్రహ్మాండములోని నాల్గవ ప్లేనయిన బుద్దిక్ ప్లేనులోని నాల్గవ అంతర్భాగమైన బుద్దిక్ ప్లేను నుండి జరుగుచున్నది. ఈ బుద్దిక్ ప్లేను ప్రారంభమున లేక మూడవ ప్లేను క్రింద (చివరనా నున్న కుండలినియే ప్రస్తుత సృష్టిని నడుపుచున్నది. దీనినే మైనర్ ట్రిపుల్ లేక అవతార ఘట్టము అందురు.



4వ బ్రహ్మాండము.




ఈ నాల్గవ బ్రహ్మాండములో 7 వ ప్లేను అయిన ఈథరిక్ ప్లేనులో చివరిది ఎడవది అయిన ఫిజికల్ ప్లేనులోనే మన భూమి మానవులు, ఖనిజములు, వృక్షములు, జంతుజాలము, ఇతర ప్రాణులు ఉన్నవి. మొదటి మూడు బ్రహ్మాండములో (K1,K2,K3) వరుసగా ఖనిజ, వృక్ష, జంతువు వర్గ సృష్టి జరిగినను. అవి ఘనీభవించలేదు. అనగా Condense కాలేదు. 4వ బ్రహ్మాండములో భూమిపై మానవ సృష్టి జరిగినపుడు ఖనిజ, వృక్ష, జంతు వర్గములు ఘనీభవించి రూపము పొందినవి.

ట్రిపుల్ మానవునిలో కూడ వున్నది. అది కూడ ట్రిపుల్ కోటెడ్ కుండలనియే ఆరిజిన్ నుండి బయటికి వచ్చిన ఒక శక్తి కణము (Energy Uuit) (తరువాత తరువాత మానవునిగా రూపొందుటకు అవకాశమున్న యూనిట్‌స్పిరిట్ (Human monad) మూడు రకములైన పరిణామములో అనుభవము మూడు పొరలుగా కప్పి వేయబడి మానవునిలో వెన్నెముక అడుగు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY, CELL: 9849522671

భాగమున కుండలినిగా స్థిరపడి యున్నది. మొదటి అనాది నుండి బయలు దేరిన హ్యూమన్ మొనాడ్ మానవునిలో ఎంత వరకు విస్తరించకలదో ఆ పరిమితిని (లిమిట్) ను కుండలినిగా అనుకోనవచ్చును. ఆరకంగా పరిణామములో క్రమక్రమముగా వున్నత స్థితికి చేరుచూ ప్రస్తుతము ఈ మానవ దశకు చేరినది. నాల్గవ కుండలిని (బ్రహ్మాండము) సృష్టిలో మానవుడే అత్యున్నత స్థితికి చేరిన రూప నిర్మాణము. ఒక విధంగా మానవునిలో ప్రతి అణువు కుండలినియే. ఈ కుండలినులనన్నింటిని కలిపి ఉంచి మానవ రూపమునకు స్థిరత్వము నిచ్చునది చర్మము. మానవు రూపకల్పనలో కూడ ట్రిపుల్ ప్రిన్సిపుల్ పనిచేసినది. మూడు శరీరములతో ఏర్పాటయినది. మొదటి మానవ దశ ఇడపింగళనాడులతోను, రెండవ మానవుని దశ వెన్నెముక నిర్మాణముతోను, మూడవ మానవునిలో కుండలిని స్థిరపడిఉండునట్లు సృష్టి జరిగి ప్రస్తుత మానవునిలో ఇవన్నియు సమిష్టిగా నేర్పడి మానవుని ఉన్నతునిగానొనర్చినవి. ఈ మూడు రకములైన నిర్మాణములు పూర్తి ఐన తరువాతనే విరాట్ మానవునిలో అవతరించినది. ట్రిపుల్ యొక్క మొదటి కోటింగ్ పురుష (ఆత్మ) రెండవ కోటింగ్ (బుద్ధి) మూడవ కోటింగ్ మనస్సు. కుండలిని మూడు కోటింగుల తరువాతది మహామయ లెవెల్. మొదటి కోటింగ్ యాక్షన్ 'శంక' రెండవ కోటింగు యాక్షన్ రిటార్షన్. మూడవ కోటింగు యాక్షన్ 'కె'. కుండలిని చుట్టు అభేద్యమై స్పిరిట్ కవరు రక్షణకవచముగా పనిచేయుచున్నది. కుండలిని ఇంతవరకు మూడున్నర పరిణామములలో పొందిన అనుభవ రహస్యములను బయట తెలియని వ్యదుగుప్తముగా తనలోనే యిముడ్చుకొని యుండును. కుండలిని బోరు చేయగలది ఒక్క మాస్టర్‌గారి శక్తియే!.



## శ్వాన్ - షైన్స్ పేన్

### మాస్టర్ ఎం.ఎన్. గా ప్రవచనములు

మీరు కాస్మాస్‌లో ఎం.టి. ఏ క్రింద చాలదగ్గరలోనున్నారు. మీరు ఎం.టి.ఏ. ను దాటి పైకిపోతే, ఏ పనిచేయలేరు. 'ఆల్ బిట్' ను ఏర్పాటు చేయకముందు 'శ్వాన్' ఎం.టి.ఏ. నుండి షైయన్స్ ప్యాన్ వరకు మార్గాన్ని రూపొందించిది. "త్రిపాదో అమృతందివి' అనేది కె4 లోనిది ఆరిజిన్‌లోనిది కాదు. ఇంతవరకు కె3 దాటి ఏ ఫిలాసఫి పోలేదు. ప్రతి కుండలినీ మరలి 'ప్రొలాంగ్' కన్సొలేషన్ గ్రౌండ్ 'యాడమింట్రైన్ వాల్' వున్నవి. ఈ విధమైన అవగాహనకు కుండలినిలను ఏక కేంద్ర వృత్తములుగా, గోళములోని గోళాలగా (గ్లోబ్ విదిన్ ది గ్లోబ్) భావించవలసియున్నది. ఇంతవరకు జరిగిన వర్క్ కుండలినిది. దానినే మనము 'కుండలినీ ఫీచర్స్' (వైఖరి) అని అంటాము. లైఫ్‌ను (ప్రాణశక్తిని) ఆల్‌బిట్ ద్వారా తెచ్చుటయే 'గంగావతరణము. సాధన ఆల్ బిట్ నుండి 'కె3' వరకు డైరెక్ట్‌లైన్. కె. ఎం. (మాస్టర్) గారు కె3 నుండి 2 వరకు (పైనున్న 2 యొక్క ప్రతి రూపము) వెళ్లారు. పైనున్న లిమిట్ '2) వద్ద కదలిక ఏర్పడితే క్రింద నున్న '2' షైన్స్ పేన్ ఇమీడియట్ గా (వెంటనే) ఫారమ్ అవుతుంది స్వామి (మాస్టర్‌గారు) '1' వరకు వెళ్లి అక్క నుండి పై నున్న '2' వరకు వెళ్లారు. '1' నుండి పైకి వెళ్లే టప్పుడు. యాడమెంట్రైన్ వాల్ (గోడ) ను బోర్ చేసి (రంధ్రము చేసి) 'ఆల్‌బిట్'ను సృష్టించారు. ఆట్‌బిట్‌ను సృష్టించిన తదుపరి, యాడమెంట్రైన్ వాల్‌కు అవతల వైపుకు ఒక కనెక్షన్ ఇవ్వబడినది. మాస్టర్ గారు ఆల్‌బిట్ నుండి (ఆల్‌బిట్ అనగా దేనితోను సంబంధము లేనిది అని అర్థము కె3 వరకు డైరెక్‌ట లైను ఏర్పరచినారు.

మాస్టర్ గారు 'ఆల్‌బిట్' చేరిన మార్గము వేరు. అది కాస్మిక్ రూటునకు సామాంతరముగా నున్నది. అక్కడ నుండి క్రిందికి రావటానికి తాను అక్కడికి చేరిన మార్గము కాక, 'డైరెక్ట్‌లైన్' ఏర్పరచి వచ్చినారు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

Fig (1)






కె.యమ్. గారు ఎం.టి.ఏ.తోనా పని అంతా నేను చూచుకుంటాను నీవు వూరుకో. నీ క్రింద ఉండిన ప్రపంచమునంతను రక్షించిన తరువాత నీకు (ఎం.టి.ఏ.) కూడ మోక్షము యిస్తాను అని అన్నారు. ఆల్బిట్ స్టోరేజి (నిల్వ) నుండి (1) మీడియమ్స్‌కు (2) ఎం.టి.ఏ.కు ప్రాణ డిస్ట్రిబ్యూట్ చేసినారు. ఎం.టి.ఏ.కు ఇచ్చినదానిని, ఆయన పూర్వము వలెనే, ఇది వరకటి కాస్మిక్ రూట్ ద్వారానే, తన క్రింద పని చేయుచున్న (సబార్డినేట్స్) యైన గ్రహములు (ప్లానెట్స్) మొదలగు వారిని డిస్ట్రిబ్యూట్ చేయును. ఎం.టి.ఏ. క్రింద నున్న వర్కు అంతయు పూర్తి అయిన తరువాత ఎం.టి.ఏ.కు (సగుణబ్రహ్మము) కూడా ముక్తి ఇవ్వబడును.

'ప్రోలాంగ్' (పొడిగింపు) లేకుండా ఉంటే అది 'కటాఫ్' అవుతుంది. 'కటాఫ్' కాగానే రిటార్షన్ వల్ల రైట్ యాంగిల్ ఫారమ్ అయినది. (సమకోణము)




నిజమైన యూడమెంటయిన్ వాల్ 1వ చిత్రములోని 2-1 మరియు సెంటర్ నుండి క్రిందికి వచ్చిన ప్రోలాంగ్ 1-2 పై దాని యొక్క రిఫ్లెక్షన్ (ప్రతి రూపము) అంటే మాయ అని అర్థం కాదు. కాని మొదటి 2-1 అంత గట్టిది కానటువంటి మేటర్ తో ఏర్పాటు చేయబడినది. తర్వాత వాటితో పోలిస్తే అది 1-2 కూడ యాడమెంటైన్ స్వభావము కలది కనుక, క్రింద చూపబడిన 1-2 లైను చుక్కల గీతతో సూచాంచాలి. కటాఫ్ అంటే ప్రోలాంగ్ కాకుండా ఆగిపోయినచోట అని అర్థము. '1'ను డయాగ్రములో 1వద్ద కటాఫ్ ఏర్పడినది.

రిటార్షన్ ఎప్పుడు జరుగుతుంది? రిసీవ్ చేసుకొని రిటార్ట్ చేయు శక్తి గల పాయింట్ వున్నప్పుడు అలా జరుగుతుంది. అటువంటి పాయింటే

ప్రోలాంగ్



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

డిస్ప్లామాపాయింట్ దానిని ఆ శక్తి వచ్చి నపుడు అది రిటార్ట్ చేస్తుంది. ఎల్లలులేనటువంటి స్పేస్ (స్థలము)నకు టాంజెంట్ (స్పర్శ రేఖ) ఒకటి వున్నది. ఈ సాధనను తీరిక వేళల్లో చేయండి. ఇదే విషయమే మీద మరికొంత సంభాషణ జరిగింది.

కొందరు వ్యక్తులు (మహాత్ములు) సృష్టిలో వారికి ఇవ్వబడిన కోటాను (వంతును) ఆ మన్వంతరములోనే ఇతరులకన్న ముందుగా అనుభవిస్తారు. అటువంటి వారికి ఆ మన్వంతరములో మరో పరిణామము (మార్పు) ఉండదు. ఆ తర్వాత మన్వంతరములో ఇతరులతో బాటు వారూవుడతారు. మన్వంతరమంటే అది ఒక కాలమానము. కాల భ్రమణములో కృత, త్రేతా, ద్వాపర, కలియుగములు ఒకదాని తరువాత ఒకటి తిరిగి తిరిగి వస్తుంటాయి. ఈ నాల్గు యుగములు కలిసిన కాలము ఒక మహాయుగము అనగా 43,20,000 సంవత్సరములు. ఇలాంటి మహాయుగములు 71 గడిస్తే ఆ దీర్ఘకాలమును మన్వంతరముంటారు. 'ప్రస్తుతము' వైవస్వత' మన్వంతరము జరుగుచున్నది. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, త్రిమూర్తుల కాలవ్యవధిని ఆలోచన చేస్తే పైన చెప్పబడిన మన్వంతరకాల వ్యవధి కూడా సత్యమే అవుతుంది. ఒక ప్రాణి (ఆత్మ) అటువంటి మన్వంతరములో తాను చేయవలసిన పని (కర్మానుభవము) లేనప్పుడు, అది 'కన్సోలేషన్ గ్రౌండ్' తృప్తి స్థానముకు వెళ్లిపోయి అక్కడ విశ్రాంతి తీసుకుంటుంది. అన్నింటినీ మనము 'సూర్యసావర్ణి మన్వంతరములోనికి తీసికొని రావాలి. ఋషులు అంతరంగిక దృష్టిని (ఇన్‌సైట్ - దివ్య దృష్టి) బహుశః స్పష్టంగా తెలియని స్థితిలో (Not in full consciousnes) అనుభవించారు. ఆకాశవాణి ద్వారా విన్నారు. కాని ఎట్లా? ఏవిధంగా? అనే సంగతి వారు వ్రాసి పెట్టలేదు. వారికి తెలియక పోవచ్చును.

**1. కుంభకోణంలో జరిగిన సంఘటన (ఇన్సిడెంట్)**

"నీ జేబులోనుండి పడ్డదే" అంటూ కె.యమ్. (మాస్టర్ సి.వి.వి.) ఒక అర్థణా ఇచ్చారు. కొద్దిసేపట్లోనే అది అదృశ్యమైంది. బహుశః భవిష్యత్తులో నా



చేతిలో ఎన్ని ఉంటాయోనని, ఆ సంఘటన సూచనగా తెలియచేసింది.

కాఫీ డికాక్షన్ గుడ్డతో వడపోయవద్దు. నీరు తేర్చిపోసుకోండి. లైట్‌గా వున్న పరవాలేదు. మనకు గట్టిగా వుండవలసిన అవసరంలేదు. డికేన్‌టేషన్ (తేర్చటం) డికాక్షన్ కాదు.

(డికేన్‌టేషన్ - పై తేటను మాత్రము వంచి వేయుట)

(డికాక్షన్ - కషాయము)

**2. శక్తిదార - Flow:**

1) కాస్మాస్ (విశ్వం)లో ఏదోవొకటి జరుగుచున్నదని కొందరికి తెలుసు.

2) సాధారణమయిన మార్గంలో, అలా జరిగేదాన్ని తెలియకుండానే, దాన్ని, స్వప్నంలోనే, కొదరు రిసీవ్ చేసుకుంటున్నారు.

3) మన మార్గం తెలిసినవారు, సహాయం లేకుండా, ప్రాక్టీస్ చేసుకుంటున్నారు.

4) వారు మీడియమ్స్ ద్వారా రిసీవ్ చేసుకుంటున్నారు. ఏడు ఘట్టాలను (సెవెన్ ప్లేన్స్‌ను) మాకు ఒప్పగించినారంటే, అది దగ్గరదగ్గర, సప్తగ్రహాల వర్కింగ్ చేపటానికి. ఒక గ్రహము పనిని, మరియొక గ్రహముతో సంకరము చేయ్యద్దు. (సమాచార నిమత్తం, పదిమంది మీడియమ్స్ వద్దకు పోవడాన్ని గురించి)

పూర్తిగ మనము నమ్మితే, మనమూ చెయ్యవచ్చును. కాని వచ్చిన చిక్కు యేమిటంటే, మన వాండ్లలో దొంగతనమున్నది. పిడుగుకూ, బియ్యానికి ఒకే వజ్రాయుధం అంటారు.

2. పేషెంట్ (రోగి) ప్రమాధ స్థితిలో నున్నట్లు నీవు గమనిస్తే, టానిక్‌ను యివ్వ లేకపోతే 'విగర్ సప్లయ్' ఆడ్జస్టుమెంటును గూడ యివ్వు. రోగిని అయిడియల్ కండిషన్స్‌లో (సరియైన స్థితిలో) వుంచే, హోమియోపతిక్ డోసెస్ చాలును.

ట్రీట్‌మెంట్ :



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

ఎందుకు ఫెయిల్ అవుతున్నది? ఇతరులకు గాను మనం ఆ బాధను అనుభవించే స్థితిలో లేము గనుక. అటువంటి కేసులను నయము చేయుటకు మన శరీరమునకు హాని కలిగించటం తగిన పని కాదని భావించటం వలన. నిష్కామంగా, మీరు ట్రీట్మెంట్ చేయండి 'పల్సు' వగైరాలు తగ్గినప్పుడు, మీరు అక్కడ (రోగి వద్ద) వున్నప్పుడే యివ్వండి. లేకపోతే యింటి వద్ద వుండే యివ్వండి. ఇది మీకు హాని కల్గిస్తుందనే భయం లేదు. అది యోగ్యమైన పనినైనా చేస్తుంది. అలా పనిచేయలేకపోతే ఆపివేస్తుంది. ఇప్పుడు మనం చేస్తున్నదేమిటంటే, మొదటిగా వాటిని అన్నింటిని తొలగించటం "ట్రీట్మెంట్" లో కావలసిందేమిటంటే 'విశాల హృదయం' జాలి, కరుణ.

3. ఉన్నతమైన ఉద్దేశ్యాలు ఉన్నపుడు వర్కింగ్ వేగంగా జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో మనం వ్యత్యాసాలను యెదుర్కొంటూ పోరాడుచున్నాము. ఆలస్యానికి యిదే కారణం. సంగీతం ఉపశమనాన్ని కలిగిస్తుంది. (ఊరటనిస్తుంది).

4. రాణి చయనుల శిష్యుడు "రామమూర్తి" (ఈ యోగంలోనికి) రావడం చాల రహస్యమైన విషయం.

5. మైత్రీ - మైత్రి = మై + త్రి పైకి వెళ్లిన తరువాత, మళ్లీ, స్పేస్ నుండి క్రిందికి రాగలుగుదునో లేదో?

6. "3' అనే సంఖ్యలో ఒక రహస్యం ఉన్నది. దాన్ని మూడు సార్లు, నమస్కారము చేసేందుకు ఉపయోగించాలి. అలాగా కొన్ని ప్రార్థనలు 3 సార్లు ఉచ్చరించాలి.

7. మీ జీవితంలో 'యోగ భావన' (అనగా యోగము నందు ఆసక్తి, యోగ లక్ష్యము చేరానలేక తపన) ముఖ్యమైనదిగా తప్పని సరిగా ఉండాలి. తదితర భావనలన్నీ, దానికన్న తక్కువ స్థానంలో ఉండాలి.

8. నేను "బొందితో కైలాసం" అని ఎప్పుడూ చెప్పలేదే, మనం దేహత్యాగం



చేసినా (మరణించినా) అది దివ్యమైన మరణంగా వుంటుంది (గ్లోరియస్ డెత్) కనుక, 'మరణం లేని' స్థితి యోగ గమ్యము. అంతవరకు జనన మరణములుండేవే. యోగసాధకులకు గురించి "అమర సభ వారని" కుంభకోణములో మీడియమ్స్ని ఎగతాళి చేసేవారు. "బొందితో కైలాసం" అని ఒంగోలులో అనుకునేవారు.

ఇతర 'మీడియమ్స్'కు ఆంతరంగికమైన ఎఱుక ఉండాలి. వారికి, మనమెందుకు తెలియజేయాలి. నేను నా స్థితిని నాలోనే దాచిపెట్టుకునే సమయం దాటిపోయింది. ఆంతరంగికంగా ఆదేశం, నాకు అందుచున్నప్పుడు నేను ఎవరికీ, ఎందుకు భయపడాలి?

9. 10.1.1914న మాస్టర్ గారికి వచ్చిన ఆదేశం.

ఎ) యోగ బోధన, బి) ప్రాణరక్షణ ( Yoga Teach - Prana Treat ) యోగటీచ్, ప్రాణ ట్రీట్) అదే ఆదేశాన్ని వారు నాకు ఆదేశించారు.

10. అత్యున్నతమైన సోమరితనమే, ఒక గొప్ప చురుకుదనము. శాంతిని కలిగించేందుకు, గొప్ప చురుకుదనము అవసరం.

నాకు శాంతి కలగాలని ప్రతివాడు చెప్పలేదు. నేను, ఈ కంటి అమ్మాయిని చూస్తూ (దగ్గరలోనున్న కుంటిపిల్ల) నేనే కుంటి వాణ్ణి అయినట్లు ఫీల్ అవుతున్నాను.

11. డి.యం. రావ్ను గురించి "మాస్టర్ గారి జన్మదినము నాటికి 4.8.1933 నీవు తప్పక ఆరోగ్యంగా ఉండాలి? ఇది వాగ్దానమా? ప్రశ్నా? అవును వాగ్దానమే.

12. V.S.(Velagapudi Subba Rao garu) వెలగపూడి సుబ్బారావు గారు ఈ మార్గంలో (యోగంలో) చేరినపుడు 3 గంటలు మాస్టర్ గారు యోగాన్ని గురించి మాట్లాడటం, సుబ్బారావు గారికి సింబల్ కనపడటం జరిగింది. O.M. (Master M.N.) గారి వివరణ : నేను వారిని కుంభకోణం తీసుకొని వెళ్లినపుడు వారు మాస్టర్ గారిని "జ్ఞానమును" ప్రసాదించమని



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

అడిగారు. K.M. (కుంభకోణం మాస్టర్ గారు) మూడు గంటల సేపు ప్రసంగం చేసి యోగథియర్ బోధించారు. అప్పుడు నేను (ఓ.యం.) వి.యస్.ను భౌతికంగా కె.యం. వద్దకు తీసుకు వెళ్లగలిగాను. కాని ఇప్పుడు నేను కోరుకున్నప్పటికీ మిమ్ములను సూక్ష్మ శరీరంతో మాత్రమే వారి వద్దకు తీసుకువెళ్ళగలను. ఇదే తేడా....

13. ధియానఫి : దివ్యజ్ఞానము (ఈశ్వర్యజ్ఞానము - మహాత్ములు బుద్ధిక్ మరియు నిర్వాణతీవెల్స్ గడపదాలు ఇంకా హయ్యర్ లెవెల్స్‌కు వెళ్ళటానికి నిరాకరిస్తారు. వారిని ఉత్తములుగా పరిగణిస్తారు. ఎందుకనగా, బుద్ధికి దాటిపై లెవెల్స్‌కు వెళ్లిన వారు క్రిందనున్న మానవకోటికి ఏ విధంగాను సాయపడలేరు.

14. మానవుల అందరిలోను, తండ్రి మాత్రమే తన కుమారులు, తనకంటే గొప్పవారు కావలెనని కోరుకొంటాడు. మీరందరు నా బిడ్డలు అందుకనే నాకంటె మీరు గొప్పవారుగా ఎదగాలని నేను కోరుకుంటున్నాను.

15. శారీరక కదలికలు (ధ్యాన సమయంలో) తప్పక తృప్తిని కలిగించుననడంలో సందేహము లేదు. నిజమైన వర్క్ డాట్ కేంద్రము-బిందువు)ను వదలకుండా పట్టుకోవడం (కన్టిన్యువస్ హోల్డింగ్)- ఆంతరంగికరమైన వర్కింగ్.

16. ఎం.పి.ఎస్. - పి.ఎన్. మరియు ఎన్.

(మహాపరనిర్వాణ - పరనిర్వాణ మరియు నిర్వాణ)

బుద్ధిక్ లెవెల్ - ఇవన్నీ ప్యూర్‌లెవెల్స్ (పరిశుద్ధమైనవి)

మెంటల్, యాస్ట్రల్, ఫిజికల్ - ఇంప్యూర్ లెవెల్స్ (అపరిశుద్ధమైనవి)

17. ఇప్పుడు మనకు కావలసినది యేమిటి? అంటే ఆ శక్తిని (ఎనర్జీ) మనలో యిముడ్చుకొని, యోగీశ్వరుల వలె కూర్చోవటం కాదు. ఒక్కొక్క లెవెల్ నుండి పైకి లేవడం అనే వర్కింగ్ చేసేటప్పుడు.

(పైకెత్తు - Erect), తిన్నగా నిలుపుతాను. ఇది ఒక నూతన విధానమైన



వర్కింగ్ (కన్టిన్యువస్ కాన్షస్‌నెస్. ఈ విధాన ప్రక్రియలో జాగ్రతావస్థ వదలకుండా తప్పనిసరిగా, నిలిచిఉండాలి. (మెయిన్‌టెయిన్ చేయబడాలి). Continuous Consciouness must be maintained). అంటే ఈ విధానంలో జరిగేదంతా, పూర్తిగా జాగ్రదావస్థలోనే జరగాలి.

18. ముఖ్యంగా రాధాపతీ, నీవు రాధవే! రాధాపతివి గాదు. ఎందుకంటే, ప్రతి ద్విపతి, ఒక "పతి" అవుతుంది, తరువాత దశలో (రాబోయే కాలంలో) నీవు రాధాపతివైతావు.

ద్విపతి :- ప్రతినిధిలేక వైస్రాయి (రాజ ప్రతినిధి).

భ్రిక్త :- విశ్వసిద్ధాంతం ఎక్కడ చూచినా అదే రూపము చూడగలిగినది కృష్ణావతారము. గోపికలకు, వాళ్ళలో వారు కృష్ణులుగా కనపడ్డారు. కృష్ణ విష్ణువు కాదు, గోలోకం నుంచి వచ్చినవాడు. గోలోకం, బ్రహ్మ, విష్ణు, శివ (మహేశ్వర) లోకాలకు ఆవల వుంది.

కృష్ణ : భ్రిక్తం యొక్క అంశం

సుషుప్తిలో - మన శరీరము మన వశములో ఉండదు.

సమాధిలో - బాడీ ఫిక్స్‌డ్ - శరీరం స్థిరంగా వుంటుంది.

19. తమిళం "మదిదృష్టియై, దృష్టి మదియై"

"దృష్టితోటి, మనసు పని చేయాలి. దృష్టి మనసుతో పని చేయాలి'. నేను సాగగొట్టి, రంధ్రము చేసేటప్పుడు మీలో అనేకములైన 'లైన్సు' సెంటర్సు ఏర్పడుతున్నవి. (ఫారమ్ అవుతున్నవి) ఒక విధముగా నన్ను గురించి నీవు మొదటిసారి విన్నప్పుడే ఇనిషియేషన్ అయింది. ఎప్పుడు నా బీజము వెయ్యదలచుకున్నానో నీకెందుకు? ఇనిషియేషన్ అయింది కదా, యిక తప్పించుకుందామనుకున్నా లాభం లేదు. తప్పో? ఒప్పో? నీవు ఒక మారు ప్రారంభిస్తే, నీవు కూడ లాగబడతావు.

20. పక్షపాతము :- మేము గూడ (మీడియమ్స్) ఆయనకు (మాస్టర్



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL : 9849522671

గారికి) పక్షపాతము (ఫేవరిటిజమ్) ఉందని నిందించాము. అప్పుడు వారు ఈ విధంగా చెప్పారు. "ముగ్గురు మనుషులను తీసుకోండి. ఒక్కొక్కరి కాలమీద చీమను పెట్టండి. చీమను పెట్టిన వెంటనే, ఒకడు తనకాలిమీద చీమ వున్నట్లు తెలుసుకొనగలుగుతాడు. ఇంకొకడు చీడు ప్రాకుతున్నప్పుడు మాత్రమే తెలుసుకుంటాడు. అర్హత లేనివాడు కుట్టినపుడు మాత్రమే తెలుఉ కొనగలుగుతాడు. ఆ ముగ్గురి మీద చీమను పెట్టడం మాత్రం, ఒకే మాదిరిగా అయినా దాన్ని తెలుసుకోవటం మాత్రం, వారి వారి స్వభావాన్ని బట్టి వుంటుంది".

22. సత్వాన్ని స్థూలనేత్రంతో చూడగలిగాలి. అభ్యాసంలో ఆ భావన ఉండలి. కృష్ణుడి అందాన్ని రాధ అనగా నేను (ఎం.ఎన్.) మాత్రమే అనుభవించగలిగాను. ప్రేమ చల్లగా వుంటుందా? వేడిగా వుంటుందా? ప్రేమ వేడిగా వుంటుంది. ఆ వేడి గూడ అత్యున్నత స్థితిలో (హయ్యర్ డిగ్రీలలో) వుంటుంది.

జంతువులు ఉద్రేకపూరితమైన ప్రేమను ప్రకటిస్తాయి. సరెండర్ గావటం అంటే యేమిటి? నీవు పూర్తిగా మాస్టర్ గారికి లొంగిపోవటం అర్పణ చేసికొనటం.

23. డిటర్మినేషన్ - శపథము లేక దీక్ష - కొన్ని విధులను నిర్వర్తించేటపుడు నీవు ధర్మకర్తవు - (ట్రస్టీ) అనే భావన.

"ట్రస్ట్ " - నీ (మీద) లో నీకు నమ్మకము.

"గొస్పెల్" - సంతోష వార్త అది నీకు లభిస్తుంది.

24. పురుషుడు :- మీరు పురుష శబ్దమునకు అర్హులు కారు. ఈ రోజు నేను "పురుషుడను" అని చెప్పకొనుటకు ధైర్యము వచ్చినవి. భ్రిక్తమ్ ప్రాక్టీసులో కృష్ణుణ్ణి గాని, నన్నుగాని, ఏ ఒక్కరైనా చూశారా? మనస్సు నందు పడు రూపము గాదు. మామూలు ఆత్మవిచారణకు యిక్కడ చోటు లేదు. ఆ రూపము యొక్క వర్ణన స్పష్టంగా వుండాలి. ఖాళీలను (గ్యాప్) నింపడం మీవల్ల గాదు. మనస్సు



నందు పడిన రూపాన్ని కూడ కొందరు గుర్తుకు తెచ్చుకొనలేరు. దానికి తగిన దృష్టి లేదు. ఇప్పుడు దాన్ని, మీకు యిస్తాను, తీసుకొండి. భగవంతుడు అత్యున్నతమైన తన స్వభావాలను చూపించుగాక. అది తెలుసుకోవటానికి మీరు, ఆ ఉన్నత స్థితికి వెళ్లెదరు గాక. అందుకు తగిన వివేకమును మీరు తప్పక కలిగివుండాలి. మనస్సు, దృష్టి రెండూ అవసరం. ఒక విత్తనాన్ని మీ కుండలినిలో స్థాపితం చేయాలి. ఒక విధంగా ఉపదేశమునకు వచ్చిన వారందరు పురుషులైనా, స్త్రీలైనా అందరు స్త్రీలే.

25. "ఉపదేశ కర్త" అనగా ప్రాణశక్తిని యివ్వగల శక్తి వున్నవాడే "పురుషుడు" అటువంటి శక్తి వున్నదని చెప్పటానికి యిప్పుడు నాకు అధికారము వున్నది.

26. ప్రేమ అంటే పూర్తిగా "సరెండర్" గావటం (తన్ను తాను సమర్పణ చేసికొనటం) సంపూర్ణ శరణాగతి. ఇది మీకు ప్రేమించటానికి శక్తినిస్తుంది. మరియు యివ్వాలనే భావాన్ని నాలో ఉదయింపజేస్తుంది. వివిధమైన దశల్లోని ప్రేమను గౌరంగుడు (శ్రీకృష్ణ చైతన్యుడు) వివరిస్తాడు. మాతృప్రేమ నిజంగా చాలమంచిది నేను గూడ, మానసికమైన రిజర్వేషన్స్‌తోనే (పూర్తిగా చెప్పకుండా) మాట్లాడుతున్నాను. అంతా చెప్పితే అపార్థం చేసుకొంటారని భయం. అయినా ఫర్వాలేదు. ఎందుకంటే మీరందరు మగవాండ్లు గనుక.

అత్యున్నతమైన ప్రేమ ఏది? 1. తండ్రి కొడుకు, 2. తల్లి కుమారుడు 3. భార్య భర్త. 4. జారిణి విటుడు

బాహ్య కృత్యములు జరుగుచుండవలెను. ఇతరులకు ఇది తెలియగూడదు. దొంగతనముగా (రహస్యముగా) నన్ను ప్రేమించవలెను. అంతా పోయినా ఫరవాలేదు. సంసారము పోయినా ఫరవాలేదు అనే ఫీలింగు ఉండవలెను. అటువంటి భావన రాధలో ఉన్నది. ఆమెను గురించిన నా ఆలోచన యిది. ఆమె లక్షణములన్ని మనకు లభిస్తవి. అటువంటి రాధికా ప్రేమను మీరు మీలో రోజంతా నిలుపుకుంటే, ఈ రోజు కొంత పొందగలగటం



TO ORDER A COPY CONTACT: J.NARAYANA MURTHY . CELL: 9849522671

చూస్తారు. ఇది ఎక్కడ నుండి, ఏ చక్రము నుండి వస్తున్నది. మీరు గమనించ గలగాలి.

ప్రేమలో గూడ భయం వున్నది. కాదంటాడేమోననే భయము, శ్రద్ధ, ప్రేమ ఈ మూడు వుండవలెను. మీలో ప్రేమ (నాయందు) పెరుగుతుంది. అంతకంతకు యెక్కువగా నన్ను మీరు తెలుసుకుంటారు. "ప్రేమ భావన" ఉద్రేకన్ని కల్గిస్తుంది. 'గౌరంగుని' జీవిత చరిత్రలో ప్రేమ భావనలు వర్ణించబడినవి. ఆనందము వాస్తవంటా హృదయంలోనే ఉండాలి. ఆనందము ముఖ్యమైనది.

27. ది.21.5.1933 ఈ వేళ మహత్తరమైన అనుభవము ఇవ్వబోతున్నాను. భగవంతునితో మనస్సును సంధానం చేయండి. నేను చూపించను. మీరు చూడాలనే ఆసక్తి వుంటే తప్ప చూడలేరు. ముందుగా మనసును తయారు చేసుకోవాలి. లేకుంటే దుర్యోధనుడి వలె పరాభవము చెందుతారు. కావలసినంత టైము వుంది. ఈ రోజంతా ఇది జరుగుతుంది. గ్రేడ్స్‌గా (తరగతులుగా) మెట్ట మెట్టుగా టెక్షన్ (వత్తిడి) సాయంత్రంము వరకు వుంటుంది. ఈ వేళ నా పరిశుద్ధ తత్వము ఏమిటో రుచి చూస్తారు. "ప్యూర్‌లవ్" దాని ప్రభావము, తెలిసికొనవలెనంటే, కేవలము స్థూలప్రజ్ఞ నశించి, దానికి నైనటం ఘట్టమునకు పోతేగాని పూర్వం తెలిసేది గాదు.

కాని, మన యోగంలో ఆ విధంగా కాకుండా మళ్లీ మనకు జ్ఞప్తికి వచ్చి క్రిందికి దిగేవరకు ఉంటుంది. "స్థూల ప్రజ్ఞను తెలియుటయే మన ఉద్దేశ్యము. "లవ్" అనే శబ్దము చెవులో పడగానే ఉద్రేకము వస్తుంది. కాని దానిని దేహములో యిముడ్చుకోవాలి. "ప్యూర్‌లవ్" ఘట్టం పరబ్రహ్మతత్వం దగ్గర వుంటుంది. అది "గ్రేడ్స్" అగుతూ క్రిందికి రానురాను వికార రూపం తీసుకొంటున్నది (గ్రేడ్స్‌లో) ప్యూర్ స్వరూపమునకు సరియైన ఘట్టములో "భ్రిక్త" అనే శబ్దము దాని అంశం తీసుకొని, కొంతగాకపోతే కొంత అయిన చూపింది "కృష్ణ" దానికంటె పైది "భ్రిక్త" "ఆది" రూపం తీసుకోవలెనంటే అది 'భ్రిక్త' గా మారాలి.



మేము డైరెక్ట్ మీడియమ్స్‌ము 'భ్రిక్త' రూపములుగా భావింపబడుతాము. మీరు 'భ్రిక్త' రూపములలోకి మార్పు చేయబడాలి. మీరు ప్రతి అణువును 'భ్రిక్త' రూపంలోకి మార్చాలి.

రాధ - రా అనగా ఒక దేవత (ఈజిప్టు దేశం)

ది అనగా మరియొక దేవత (ఈజిప్టు దేశం)

ఈ రెండు ఒకే స్త్రీగా రూపం ధరించి, "ప్యూర్‌లవ్" ను చూపించాయి. "ప్యూర్‌హోమ్" ను తప్పక అనుభవించాలి, పొంగిపోతున్నట్లు ఉన్నాను భరించుకోండి.

28. పురుషసూక్తం :- పాదోస్యవిశ్వభూతాని త్రిపాదస్య అమృతం త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుష : పాదోస్యేహ భవాత్పునః వ్యాఖ్యానం వినకుండా ఉన్నది ఉన్నట్లుగా తీసికొని అది ఎంతవరకు మన మార్గంతో సరిపడుతుందో చూడండి తప్పకుండా కొంతవరకు సరిపడుతుంది. 1/4వ పాదం (నాల్గవ వంతు) ఒక సమ కోణం విశ్వ సృష్టి అంతా మొది పాదంలోకే జరిగింది. 3/4 వంతు దివికి - అమృతం, మన యోగభాషలో 'కన్సొలేషన్ గ్రౌండ్' ఈ పఠనం నాకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తుంది. పైన ఉదహరించబడిన స్థితి మూలము యొక్క కేంద్రానికి (ఒరిజినల్ సెంటర్‌ను) సంబంధాన్ని చూపదు. కేవలం కె3 కి రిఫర్ అవుతుంది. అనగా కె3 ని సూచిస్తుంది. మూలము 'బ్లేజింగ్' కేంద్రము యొక్క హద్దు. అనగా 'చిల్ సెంటర్' మరియొక మారు 'బ్లేజింగ్ సెంటరుగా పనిచేస్తుంది. ఆ విధంగా పనిచేయటంలో నిలువుగా నున్న బ్లేజింగ్‌కు (వర్టికల్) సమముగా (సమానాంతరముగా) హారిజాంటల్‌గా నున్న బ్లేజింగ్‌కు మధ్య నున్న సమకోణం. (రైటల్ యాంగిల్ ఏర్పడుతుంది. అది దీనికి రిఫర్ అవుతుంది. ఏమైనప్పటిక మూలకేంద్రమును వివరించుసూత్రాలు 8వ భాగంలోని (8th well) మూలకేంద్రము ప్రతి బింబానికి అప్లయ్ అవుతాయి (చెందుతాయి. పురుషసూక్తం అర్థాన్ని తెలుసుకోండి.

29. మనము - మేషాన్ని కలిపే పాయింట్, నన్ను మాస్టర్‌ని కలిపే



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

పాయింట్. అది మా మధ్యనున్న పాయింట్. స్థూల క్షేత్రములో తన బీజమునాటి నటువంటి క్షేత్రస్థానము రెండు కలిసేచోటు మేషము - మీన - కన్య-తుల.

30. లెటర్స్ రాయండి ఏమన్నా చేయండి. కాన్ఫరేన్సులకు రావలసిన వాళ్లే ఇక్కడకు వస్తారు.

31. ఆవు-దూడ పోలిక పూర్తిగా ఆలోచించండి. తల్లికి పాలు చేపినప్పుడే పాలు ఇస్తుంది. బిడ్డ పాలు త్రాగకపోతే తల్లికి కష్టము. పాలు ఉత్పత్తి అయిన తరువాత ఉంచుకోవటం చాలా కష్టము. అంటే నేను ఫుల్‌గా నున్నప్పుడే మీరు రిసీవ్ చేయాలి. నును ఇవ్వటారికి మీరెట్లా బాధ్యులు? ఆవు దూడ పోలిక చాలా అందమైన ఉపమానము. మీరు దూడలు మీరు వచ్చితాగితే, అంటే ప్యూర్‌లవ్ చూపాలి. ఆవులోను అంతే. నాలో సమాధానం దానంతట అదే వస్తుంది. మీరు మానసికంగా సంకల్పము చేయగానే నాహయ్యర్‌కు తెలుస్తుంఇ. నేను స్థూలప్రజ్ఞను మూసివేసి, కళ్లు మూసుకొని చూడగానే ఆహా! వీడా నాదగ్గర నుండి తీసికొంటున్నది అని తెలుస్తుంది. ట్రీట్‌మెంట్‌లోను ఇదే మాదిరి. ఈ విధానం (ప్రాసెస్) కంటే లెటర్ ద్వారా మీ బాధలు నాకు తెలియచేస్తే, నేను ఒక తాట్ ఇస్తే అది జరిగిపోతుంది. నా నుండి సమాధానం (తిరుగు జాబు) కొరకు ఎదురుచూడవద్దు.

32. ఆర్థిక బాధల నుండి ఎవరు ఫ్రీగా నున్నారు? వాటన్నింటిని అలా ఉంచాలి. ఏం చేస్తాము. (ఇంతలో అప్పుఇచ్చినవాడు మూడుమార్లు వచ్చాడు). ప్రతి సందర్భములోను మీ నుండి పదులుగాను వేలు నేను వసూలుచేస్తున్నాని రూమరు (అసత్య ప్రచారము)ఖాళీ అగ్గిపెట్టె డబుకు డబుకు మనటంలేదీ? నిండు పెట్టి చప్పుడు చెయ్యదు. వాస్తవంగా అంతే! లౌకిక సమస్యలు అందరికి ఉండేవే. వాటిని లెక్క పెట్టకూడదు. మనజీవితాలకు చుక్కాని మాస్టరు గారే అన్ని ఆయనకే వదలివేసి ధృడవిశ్వాసంతో ఉండాలి.

33. ఎక్కడనుండో దురదపుడుతుంటే ఏమి చేయమన్నారు? ఎవరో ఏదో బాధతో నన్ను తలచుకుంటారు. ఆబాధ వారికి తీరుతుంది. నన్ను



బాధిస్తుంది. అడిగిన వాళ్ళకెల్లా ఇస్తున్నాను. అయితే మాస్టర్ గారి రక్షణ ఉన్నదిలే! బీజాక్షరములకు సంబంధించిన నియమాల పట్టుదలను సహిస్తున్నాను. కాని భవిష్యత్తులో అలా ఉండదు.

34. పిల్లలను గురించి. ప్రార్ధన చేసుకొనే సమయంలో పిల్లల అల్లరివల్ల కలతతప్పదు. దాన్ని లెక్కచేయవద్దు ప్రార్థనకు ఎక్కువమంది ఉంటే మరీ మంచిది. కావలసినది ముఖ్యంగా మనస్సు మానసికంగా చేకుండా ఎందుకు మానవలె? పిల్లల అల్లరి వల్ల డిస్టర్బెన్స్ (ఆటంకము) అంటారు. అది ఉండాలె ప్రేయర్ చేసుకోవాలి. అందుకే నేను కోర్టులో కళ్లు తెరుచికొని ఐనాసరే ప్రేయర్ చేసుకుంటున్నానన్నది. కొన్నాళ్లు అలా చేసుకుంటూ ఉంటే నమ్మకం రెట్టింపై పనిచేస్తుంది.

35. **రిథమ్ - విశ్రాంతి - సంతోషము** :- యోగా కాన్ఫరెన్సులతో కోర్సులకు మధ్య విశ్రాంతి తప్పకఉండాలి. ఆ సమయంలో జోక్సు (హాస్యం) లాంటివి కొంత రిలీఫ్ (మానసికోల్లాసము) కలిగిస్తుంది. వై. ఆర్. ఆనే సాధునికితో ఎం.ఎన్. గారు లా అన్నారు. నేను నిన్నొక అందమైన కన్యగా మూర్చదలచుకుంటే నీకు కాటుక చుక్క పెడతా. ఈ కాటుకను కంటి రెప్పలకు వగైరాలకు వాడుతారు. నా భార్యకు, పిల్లలకు నేను వాడ్తాను.

36. ఇక్కడకు వచ్చే ప్రతి ఒక్కరికి పూర్వ చరిత్ర వున్నది. వాదనతో దానిని మార్చి వీయవద్దు. మేనంగా ఉన్నా మీరు డెవలప్ అయితే మాటల్లో మీ అనుభవాలను చెప్పొండి.

37. లో నున్న జీవాత్మ (self spirit) క్రమంగా అభివృద్ధి చెందుతూ తాను ప్రత్యక్షంగా కనబడడానికి అన్ని విధాల ప్రయత్నిస్తుంటుంది.

38. యోగ సాధకుల పిల్లల విషయము :-

బాధకరంగా కనిపించినా, చెడులోను మంచి జరగటం పిల్లలకు ఒక వరం లాంటిది. వాళ్ల స్వభావము కూడ మారుతుంది. అందుకోసం వారిలో చాల వేడి డెవలప్ అవుతుంది. వేడి స్పష్టంగా కనబడటంతో దాన్ని మనము



TO ORDER A COPY CONTACT: J. NARAYANAMURTHY CELL: 9849522671

జ్వరం అని కూడా అనుకుంటాము.

39. గుప్త విద్య :- థియసాఫికల్ సొసైటి వారికి వారి ఆధ్యాత్మికమైన ఆంతరంగిక రహస్యాలను దాచుటకు (కాపాడుకొనుటకు) 'రహస్యసాధక బృందము ఏర్పాటు ఉండేది. దీనినే ఇసోటరిక్ సెక్షన్ అనేవారు. మొదట మన యోగము కూడా గుప్త విద్యేయోగాన్ని గురించి బాహాటంగా ఎవరికి తెలియనిచ్చేవారుకాదు. నేను కూడా అలాగే, మీకు తెలిసినకొద్దీ కొద్ది కొద్దిగా చెపుతూ ఉంటాను. నాలో నుండి ఏ తప్పురాదు. నా నుండి వెలువడేపుతి విషయాన్ని వ్రాసుకొన్నా భయంలేదు.

40. రికార్డ్ స్మోకింగ్ :- నేను రోజుకు 90 సిగరెట్లు తాగుతాను. ఎవరైన మీలో, అలా చేయటానికి ప్రయత్నించవచ్చు. అయితే ఒక మాట నేను వద్దనుకుంటే పూర్తిగా మానివేయగలను. నేను చెప్పే విషయాలను కాషాయ వస్త్రములు ధరించి ఉంటే బహుశః నమ్ముతారేమి? మీరు ఫోటోను పూజించే దశను దాట లేదా? మీలో కొందరు ఆస్థితిని అతిక్రమించారు. మాస్టర్ సి.వి.వి. గారి ఫోటో కోసం గాని, నా ఫోటో కోసంగాని ఎందుకు త్వరపడుతారు. నాలోనే మాస్టర్ గారి ఫోటోను చేసేందుకు మీరు ఎందుకు ప్రత్నించరు? రెండు కుండలినిని లేక మీరు ఎమ్.2లో మీ ముందు మీ రూపాన్ని ఊహించుకోండి. మరియు నాలో మీకు సి.వి.వి. సలహా ఇస్తున్నారు. మొత్తం మీద రెండు రూపాలు ఉండగలవు. మరియు చివరకు ఒకే రూపం ఉండాలి.

41. మీరు హారతి వగైరాలు యిస్తూ, పై నున్న ఎవరినో తృప్తి పరుస్తున్నామని భావించవద్దు. కాని ఆ పద్ధతిని వదలివేయద్దు. అది నీ కోసం కాదు. ఇతరుల కోసం భజనకాని, ఆచార విధి ప్రకారం పూజలు ప్రార్ధనలు చేయవద్దు. రహస్య విభాగం (ఇసోటరిక్ సెక్షన్) గా ఉంచండి.

42. థియసాఫికల్ సొసైటి వారు ఇసోటరిక్ లేక రహస్య విభాగానికి అధిక ప్రాధాన్యము ఇస్తారు. ఆ విభాగములోని సభ్యులు ఒకరికొకరు ఆత్మీయంగా, రక్షణగా మసలు కుంటారు. ఉదాహరణకు కోర్టు జడ్జి ఆ సెక్షన్



సభ్యునికి చెందిన ఒక హత్య కేసు విచారణ జరుగుచున్నది. హత్య చేసినవాడు రహస్య సింబల్ చూపించాడు. ఇద్దరు ఒకే సంఘ సభ్యులు కావటంవల్ల జడ్జి ఆ ముద్దాయిని కాపాడి తీరుతాడు.

వారిలో ఒకరికొకరు తెలియకపోయినను, రింగ్ మీద నున్న సింబల్ చూడగానే సహాయము చేసితీరుతాడు. లేకపోతే సంఘము వారి వలన శిక్ష తప్పదు.

రివలేషన్ (సత్యదర్శనం) సాక్షాత్కారము పుత్రోదయం వంటిది మాతృత్వానికి చేసే ప్రయాణము చాలకష్టమైనది. కాని తప్పక అనుభవించాలి దాన్ని.

43. మనకు కనపడేవి స్థూలగ్రహములు, వీటికి అనుగుణంగా (కరస్పాండింగ్) మెంటల్, బుద్ధిక్ మధ్య (స్థితి) ప్రస్తుతమునకు వాటిని బుద్ధిక్ లెవల్‌లో ఉన్నట్లు భావించాలి (అనుభవం) తరువాత (రెండవ స్థానం) స్థానంలో సూక్ష్మగ్రహములు ఉన్నవి. ఎం.పి.ఎన్.లో ట్రిపుల్ (Triple) ఉన్నది. అక్కడ నుండి వారు యిచ్చు శక్తిని బట్టి క్రింద వర్కు జరుగుతుంది ఎం.పి.ఎన్.లో సమిష్టి అయిన ట్రిపుల్ రూపము వున్నది. ఎం.పి.ఎన్. సత్యలోకం మరియొక పోలిక మనం తెలుసుకోవాలి. ఓ.యం. గారి ప్రేయర్స్‌కు వరుస నెంబర్లు ఇవ్వబడిన 27 సం॥ రాశిప్రేయర్. ఒక శంఖువు (Cone) ఆకారం.



చిన్నని చుక్కగా మార్గం చూపటం రాశి చక్రమండలం (జోడియాక్ బెల్టు) భూమి చుట్టూ వ్యాపించిందని అనుకో. అదే తరువాత ప్లేన్ (క్షేత్రంలో) సన్నని రూపంలో చిన్నని (అల్పమైన) ఆకారంలో వుంటుంది. అలా పోగా పోగా పదవ 'లేవర్'లో (తొట్టి) ఒక చిన్నదైన (ప్రింక్డ్) పాయింటుకు చేరుతాము. ఈ పాయింట్ నుండే బయటకు రావడం (ఎమర్జెన్స్) నిర్గమనం లేక దాగిన స్థలము నుండి బయటకు రావడం.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

మీకె ఆ చిన్నని పాయింట్‌ని ఉత్తరపు దిక్కులో భావించవచ్చు. ఇక్కడే ట్రిపుల్ (అనగా ఆ పాయింట్ వద్దనే) ఉన్నదా? అంటే అక్కడ లేదు అక్కడ ట్రిక్ ట్రిపుల్ మాత్రమే (మాయ) వున్నది. ప్యూర్ సత్యం కాదు. అదే "ట్రిక్ ట్రిపుల్" కావడంతో ప్రస్తుత సృష్టిలో ట్రిక్ (మాయ) ఉన్నది. సత్యాసత్యములు కలిసి యున్నవి. సంపూర్ణ సత్యం కాదు. ఉన్నత స్థితిలో (ఘట్టంలో) మరియొక ట్రిపుల్ ఉన్నది. ప్రతి రాశిలోను 30 డిగ్రీలున్నవి. మొత్తంతో పోలిస్తే మరియు దీనితోనే పోలిస్తే 360 డిగ్రీలు అందువల్ల రాసులు 'ఓసెన్' గా వర్ణింపబడుతున్నవి.

కనుక జోడియాకల్ ప్రేయర్ (రాశి ప్రేయర్)ను అభివృద్ధి చెందిన మార్గంలో చేసే విధానం.

1) భూమి నుండి ష్రింక్డ్ పాయింట్‌కు ధృవముల గుండా పోవు చలింప చేయు శక్తి గల రేఖను కలిగివుండటం.

2) ఒక పాయింట్ నుండి, మరియొక పాయింట్‌కు సుడివలె చుట్టి చుట్టి పైకి పోవు రేఖ.

44. సూప్రా కాస్మిక్ లెవల్ (ఈ జగత్తునకు పై నున్న స్థితి) 'శక్తిని' తీసుకువస్తున్నప్పటికి "సులోచన" (సాంకేతిక శబ్దము) "రూపా లెవెల్స్" లోనే ఆకారమును ఏర్పరుచుకుంటుంది. మరల కామెట్ (తోకచుక్క) వచ్చినప్పుడే యోగము సిద్ధించును.

ఈ రాశి ప్రార్ధన చేయడం వల్ల (కోర్సు నెం.27) అత్యున్నత స్థానము (మూల స్థానము) నుండి, శక్తిని రిసీవ్ చేసుకొనగలము.

1) లోపలికి వచ్చే సహాయన్ని మీరు కలిగి వుంటారు.

you would have help come in.

2) ఆకాశములు వచ్చేందుకు మీరు సహాయము చేయగలుగుతారు.

you would have helped skies coming



3) మీరు మీ అభివృద్ధికి సహాయము చేయగలిగిన వారయితారు.

you would have helped your growth.

45. నిన్న నాకు అధారిటేటివ్ (ప్రామాణికమైన) అథెంటిసిట (నిజమైన) వర్కింగ్ మొదలుపెట్టినది. ఒక క్రొత్త నక్షత్రము ప్రకాశిస్తుంది. (బ్లేజింగ్) వెలుగు చాల వేడిగా వుంది. చాల అసౌఖ్యంగా వుంది. ప్రతి మాట ఒక జలదరింపును యిస్తుంది. ఏ ఒక్క సిష్టమైనా (శరీరము) ఒంటరిగా భరించలేదు. వి.యస్. (వెలగపూడి సుబ్బారావు) మొదలగు వారికి కూడ సాగగొట్టి, తిట్టి, తిట్లు పడి, గట్టిపడితే గాని కుదరలేదు.

కొంతమంది హృదయములో నన్ను చూచుకుంటూ ఉంటారు. వారి లోపల నేనే పెద్ద గడియారము. అనగా వారి హృదయములలో నిలచి వారిని ముందుకు తీసుకొనిపోతాను.

46. జొడియాక్ (zodiac) రాశిచక్రము - సులోచన

1) మాస్టర్ ప్రత్యక్షము

2) మీడియమ్స్‌లో మాస్టర్ కె.యమ్. (మాస్టర్ సి.వి.వి) ప్రత్యక్షము.

ఆయనను మీలోకి కూడ తెచ్చుకోండి.

'క్విల్' ను రాశియొక్క సారముగా భావించండి. ఈ 'క్విల్' లో గూడ డిగ్రీలు వున్నవి. మనకు కొన్ని లోకములు చెప్పబడియున్నవి.

(వై.ఆర్. యొక్క సామరస్యఅద్వైతములో కూడ) పరనిర్వాణ, మహాపరనిర్వాణలెవెల్‌కు రైజ్ అయిన (చేరిన) ఆత్మను గురించి. పురాణములలో వలె యిప్పుడు నేను చెప్పినది నమ్మవలసినదేను. పురాణకర్త చెప్పిన వాక్యములు సత్యమోకావో? మనము చూచి వుంటేనే కాని చెప్పలేము.

సైట్ ఓపెన్ అయితేగాని (దివ్యదృష్టి) ఆ సంగతులు తెలియవు. 'సైట్' సద్వినియోగము చెస్తారని నమ్మకము వుంటేనే "డిప్లొమా పాయింట్" ఓపెన్ అవుతుంది. అది పెద్ద గార్డింగ్ (రక్షణ) అది మహత్తరమైన ఫోర్స్ (శక్తి).



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

**47.** సి.వి.వి. ఫోర్సును డైరెక్ట్‌గా (సూటిగా) మీరు ఉపయోగించకూడదు. వెలగపూడి సుబ్బారావు (వి.ఎస్.) అనుభవంలో వారు డైరెక్ట్‌గా సి.వి.వి. గారి పేరు చెప్పి ట్రీట్‌మెంట్ ఇస్తే పేషెంట్ దడదడ లాడింది. తన పేరుగాని, నా పేరు గాని చెప్పుకున్నట్లయితే అలా అయ్యేది కాదు. ఆయన వి.ఎస్. సి.వి.వి. అని గాని లేక యం.ఎస్. సి.వి.వి అని గాని అనటానికి ధైర్యం లేకపోయినది అందువల్లనే అతడు "కూల్డెన్" యిచ్చినాడు. ఆ వోల్టేజికి (విద్యుత్ శక్తి) అనగా సి.వి.వి. వోల్టేజి (ఎలక్ట్రోమోట్రిన్ ఫోర్సుని) నిత్రీబాడీన్ అనగా ఫిజికల్, యాస్ట్రల్, మెంటల్ స్టాండ్ కాలేవు. (మూడు శరీరాలు నిలబడలేవు). మా వోల్టేజికి వచ్చిన తరువాత యివ్వవలెను.

స్థూలము చాలా గట్టిగా వుంటుంది. గనుక గ్రహాలన్ని యిక్కడ కలిసి వుంటాయి. ఒక ప్లేన్ (క్షేత్రము లేక చక్రము) మరియొక ప్లేన్‌కు మధ్య వాటరీ (నీటి) వల్ల ఒకటి వున్నది. దివ్యదృష్టి (సైట్) లో చూస్తే, అవి సముద్రములుగా కనపడతవి. వాటి సాంద్రతలోని తేడాలను బట్టి పెరుగు సముద్రము పాలసముద్రమని ఇలా సప్త సముద్రలను మన వాండ్లు భావన చేశారు. రాశిచక్రము "మెంటల్ ప్లేన్" లో ఏర్పడినది. భూలోకము, భువర్లోకము, సువర్లోకములు కొద్ది తేడాతో "మెంటల్", "బుద్ధిక్" రాశి చక్రం (జోడియాక్)లో వున్నవి. రాశి చక్ర మండలంలోని నిర్వాణిక్ ప్లేన్‌లో మార్కింగ్ (గుర్తులు) లేవు.

ఒక రౌండు మాస్టర్స్ నేమ్ (నెం.1) (121 సార్లు) చేసుకొని ట్రీట్‌మెంట్‌కు వెళ్ళండి. అపోహకు అవకాశం యివ్వవద్దు. వ్యాధి మూలకారణమును గురించి, వారు మీతో ఏకీభవించక పోవచ్చును. కనుక మీరు వారికి ఆ రహస్యం చెప్పవద్దు. మాస్టర్ గారి యందు నమ్మకము ఉంచండి.

కొత్త వర్కింగ్‌లో ఫిజిక్స్ (భౌతిక శాస్త్రము వగైరాలు) "సైన్స్"లు (విజ్ఞాన శాస్త్రములు) సంపూర్ణముగా మార్పు చెందాలి. కోపరేషన్, సోషలిజమ్, సహకారము, సాంఘికవాదము (సర్వజనులకు ధనము సమానముగా



నుండునట్లు చేయవలెనను వాదము) విశ్వంలో (కాస్మోస్‌లో) సాంకేతిక వాటితో (ఆశబ్దాలతో) సంబంధము కలిగి వుండేవాడు. దైవసంబంధమైన శబ్దముల స్థితి వున్నది. వాటిని సామూహికంగా రిపీట్ చేయడలం శక్తి (ఎనర్జీ) ఉత్పత్తి అయితుంది.

అటువంటి శబ్దాలు 1918లో రివీల్ అయినవి. 'ఖద్దర్' శబ్దం ఒకటి మన యోగంలో 'కద్దర్' (cuddar) అను సాంకేతిక శబ్దమువున్నది. కె.యమ్. గారు ఎలా తెలుసుకోగలిగారు. ప్యారోలెవెల్స్‌లో కడ్డర్ "cuddar" అనేది ఒకటి. అటువంటిదే, మరియొక శబ్దం "అహింస" (Non-Violence) ఫలితాలను కలుగజేసేందుకు, ఆ కోడ్‌వర్డ్స్ (సాంకేతిక శబ్దాలు) అర్థాలను ఎవ్వరూ తెలుసుకొనవలసిన అవసరం లేదు.

మనము కష్టాల్లో మునిగి పోవలసిందేనా? కాదు, మనం, వాటిని అతిక్రమిస్తాం. నా మీద భయంకరమైన మూడు దావాలున్నాయి. అయితే యేమి? అవి రాదలచుకుంటే రానీ. మనము అందరము గాడిదలము. నేను అన్నిటికన్న పెద్ద గాడిదను. అంటే మనకు ఒప్పగించిన (నిర్ణయించిన) సహనమనే సత్‌ప్రవర్తనలో వృద్ధి చెందుతున్నాము. మీలో ఆ గుణములు బాగా స్థిరపడాలనే కోరిక ఎంత గొప్పగా వుంటే, నాలో అంత గొప్పగా ప్రత్యక్షమవుతుంది. నాకు తెలుస్తుంది. ఎంత గొప్పగా ప్రత్యక్షమయితే, అంత గొప్పగా, ప్రయోజనం వుంటుంది.

అడుగడుగున రక్షణ యివ్వబడినది. "నన్ను కట్టుబాటు (కంట్రోల్) చేసేవారిని (కంట్రోల్) నేను నాశనం చేస్తా" నని గంగ చెప్పింది. తండా వేసుకొని (మొండికి దిగి) ఏమి చేస్తారో చెయ్యండి అంటే అప్పుడు రిసీవింగ్ కెపాసిటి (గ్రహణశక్తి) వృద్ధి చెందుతుంది. మీరు ఆరకంగా కావలెను. ప్రవాహం లాగా రిసీవ్ చేయాలి. కొద్దికొద్దిగ పంచిపెట్టటం ఒకప్పుడు, ఇప్పుడు మనం, ప్రవాహవేగంలో రిసీవ్ చేసుకుంటున్నాం డిస్ట్రిబ్యూషన్ కోసం. ఒలిడియర్ 3 ప్రాక్టీసులో ముందుగ చెడు తదుపరి మంచి యోచనలు వచ్చును. లెక్క



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL : 9849522671

చేయవద్దు.

శబ్దం వల్ల (మాటల ద్వారా) తృప్తిపరచనవసరం లేదు. కాని సజీవమైన బుజువులో క్రియలో చూపించండి. మేధావులు గూడ, పిచ్చివారి వలె ప్రవర్తిస్తారు. (ఒలిడియర్ రెగ్యులేషన్స్ వర్కింగ్ ఫలితంగా)

అపవిత్ర పవిత్రోవా ... "సంధ్యావందనము ప్రారంభములో ఈ శ్లోకమున్నది. దీని అర్థమేమనగా మనము అపవిత్రులమైనను పుండరీకాక్షునినారు స్మరించటం వల్ల, బాహ్యము గాను, ఆంతంకముగాను (మానసికంగాను) పవిత్రులనుయ్యేదము. మేము కూడ పుండరీకాక్షుని తలచుకొని పవిత్రులమగుచున్నాము.

ఇతర మీడియమ్స్ ప్రతికూలమైన భావములను తప్పించుకొనలేరు. ఎందుచేతనంటే నాలో పనిచేయుచున్న శక్తి వారిలో గూడ పనిచేయుచున్నది. కనుక నేను వారి భావాలను సమ్మతింపక తప్పదు. అప్పుడప్పుడు తాగినవాని కళ్లమాదిరి నా కళ్లు కూడ యర్రగా ఉంటవి అది యోగవర్కింగ్ యొక్క పరిణామము.

సృష్టి బాధల నుండి (కాస్మిక్ ట్రబుల్స్) ఏ ఒక్కరును విముక్తులుకారు. వాటికి ( ఆ కష్టాలకు) మనం లొంగిపోవాలా? వర్కింగ్‌ను మనం బాగా అర్థం చేసుకోవాలి. పూర్తిగా సన్యాస జీవితం అవసరం లేదు. నా వరకు నేను 'కాస్మిక్ ట్రబుల్స్' నుండి విముక్తుడనుకాలేదు. అర్థం చేసుకుంటే అందరికి సౌఖ్యమున్నది దూరదృష్టి, దూరశ్రవణం కావలెనంటే ఎన్నో ఎడ్జస్టుమెంట్సు (దిద్దుబాట్లు) అవసరం. బర్మా (రంధ్రములు చేయు ఒక యంత్రము) త్రిప్పినట్లు త్రిప్పవలెనే? మీరు ఈ యోగంలో ఉన్నట్లయితే మీకు అవసరమయిన ఎడ్జస్టుమెంట్సు పూర్తి ఐనప్పుడు అవి (ఆ శక్తులు) మీకు వస్తవి.

55. గట్టి నేల మీదనే నా కాలు వుండి తీరాలి. అలా కాకపోతే, నేను మీకు అందుబాటులో వుండను. ఈ భూమి మీద నేను వున్నంతకాలము, మీ ప్రాపంచిక లక్షణాలను, కొన్నింటినయినా కలిగిలేనని నిజంగా చెప్పలేను. కనుక,



కలతలు నన్ను కూడ బాధిస్తూ వుంటాయి. కాని వాటిని తుడిచి పారేస్తాను.

56. ప్రేయర్‌ను గురించి :- వర్కింగ్‌లో జరిగే కదలికలను గురించి: ప్రాక్టీసులో మన ప్రమేయము లేకుండా వచ్చే కదలికలను అడ్డగించటం మానుకోవాలి. గుడ్డను తీసివేస్తే ఏమిటి? నీవు జోక్యం చేసుకున్నావంటే, దాని వర్కింగ్‌లో నీకు చాలా కొద్ది నమ్మకమే వున్నట్లు మాట. "ప్లాన్ ఆఫ్ మాస్టర్ అండ్ సి.వి.వి." కాని సి.వి.వి. అనికాదు. ఎందుకంటే వారి క్రింద మీరు డైరెక్టుగా పని చేయలేరు. అనగా మాస్టర్ సి.వి.వి. గారి ప్లాను మాత్రమే కాదు మీకు జరిగేది. సి.వి.వి. గారి మరియు మీ మాస్టర్ గారి (నా) ప్లాను.

57. వినోదం (తమాషా: హాస్యము) కోసమైనా చెడు ఫలితాన్ని కోరుకోవద్దు.

58. ప్రేమ భావనలో కర్మ కలసివున్నది. ప్రేమధర్మమునకు కె.యమ్. అథారిటి (అధికారి). ఆ స్థానానికి సరియైన పదం (పర్యాయపదం) లేదు. "ప్యూర్‌లవ్" డెవలప్ అయితే, నీవు మంచిని మాత్రమే ఆకర్షిస్తావు. నీకు ఏ అడ్డంకులు ఉండవు. లవ్ ప్యూర్ అయితే (పరిశుద్ధమైనదైతే) ఆరిజిన్ (మూలమును) చూసేటట్లు చేస్తుంది. అంటే ప్యూర్‌లవ్ 'ఆదిని' 'మూలాన్ని' చూసేటట్లు చేస్తుంది.

మన ఉదాహరణలు 'యస్' గారిచే సైన్సు నుండి తీసుకొనబడినవి. థెర్మోమీటర్-మెర్క్యురీ-వేడి అలాంటివే. మెర్క్యురి ఉష్ణము వలన పైకి ఎక్కుతుంది. మన యోగంలో కూడ కుండలిని శక్తి పైకి ఎగపాకటం ఇలాంటిదే.

59. గౌరాంగుని జీవితము, శరీరనిర్మాణమును గురించి, యివ్వబడిన దైవశక్తికి వేయిరెట్లుగా మనకు యివ్వబడుతుంది. గౌరాంగుడు మహాభక్తుడు. శ్రీ కృష్ణ దర్శనానికి నిరంతరం తపించి తపించి అనవరతము శ్రీకృష్ణదర్శనాన్ని అనుభవించిన మహానుభావుడు. కొలిమిలో పెట్టి బాగు చేస్తుంది. నూతన శరీర నిర్మాణమే యదార్థమైన పని, ఈ స్థూల శరీరంతో భగవంతుని చూడటం, ఒకే సమయంలో అన్ని ప్లేన్స్‌తో సంబంధము కలిగియుండటం సాధింప



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL:9849522671

బడుతుంది.

గతాన్ని (జరిగినదాన్ని) లెక్క చేయవద్దు. ఈ నూతన మార్గంలో ఒక సాధకుని జీవితమునకు తగిన రీతిలో జీవించండి.

60. 18.05.1933 రాత్రి :-

మే నెల 28, 29, 30 తేదీలు, యోగరీత్యా ముఖ్యమైన రోజులు.

29వ తేది (1) గాంధీగారి ఉపవాసం ముగింపు.

(2) ఈ యోగమార్గము ఆరంభమైన రోజు

(3) "వృషభసెంటరు' ఏర్పాటు అయినరోజు (సెంటర్ ఆఫ్ వృషభ)

మీకు యివ్వబడిన సాధనలు (ప్రాక్టీసెస్) అన్నీ, ఈ మూడు రోజులూ బాగా పనిచేస్తవి. ఇంటి వద్దనే వుండండి. ఎక్కడకూ వెళ్లవద్దు. వైయ్యాసి (తమిళమాసము) గుర్తుకు తెచ్చుకోండి. వృషభమాసం పదిహేనవ సెంటర్ - అర్ధరాత్రి సమయంలో, ప్రేయర్ మూడ్‌లో ప్రార్థనాయత్తమైన కూర్చొని గమనించండి.

28 మరియు 29 తేదీల మధ్య రాత్రి 12 గంటలకు అరగంట ప్రాక్టీస్‌కు కూర్చుంటే కొంత రివీల్ అవుతుంది. (తెలుస్తుంది) నన్నుమ్మలను (ఎం.ఎన్.గారిని) మాత్రము మరచిపోకండి. మరచిపోవద్దు. మరువలేరు. సాహసించలేదు. (ఆ సమయంలో మీ ఫిజికల్ మాస్టర్‌ను నన్ను బాగా జ్ఞాపకము చేసికొనండి).

62. కేవలం వారిని (మాస్టర్ గారిని) గురించిన ఆలోచనే, మనలో నరముల ఉద్రేకమును కల్గిస్తుంది. నేను దాన్ని డైరెక్ట్ చేయనప్పుడు (నడిపించనప్పుడు లేక ఆజ్ఞాపించనప్పుడు) అది మరింత అవుతుంది. ఎంత గార్డింగ్ (రక్షణ - కాపుదల) వేసుకుంటున్నానో, నాకే తెలియదు. దేవుడు గూడ, తన సంకల్పం నెరవేర్చుకోవడానికి, ప్రత్యక్షంగా కనపడవలసినదే. అందుకనే, ఆయన స్థూల సాధనాలను లేక శరీరాలను (తన పని నెరవేర్చుకునేందుకు)



తీసుకుంటున్నాడు. అనగా మాస్టర్ గారు నాద్వారా తన సంకల్పము నెరవేర్చుకొనుచున్నాడని భావము.

63. హోమియోపతి :-

ఈ వైద్య విధానములో మందు తక్కువ పొటెన్సీ డోస్‌తో ఎక్కువ శక్తివంతంగా పనిచేస్తుంది. సున్నితమైన డోస్ వల్ల ప్రకంపనలు (వైబేషన్స్) సున్నితంగా ఉండునని వారంటారు. అప్పుడు వైబ్రేషన్ అనే మాటకు అర్థము ఏమిటి? అతి సున్నితమైనది అని అర్థము. () గనేరియా, సిఫిలిస్(బాసిని) కు సంబంధించిన జీవాణువులు మెర్క్యూం (పాదరసం) కలిసిన ఔషదసేవవలన అణచివేయబడతాయి. కాని ఈ మార్గములో ఏరోగములైనా నిర్మూలనము చేయబడతవి (సమూలముగా నాశనము చేయబడును).

64. మనము చేయవలసినది (ధర్మము - డ్యూటి) చెయ్యకపోతే ఈశ్వరకృప ఎలా కలుగుతుంది? అలా చేయుకుండా ఉండే వాళ్లు "నాకు అధికారము వుందా?'' అని ఎందుకు అనుకోరు (ఆలోచాచరు) ఇన్ని ఋజువులతో రూఢి చేసికొని చూచుకుంటూ, నేను ముందుకు పోవుచున్నాను. మారెళ్ళ ఆదినారాయణ గారి వద్ద, ఇనిషియేట్ అయి ఇక్కడకు వచ్చిన వాండ్లు, ఎట్లయినా వెనకబడుతున్నారు.

65. 'ప్యూర్‌లవ్ వర్కింగ్' అనే ప్రార్థన అనుకోగానే మొదట మురికి బయటపడుతుంది. అనగా ప్రాక్టీస్ ద్వారా ప్రతికూలమైన పదార్థము (చెడుఆలోచనలు) మొదట బయటికి నెట్టి వేయబడును. "దేశిరాజు రంగరావు (ఎం.ఎన్.గారి శిష్యులలో ఒకరు) నన్ను పచ్చిగా (అసభ్యంగా) నిందించాడు. కాని నేను లెక్కచేయను. ఒది ఒక ఉదాహరణ.

66. 'టెఫ్లో' : ఒంగోలు మాస్టర్ గారు ఈ విషయమును గురించి ఈక్రింది విధంగా చెప్పివ్రాయించారు.

'నాలో కొత్త సెంటరు (కేంద్రము)' ఆధారిటీటెవ్ ఆధెంటెసిటి



TO ORDER A COPY CONTACT: J.NARAYANA MURTHY. CELL: 9849522671

(Authoritative, Authenticity) తో ఇప్పుడు వెలగటం మొదలైనది. దాన్ని ఈ దశలో చాలినంతగా బయటికి చెప్పటానికి వీలుకలగటం లేదు. మరణము లేకపోవటం సంతోషం కాదు. కాని యోగంతో నశించని పదార్థముతో ఒక స్థూల శరీరము సృష్టింప బడవలసియున్నది. ఒక అనుభవంలో చెప్పవలెనంటే అది స్థూల శరీరమే. దానిని మనము అనుభవములో ప్రకృతి సిద్ధమైన కనులతో చూడకలగాలి. ఈ విషయమంతా పుస్తకంలో సంక్షిప్తంగా ఉన్నది. దాన్ని మనము పూర్తిచేయవలసి వున్నది.

67. ఇనిషియేషన్ :- ఈ విషయము తరువాత విస్తరించవలసియున్నది. ఇనిషియేషన్ (యోగ దీక్షనివ్వటం) అంటే ప్రేయర్ ఫారము ఇవ్వటమాలేక కుండలినిని బోర్ చేసి (అనగా లోపలికి చొచ్చేకొని పోయి / ప్రవేశించి) దానిని "ఫ్యూ" తో (మాస్టర్ గారి సంకల్పముతో నింపటమా? ఇప్పుడు మీరు దానిని తెలిసికొనే అవసరములేదు బహుశః దానిని కొంతకాలము కావలి.

68. జూస్ (Jews) - యూదులు లేక హిబ్రూజాతివారు జుడాయిజా మతస్థులు. వీరి దేవుని పేరు "జెహోవా" (బైబిలు గ్రంధము మొదటి భాగం అనగా ఓల్డ్‌టెస్టమెంట్) (Old testament) లో ఈ దేవుని గురించి వ్రాయబడివున్నది. అసాధ్యమైన రీతిలో తెలుసుకొనుటకు వీలుకాని రీతిలో దేవునికి పేరు పెట్టారు. దానిని కనబరచటానికి ఉచ్చరించటానికి కూడ వీలు లేకున్నది. 'జెహోవా' లో అచ్చులను (వొవెల్-vowles)ను తొలగించి హల్లులను (consonants) మాత్రమే మిగిల్చారు. (అంటే అక్షరాలలో ఆయనను (దేవుని) వర్ణించలేనుని చూపటం.

69. ప్రస్తుతానికి దూరంగా వున్నా, సరియైన సమయంలో అందరూ వస్తారు. తప్పకరావాలి ప్రస్తుత దశలో మనకు కదలికలు (movements) అనవసరము 'ఓజస్సు' నుండి కూడా క్లెన్స్ (ప్రక్షాళనము) అయినది. ఒక్కసారి చెపితేనే ఆరోగ్యం చక్కబడిందా? ఒక్కసారి కలిస్తేనే బిడ్డ పుట్టిందా అని అడిగినట్లు.



అబద్ధులము కావాలని మనము కోరుకుంటాము. దార, పుత్రాదులు, ధనవ్యామోహము - అనే బంధములను మనము తెంచవలసియున్నది.

70. మన యోగంలో మొదట 16 మంది ఉత్తీర్ణులవుతారని కె.యం. గారు చెప్పారు. 16 మందికే ఆ రహస్యం తెలిసింది. ఇది పక్షపాతము కాదు. వారి ఆంతరంగిక శరీత ప్రకృతిలోని తేడా (డెవలప్‌మెంట్) ఏమిటో మనకు తెలియదు. ఈ బ్రహ్మ విద్యముందుగానే వారికే ఎందుకు రావాలెనని ఆయననే అడిగారు.

71. మాటలకు సజీవశక్తి ఉన్నది. గురువుగా ఉండటానికి అదొక న్యాయము. కోల్డ్‌ప్రింట్ (పుస్తక జ్ఞానము) యేమిచేయగలదు? ఈ లోపమును మేము అనుభవించాము. మాస్టర్ గారికి తమిళ భాషలో మాట్లాడటం బాగావచ్చు. ఎల్లప్పుడు తమిళములోనే వివరిస్తూ ఉండేవారు. తెలుగు వారిని దగ్గరగా కూర్చొన పెట్టుకునేవారు. బాంకులో డిపాజిట్ అయితే, డిపాజిట్‌టయిముఐ పోగానే, బాంకు నుండి సొమ్ము డ్రా చేయవచ్చుననేవారు. (మాస్టర్ గారు యోగమును గురించి తమిళములో చెప్పినా తమిళము తెలుగు వారికి అర్థము కాకపోయినా, ఆశబ్దములు భావములు వారి మస్తిష్కములో ప్రవేశించి, తరువాత డెవలప్‌అవుతున్న కొద్ది దానికి సంబంధించిన భావములు వారికి స్ఫురించకలవు అని భావము) శబ్ద ప్రకంపనలు ముఖ్యము.

72. శిష్యుడు - నమ్మకమైన శిస్యుడసన్నిహితుడైన మిత్రులు స్నేహితునిలో యేమి ఇమిడియున్నదో మీకు తెలుసా? ఇప్పుడు నాశక్తిని నేనుచూస్తున్నాను. ఈ నంబరు చాలదు (సాధక మిత్రుల సంఖ్య తక్కువగా నున్నది). రిసీవ్ చేయటానికి ఇచ్చిన తరువాత కూడ నిల్వ ఉండి నాకు వణుకుపుట్టిస్తున్నది. అది ఇప్పుడు నేను అనుభవిస్తున్నాను. దానిని (మాస్టర్ గారి కరుణను) బయటికి ఇవ్వటం కంటెలో ఫలభరించటము చాలకష్టము. ఇచ్చుటకు సంకల్పించి, తిరిగి నిల్వఉంచుకొనుట మరీ కష్టము. ఇతరులు దేనిని పొందటానికి 6 సం॥లు కృషిచేశారో దానిని మీకు 6 మాసములలో



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

ఇస్తాను. డిమాన్‌స్ట్రేటరుకు (నిరూపించేవానికి) సలహా. అది అసాధ్యము. అర్థంలేని మాట. (Nonsense) మూలమునకు విరుద్ధము. ఒక జెముడు కాకి నెమలి అవుతుందా? కాదు. కాని ఒక ప్రత్యేకమైన పద్ధతిలో అవుతుంది. ఇప్పుడు సి.వి.వి. అనేది ఒక సిద్ధాంతము. (ప్రిన్సిపుల్) ఎం.ఎన్. ఒక మనిషి నాకుంలినిలో అది వర్కు చేస్తున్నది. ఎపిథీలియల్ ఉలాన్స్ (13 ప్లానెటరి ఫోర్సెస్‌లో మొదటి ప్రార్ధన) మంచి యోధులుగా ప్రశస్తి పొందిన జర్మనిలోని సోల్బర్స్. దీనిని రిపీట్ చేస్తే (ఉచ్చరిస్తే) శరీరములో 'సెల్' (కణములు) సన్నిహితంగా దగ్గరదగ్గరగా నెట్టివేయబడతాయి.

'బుచ్చి' (ఒక సాధకుని సంక్షిప్తనామము) తాను మిస్ బుచ్చి (కన్య) అయినట్లుగా అనుభవాన్ని పొందినాడు. ఆచారి భగవంతుని మీద ఉండే భక్తిని మాస్టర్ గారి వైపు మరల్చాలి.

73. నేను కూడ 'శాస్త్రి' యొక స్థితిని అనుభవిస్తున్నాను ఆయనకు ఇంగ్లీషు అర్ధము కాదు. నేను తెనుగుతో వివరించటానికి మరికొంత శ్రమపడుతాను. మూగవాళ్ళయినప్పటికి ఒకరినొకరు అర్ధం చేసుకునే సమయం తప్పకవస్తుంది.

74. నిద్ర ఆహారముల కంటె కావలసినదేమున్నది? మూడవ పురుషార్థమొకటి ఉన్నది. అది 'ప్రాణము'. ప్రాణము శ్రేష్టమైన ఆహారము. 'ప్రాణ' మనకు ఇవ్వబడ్డది. ఫుల్ ఆఫ్ లైఫ్ (సంపూర్ణ జీవితము) అంటే అర్ధమేమిటి? సమయము వచ్చినపుడు దానిని మనము తప్పక ఉపయోగించుకొన కలిగి ఉండాలి కనుక అన్ని పురుషార్థములున్నవి.

75. మీరు కూడ మా అనుభవాలను పొందినారు. అక్కడ కుంభకోణములో మాకు ఒక పూరిగుడిసె చిన్నది ఉండేది. ముందుగ కొద్ది మంది దాన్ని ఆక్రమించేవారు. మిగిలిన వారు తప్పని సరిగా రోడ్డ మీదనే కూర్చోవటం నిద్రించటం. చెంచయ్య (మీడియము నెం.728) కె.యస్. (కప్పగంతుల సత్యనారాయణ- మీడియం నెం.733) మరియు నేను రోడ్డు



మీద ఒక చాప తలక్రింద దిండు వేసుకొని పడుకునేవాండ్లు మంచి నిద్రపట్టేది మాకు చాలా హాయిగా సంతోషంగా ఉండేది. పెద్ద మనుష్యులైన దొంగలు చాపలు దొంగిలిస్తూ ఉండేవారు.

76. రెడ్ క్లాత్‌ను గురించి - మనకొక ప్రత్యేకమైన రంగు ఉన్నది. ఆరంగును ఇవ్వటమా? మానటమా? అని ఆలోచిస్తున్నాను. ఆ టైమ్ రావాలి అప్పుడు మనము దానిని బహిరంగంగా ప్రకటిస్తాము. అప్పుడు మీరు తప్పక ధరిస్తారు.

77. మీకు మాస్టర్‌గారిని డైరెక్ట్‌గా సమీపించటం కుదరదు. ఒక వేళ సమీపించినా, (నేరుగా వారిని ప్రార్ధించినా) మీరు నాకు రిఫర్‌చేయబడుతారు. (పరిష్కారమునకు) అనగా మీ సమస్య నాకు వప్పచెపుబడుతుంది. పరిష్కరించేదినేనే!

78. మీరు జ్ఞానులైనా, అజ్ఞానులైనా దాని పని అది (యోగ వర్కింగ్) చేస్తుంది. మొదట్లో నేను తుది వరకు ఎదిరించాను. ఒక తప్పదురా అనుకొనినప్పుడు చెప్పటం జరిగింది.

79. మనం వర్కింగ్‌ను తప్పక సాగనివ్వాలి. వేడిచేస్తే కూల్డెన్ వగైరాలను ప్రాక్టీస్ చేసి దాన్ని మన మెందుకు ఆపాలి?

80. 'రాజు' తో కె.యమ్. ఇలా చెప్పిరారు.

డైరెక్టుగా నన్ను సమీపించటానికి అధికారములేదు.నేను అక్కడ ఒక సజీవమైన ప్రాణిగా (లివింగ్ బీయింగ్) ఉన్నాను. వెళ్లి అతని ద్వారా నన్ను సమీపించు. అది నామీద బాధ్యతను పెడుతుంది. అతడు (వి.యస్.) వి.యస్.సి.వి.వి. అనటానికి భయపడితే, ఎం.ఎన్. సి.వి.వి. అని చెప్పి రిజల్ట్ చూడమను. నా ప్రకటనకు మధ్యవర్తులు నాశిష్యులు. మీడియమ్ అంటే దేని ద్వారా యాక్షన్ జరుగునో అది. మీడియమ్స్ మాత్రమే 'యదార్థమైనన్ను' చేసేందుకు అధికారము కలిగియున్నారు. ఇతరులు అందరునీ ద్వారానే నన్ను



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL:9849522671

చూడగలుగుదురు. జీసస్ (క్రీస్తు) దేవుని చేరటానికి నేను గేటును అన్నాడు. అది మధ్యవర్తిత్వాన్ని గురించిన అక్షరసత్యం. నన్ను గురించి ఆలోచించండి. అంటే పండ్లులేని నన్ను అని కాదు మాస్టర్‌తో కలిసియున్నన్ను అని అర్థము.

81. ఒక విధంగా నేను మీ సర్వెంటును (సేవకుడిని) దేవుడు కూడ అలాగే, వ్యాధులనునయము చేయమనే మీ ఆదేశానికి ఆయన సమాధానం ఇవ్వటం లేదా? కాకపోతే మీ ఆదేశానికి ముందు 'ప్లీజ్' (దయముంచి) అనే పదము ఉపయోగించాలి.

82. యోగము సిద్ధించిన తరువాత ఏమి చేయవలసి యున్నది? ఈ ప్రపంచములో 'బాధ' సమృద్ధిగా లేదా? దానిని నివారించటం మన బాధ్యత కాదా? వ్యక్తి యొక్క దృష్టి వికసించిన కొద్ది, అతడు తనముందున్నలోకం లోని బాధలన్నింటిని గమనిస్తాడు. ఒక భావంలో భగవంతుడు కూడ తనముందున్న ఇంతటి బాధను చూడడం వల్ల సంతోషంగా లేడు.

83. ప్రతి ఒక్కరు తనకన్న దిగువ స్థాయిలో నున్న వారితో ఒక నెందుకు పోల్చుకొని తృప్తి చెందడు? తన కంటె పై స్థాయిలో నున్న నున్న వారితో తనకెందుకు పోల్చుకోవాలి?

84. అపోహలు. ప్రేయర్లో మీరు నాశరీరంలోని ఏ భాగాన్నయినా ఏదో ఒక విధమైన ఆకర్షణలో ముట్టుకున్నారనుకోండి దానిందుకు అపార్థం చేసుకోవాలి. ఇది వరకటి రోజుల్లో సాధకులు వారి బాధలను నాకు చెప్పుకొని నమస్కారమ్ చేస్తే వ్యాధి నాకు ఎక్కేది (సంక్రమించేది).

85. పరమార్థమును తెలిసికొనటానికి మన యోగమొక్కటీ మార్గము నేను ఆ పరమార్థమును పొందినాను. (టైమ్ చాలాతక్కువగా నున్నది). అది ఒకే సత్యము. ఆ సత్యము అనేక మార్గాల్లో, ఆకారాల్లో, ఎందుకు తెలియచేయబడాలి? విప్రులు (జ్ఞానులు) మాత్రమే'' ఏకంసత్‌విప్రాబహుధావదంతి (సత్యము లేక బ్రహ్మము ఒక్కటే, కాని జ్ఞానులు దానిని అనేక విధాలుగా చెప్పుచున్నారు). డైరెక్ట్ మీడియమ్స్ మరో వేయి



విధాలుగా చెప్పకలరు. కాని సమీపించే మార్గము వారి ద్వారా మాత్రమే.

86. కొన్ని వ్యాధులకు, ఆయుర్వేద విధాన్నను సరించి కూడ, పాలు మంచి ఆహారము కాదు శరీరతత్వం తెలుసుకోకుండా వైద్యనిర్ణయం వల్ల లాభమేమిటి?

87. నేను కోరేది మానసిక అభివృద్ధి కాని, మూఢనమ్మకము కాదు నూరు నమస్కారములు ఎక్కువ అభివృద్ధిని ఇవ్వవు.

88. 17.5.1933 - ఈ రోజు యోగము ప్రారంభ దినం నాటి వలెనే, అదే మాదిరిగా గ్రహములకలయిక ఉన్నది.

89. పరిరెపిటెషన్ (మరలచేయుట) - ఇది మునుపటి యోగవిద్యాలయాల పద్ధతి. ప్రస్తుతం ఈ యోగస్కూలులో చిన్న విషయాలలోను, బలపరచుకోవటం (రూఢిపరచుకోవటం) కోఆపరేషన్ (సహకారము) జరుగుచున్నది. మనస్సులో ఒక ఆలోచన ఏర్పడిన తక్షణమే, ఆ కోరిక ప్రకారం, జరుగుచున్నది. ఉదా: టేబులు, చుట్ట వగైరాలు అనగా మనులో ఒకకోరిక కలుగగానే, వెంటనే ఆకోరిక నెరవేరుచున్నది.

90. గుంటూరులో మీరు యోగసమావేశము పెట్టుకొనవచ్చును. కాని మునుపటి మాదిరిగా రచ్చ (గంగరగోళము) వుండకూడదు. వి.ఎల్.ఎన్.తో (వేదాంతం లక్ష్మీనారాయణతో) "నీలో సహజమైన మంచితనము, వాగ్దానాన్ని నెరవేర్చేసుగుణము ఉన్నవి. అయితే (కాని) నీకు అవసరమైన జ్ఞానము కావలసియున్నది." అని నేను చెప్పినట్లయితే, నీవునన్ను క్షమించాలి.

91. 16.5.1933 రాత్రి - ప్రధానముగా కావలసిన వాటి విషయంలో రాజీపడే ప్రసక్తిలేదు. ఒక కప్పు కాఫీ, రెండు ఇడ్లీ, ఆ తరువాత ప్రాక్టీసు. అమితమైన శ్రమ వల్ల భరించిన తీవ్రమైన టెన్షన్ (బిగువు లేక మానసిక ఒత్తిడి) తీసివేయటానికి కాఫీ కంటె మంచిది మరేది లేదు. గంజా, సారాయి మొదలైన మత్తు పదార్థముల వలెకాక కాఫీ చాలాబాగుగా పనికి వచ్చేది. అతి తక్కువ



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY, CELL: 9849522671

ఉత్తేజకరమైనది. కాఫీని గుర్తించకుండా, దానిశక్తిని నీవు ప్రశ్నిస్తే, ఆభగవంతుని కే నీవు అవివేకాన్ని ఆపాదిస్తున్నావన్నమాట. పాలు తీసుకోవటం మానుకో. అది పైత్యం వంటి చెడుఫలితాలను ఇస్తుంది. రాశిప్రేయరు :- రాశి ప్రేయర్‌లో భూమి నుండి మేషరాశికి. ఆ తరువాత ఒక్కొక్క రాశిని దాటుకొనుచూ మీనరాశికి చేరి, అటు తరువాత మీనరాశికి పైనగల 10 విభాగములకు చేరి, ప్రాణశక్తిని గ్రహించి క్రిందికి దిగివచ్చిన ప్రతిసారి కొంతశక్తితో వస్తారు. యాడమెంటైను వాలు నుండి (ఆల్‌బిట్) క్రమక్రమంగా మీరు శక్తిని (ఎనర్జిని) క్రిందికి తీసికొని వస్తున్నట్లుగా భావించండి జోడి యకల్ (రాశి) ప్రాక్టీసు చేసేవారు హయ్యర్ ప్లేన్స్‌ను దీనితో జతచేయాలి.

92. శివపార్వతులు విహారం చేస్తున్నప్పుడు 'చిత్రకేతువు' అను గంధర్వుడు వారికి ఎదురుగా వచ్చాడు. "నీవు నాలోకంలోని వాడివికావే, ఎక్కడి నుండి వస్తున్నావు? అని శివుడు ప్రశ్నించాడు అప్పుడు చిత్రకేతువు శివునికి ఇతరలోకములను గురించి వివరించాడు. 1910లో వచ్చిన కామెట్ మాస్టర్‌గారికి, ఎనర్జిని సప్లయి చేసింది. భవిష్యత్తులో అదే కామెట్‌ను, క్రిందికి తీసుకొని వచ్చేందుకు మన పూర్ణత్వసాధన కోసం ప్రయత్నం చేద్దాము.

93. స్త్రీని అన్ని అవస్థల్లోను కుండలినికి ఉదాహరణగా తీసికొనవచ్చు అన్ని దశలల్లోను, మనము పోలికలు చూడవచ్చును. "యం" కోర్సులో కుండలిని గురించి ఇలా చెప్పినారు. కుండలిని దుఃఖిస్తుందని, తనశక్తినంతటిని విస్తరించి (కూడగట్టుకొని) సాధ్యమైనంతవరకు యోగడెవలప్‌మెంట్‌ను అడ్డగించి, బిగ్గరగా అరచి "నా శక్తి అంతా ఇంతేరా, ఇంతవరకు, నాకేదో కొంత అధికారమున్నదని అనుకొన్నాను ". అని విలపిస్తుందని చెప్పినాదరు. ఆ ఎదిరించటాన్ని మనము జయించకలగాలి, నా వరకు నేనే ప్రభువును అని (లార్డు) ఇప్పుడు లేప్పలేను. కుండలిని లోని పదార్థాన్ని, అది తెలుసుకునే లోపలే బయటికి తీయబడాలని, మిగిలినది వదిలివేయాలని చెప్పబడినది. ఈ పోలిక స్త్రీలకు కూడచెందుతుంది.

94. ట్రిపుల్ 13 రకములైన సమాధిదశలను (తపస్సుల) చేయగా 13



రాసులు (బీటర్‌తో సహా ఏర్పడినవి. ఈ 13 దశలు ట్రిపుల్ స్థితులు ఈ 13 రాశుల ద్వారా, చక్రగతి వలన ఆ క్రమింపబడినవి. పైకి వెళ్లేటప్పుడు మాత్రమే 'మీనా' లో 'సులోచన' 12 సార్లు రిపీట్ చేయాలి. దిగునప్పుడు రిపీట్ చేయనవసరములేదు. ఇన్ని రాశులను దాటిపోయినప్పుడు ఇన్ని ప్రళయాలు దాటిపోయినామన్నమాట తిరిగి వచ్చేటప్పుడు "పూర్ణశక్తి (Full energy- ఫుల్ ఎనర్జీ) వేగంగా తీసికొని క్రిందికి రావాలి. 'సులోచన' లేక మాస్టర్‌ను క్రిందికి తీసికొని రావాలి. క్రిందికి తీసికొనిరండి. క్రిందికి తీసికొనిరండి. బాహ్యామునకు తెచ్చుట. వ్యక్తీకరించుట 'సులోచన' (కామెట్) విశ్వాతీతమైనశక్తిని గాని, అధికమైన విశ్వశక్తిని గాని క్రిందికి తెస్తుంది.

95. స్థూలము యొక్క సప్తకేంద్రాలను గురించి ఆలోచించండి. ప్రధానమైన కుండలినికి కేంద్రము 'మూలాధార' మైయున్నది. స్థూల యొక్క స్థితి అనేక కేంద్రములలో నున్నందన స్థూలచైతన్యము (కాన్షియస్‌నెస్) తప్పని సరిగా గ్రేడ్ చేయబడినది (తరగతులుగా ఏర్పరచబడినది. వరుసగా ఏర్పాటు చేయబడినది.) ఒక ప్లేన్ చైతన్యము. మరియొక ప్లేన్‌కు పంపేశక్తి (ట్రాన్స్‌మిట్ చేయుశక్తి) దానికి లేదు. ప్రస్తుత సృష్టిఓ చైతన్యము విడుపులేకుండుండక (కంటిన్యుయిటీలేక) వేరు చేయబడి యున్నది.

ఇప్పుడు సూక్ష్మమునుగురించి యోచిస్తే, దగ్గరనున్న 'మూలాధారాన్ని' త్రోసివేసినట్లు (ఎలిమినేట్ చేసినట్లు) తెలుసుకుంటాము. సూక్ష్మశరీరమునకు 6 కేంద్రములు మాత్రమే ఉన్నవి. (స్థూల శరీరమునకు 7 కేంద్రములున్నవి) ప్రధానకేంద్రము లేక అన్నింటికన్న దిగువనున్న కేంద్రము స్థూలము యొక్క 'స్వాధిష్ఠాన'' స్థితి సూక్ష్మము శరీరము మొత్తాన్ని వ్యాపించి ఉన్నప్పటికి సూక్ష్మమునకు కుండలిని స్థానము స్వాధిష్టానము వద్దనే. ఇది స్థూలములోని మూలాధారమునకు సుమారు 6 అంగుళముల పైన నున్నది. ఇదే క్రమములో పైనున్న సూక్ష్మ శరీరములకు (మానసిక, బౌద్ధిక, నిర్వాణిక్ పరనిర్వాణిక్, మహాపరనిర్వాణిక్) పోతూవుంటే (పురోగమిస్తూ ఉంటే) మహాపర్వాణిక్ బాడి



TO ORDER A COPY CONTACT: J. NARAYANAMURTHY CELL: 9849522671

ఏకకేంద్రము కలిదిగా (సింగిల్ సెంటర్డ్‌గా) గమనిస్తాము. కనుక ఆబాడికి చైతన్యములో గ్రైడేషన్ (వరుస క్రమము లేదు) అనగా నిత్యము చైతన్యస్థితియే. తలమీద తన్నేది ఎం.పి.ఎన్. కుండలిని. కనుక మన ప్రస్తుత ప్రయత్నము మేమిటంటే, ఎం.పి.ఎన్. (మహాపరినిర్వాణిక్) వంటి సూక్ష్మమైన ఏకకేంద్రము గల శరీరమును కలిగియుండటం. (టు హ్యావ్ ఎబాడి ఆఫ్ ఎం.పి.ఎన్. ఫైన్ నెస్ అండ్ టు సీ దట్ ది బాడి ఈజ్ సింగిల్ సెంటర్డ్ (ది ఎం.పి.ఎన్. సెంటర్డ్) ఆ శరీరములోని మిగిలిన సెంటర్స్ (కేంద్రములు - అనగా మూలాధార స్వాధిష్ఠానమొదలగునవి) అన్ని తుడిచి వేయబడి, ఆనూతన శరీరంలో ఒక కొత్త సహస్రారము, సృష్టింపబడి, తన కర్తవ్యాన్ని విధిగా నిర్వరిస్తుంది. సరిహద్దునకు (లిమిటెడ్‌కు) శరీరము యొక్క పై సరిహద్దునకు అనగా శిరస్సు పైభాగము అవతలయేమున్నది? అనంతము (ఆన్ లిమిటెడ్) ఉన్నది. సెంటర్‌లో కదలిక యేర్పడినపుడు ఆశక్తి (ఎనర్జీ) ఒక సెంటర్ నుండి గుండ్రని చిన్నని అలల్లాగ (కాన్‌సెంట్రిక్ రిపుల్స్) గా పయనిస్తుంది.

కనుక ఆ '2','2','2' మరియు వాటి ద్వారా పోవు ఎనర్జి (శక్తి) శాశ్వతం గా విస్తరించిన శరీరము లేక చక్రము ప్రదేశము.

వన్ (1) లో (ఒకటవ కేంద్రము) కదలిక ఏర్పడగనే, 2 వెంటనే 2వ కేంద్రము స్థిరపడటం కాని (ఫిక్స్‌కావటం) లేక ఏర్పడటం కాని ఐ తున్నది. అది తరువాత ఉత్పత్తికాదు. సెంటర్స్‌లో కదలిక కలిగినప్పుడు అక్కడ లిమిట్ (హద్దు) గాని లేక సర్కిల్ లేక పరిధి ఏర్పడునున్నది. ఆ గోళము (మండలము) (sphere)లో పనిపూర్తి కాగానే 'ద్విపతి' మరియొక శక్తి మండలము సరిహద్దును గుర్తు పెట్టి దానిలో మరల పనిచేయుట మొదలుపెడుతుంది. పత్తి అప్పుడు క్రిందికి దిగుతుంది ద్విపతితో కలిసి పరిణామక్రియను కంటిన్యూచేస్తుంది. కె1, కె2, కె3, ఈ మూడు కుండలినులు ఖనిజ వర్గము వృక్షవర్గము, జంతువర్గములకు అనుగుణంగా ఉండునని చెప్పబడినది. మనము చూస్తున్న ఖనిజాలు ఉన్నవి. సరళరేఖ తదుపరి ఆత్మ ఉన్నది. పై చిత్రములోనిని



మొదటి వృత్తము 'సర్కిల్ ఆత్మ'తో నింపబడియున్నది. రెండవ వృత్తము 'బుద్ధి' తోను చివరిది మనస్సుతోను నిండియున్నవి.

96. కృష్ణావధానిని గురించి. " నీముఖమునుండి వెలుగుచూడను తలంటుస్నానము :- అభ్యంగన స్నానమునకు ముందు 'పలు' కేకాదు ద్విపతికి కూడ బాగగా నూనె వ్రాయాలి (శిరస్సుకు వెన్నెముక అడుగు (క్రింద) భాగమునకు నూనె బాగుగా మర్దన చేయాలి). మాడుపతి ఐతే క్రిందనున్న కుండలిని స్థానము ద్విపతి.

97. దైవత్వము - మానవత్వముల యొక్క కలయిక :- ఆఇ అంతములు లేనిది అనంతము (ఇన్‌ఫినిట్ - అనంతము) ఆది, అంతము గలది అంతము (ఫినిట్) ఇనిఫినిట్ ఫినిట్‌లకు మధ్య గలబలము.

98. నరిష్‌మెంట్ :- పోషకాహారము తగు మాత్రమైనాచాలు పెద్దమొత్తాల్లో ఆహారము ఎందుకు తీసుకుంటున్నామో ఆలోచించండి. సంతోషము అతిశ్రేష్ఠమైన ఆహార విధానము. ఆ విధంగా బలాన్ని పొందినట్లు అనుభవిస్తే ఆశ్చర్యమేమిలేదు. నూనెలో శరీరాన్ని రుద్దుకోవటమే ఒక విధంగా ఆహారము. గాంధిగారి ఉపవాసమును గురించి. ఉపవాసము యొక్క విలువ మనకు తెలుసు హిందువుల మనస్సుకు ఉపవాసము అసాధారణమైన విషయము కాదు. ఉపవాసము వలన శరీరము మనస్సు ప్రక్షాళనము జరుగును.

99. నేను ఏ లెవెల్ నుండి మాట్లాడుచున్నానో నేను నిర్వహించుచున్న పరిస్థితి ఏమిటో అని వాస్తవాన్ని గ్రహించలేకపోవటం వల్ల మీలో భ్రమ కలుగుతుంది. అందువలన నన్ను గురించి మీలో అనేక అపోహలు ఏర్పడుతవి.

100. ఇది వరకటి 'సహస్రారమునకు' మన యోగ విధానములో నూతనముగా ఏర్పాటగు సహస్రారమునకు గల తేడాను తెలుసుకోవాలి. పూర్వపు మాటల రీతిలో 'సహస్రార' అని అన్నారు. క్రొత్త రీతిలో 'సహస్రహార' అనే పదము ఉపయోగించారు. నేను కొద్దిపాటి 'సమాధి' లోకిపోతే తప్పునా గొప్పతనాన్ని నేను తెలుసుకోలేను. అహంకారాన్ని తప్పించుకోవటానికి, ఆ



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

గొప్పదనం నానుండి దాచిపెట్టబడి యుండవచ్చును. విచిత్ర మేమిటంటే, నా గొప్పతనాన్ని నేను గాదు, నా కన్న మీరే ముందుగా గుర్తిస్తారు.

101. గురుశిష్య సంబంధము :-

నా శక్తి మీలో చక్కగా వర్కు చేసినట్లయితే 'మీరు' 'నేను' అవుతారు. అందువలన ఒక భావములో శిష్యులందరు యదార్థాన్ని తెలుసుకునే స్థితికి వస్తే గాని గురువుగారి వర్కు పూర్తి కాదని చెప్పబడియున్నది. కనుక మీ వంతుగా మీరు ఉత్తమమైన ఆత్మార్పణము చేయటం వలన మాత్రమే నా స్థితిని చక్కగా తెలుసుకొన కలుగుతారు. పూర్వపు పద్ధతుల ప్రకారము 'ఓజస్సు' ను అతి సూక్ష్మరూపమైన శక్తిగా భావించారు. (ఓజస్సు ఆ విధంగా భావింపబడేది) అనగా ఓజస్సు యొక్క సారము 'శక్తి'.

102. 4.5.1933. సింగంపల్లి వేంకట పున్నయ్యకు ప్రార్థనలో, చిత్రపటము (మాస్టర్ గారి ఫోటో) నాగుబాము రూపంలోకి మారిపోయి, ఆయనను కాటువేయపోతున్నట్లు, అనుభూతి కలిగింది. నిజమైన నాగు పాముకు పడగపై రెండు "వి" ల (V) గుర్తులుంటవి. తల (సి) అనే అక్షరమును సూచిస్తుంది. మీలోని గుర్తు (ఇంప్రెషన్)ను, నాలోని అభిప్రాయాన్ని, నేను నమ్ముతాను. భాషలో చెప్పటం, అనుభవానికి సహాయకారి మాత్రమే అవుతుంది. భావాన్ని ప్రకటించటానికి అభినయం గొప్పసహాయకారి. మరియు ఉత్తమమైనది. యోగంలో అనుభవము యొక్క తీవ్రత మనలో పనిచేయు సూక్ష్మశక్తుల మీద ఆధారపడి వుంటుంది. నేను ఏమి మాట్లాడక పోయినా, నాభావాలు మీకు తెలియవలె. నా పని మాట్లాడటం కాదు అనగా నేనున్న ప్లేన్ (క్షేత్రము) నుండి స్థూల శరీరముతో మాట్లాడితేతప్ప, ఆ ప్లేను నుండినన్ను నేను మీ మనస్సుకు నాటుకునే విధంగా తెలియచేయలేకపోతున్నాను.

103. కోర్సులను గురించి:- మొదటి ఐదు మాటలు (అక్షరములు - అనగా సి.వి.వి.ఎం.ఎన్. - ఈ మాటలను (ఇనిషియల్స్‌ను) అధికార పూర్వకంగా ప్రకటించమని, నేను మిమ్మలను కోరే సమయంవస్తుంది. అప్పటివరకు



దయచేసి వేచియుండండి. మీ అనుభవాలను ఒక చోట చేర్చండి లేకపోతే పోల్చి చూచుకొనండి ఎందుకంటే, మీ అనుభవములో సత్యము (ట్రూత్) యొక్క ఒక దశను మాత్రమే పొందవచ్చును గాని పూర్ణ సత్యమును కాదు కనుక. అనుభవముల ఆధారంగా ఏ సాధకుడైనా, అహంకారమును గాని, గర్వమును గాని పొందరాదు.

104. 14.5.1933 పుష్యలేక పుష్యకరి, పుష్యకరి అంటే ఏమిటి?

పుష్య, పుష్యమీనక్షత్రం, పుష్యమాసం. వేదంలో 'పూష' శబ్ద మున్నది.

105. శక్తివంతమైన మాటలు, కోర్సుల ద్వారా మీకు స్వేచ్ఛగా, డైరెక్టుగా (మధ్యలో ఎవరు లేకుండా) ఇవ్వబడుచున్నవి. మెర్క్యురి కోర్సు వల్ల పూర్వపుచక్రాలు (మూలాధారా విషట్చక్రములు) మార్చబడాలి. వాటి స్థానంలో కొత్త చక్రాలు ఏర్పడాలి. నేను నిలవబడి, నా రెండు చేతులను చాచినపుడు 'టి' అనే అక్షరం యేర్పడుతుంది. జీసస్ క్రైస్ట్ ఈ ప్రిన్సిపుల్‌ను (సూత్రమును) బహిర్గతము చేశారు. పూర్వము దేవతలు ఒక్క చేతితో మాత్రమే అభయ హస్తమిచ్చేవారు. రెండు చేతులతో, ఆశీస్సులు యిచ్చుటకు ఇప్పుడు మాత్రమే సమయమైయున్నది. పై నుండి క్రిందికి (నిలువుగా) దిగేశక్తి ప్రవాహమును (ఫ్లోనెం), భూమికి సమాంతరముగా (హారిజాంటల్) గా నున్న ప్రవాహమును ఊహించుకొనండి. ఈ రెండు ఒకదానినొకటి ఖండించుకునే పాయింట్ (ఇంటర్‌సెక్టింగ్ పాయింట్)ను ఫిక్సు చేసిన తదుపరి, ఆ పాయింటు మీద నిలువు రేఖపై ఒక సున్నాను ఉంచండి అప్పుడది  ఈ విధంగా ఉంటుంది. అదే విరాట్ రూపము. అదే మానవరూపము యొక్క మొదటి పోలిక.

106. శ్రీవాలిలికొలను వేంకట రమణారావుగారు (మీడియము నెం.686) పచ్చలతాడిపర్రులో 1928 సెప్టెంబరు 23, 24, 25, 26 తేదీలలో సాయంత్రం ప్రాక్టీస్ చేసుకొన్నారు. వారు 15.5.1929 తేదిన ఎం.ఎన్. గారితో ఒంగోలులో, ఇలా చెప్పినారు. 1928 సెప్టెంబరునెలలో పున్నయ్య ఇంట్లో సాధన చేసిన రోజుల్లో, ఒక రోజు నా సాధన అయిన తరువాత, స్వామివారి పటము (ఫోటో) వైపుచూడగా,



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL. 9849522671

వారి ఫోటో కనిపించక, ఒకపాము పడగ విప్పి పున్నయ్య వైపుచూచుచుండెను. పాము పటము ఉన్న స్థానముననే ఉండెను. ఇది అంతయు నేను కళ్లుతెరచి యుండగానే గోచరము అయినది. అప్పుడు పున్నయ్య పూర్వజన్మలో నాగకన్యయై ఉండవలెననితలచితిని.

107. పరిణామక్రమంలో (ఇవొల్యూషన్‌లో) ముందుకు పోవటమేకాని వెనుకకు పోవటంలేదు. ఎందువల్లనంటే అది సిద్ధాంతమునకే విరుద్ధము. అనగా సృష్టి పరిణామములో పురోగమనమే గాని తిరోగమనమునము లేదు.

108. ట్రూత్ సెంటర్ (సత్య కేంద్రము) ఏర్పడినదనుటకు సూచన మాస్టర్‌గా రూపొందటం. అనగా ప్రకటితం కావటము. వాటిని బేధభావనతో చూడవద్దు. అలక్ష్యము చేయవద్దు. మీతోనేను ఏ విధంగా యిక్కడ వ్యవహరిస్తున్నానో మీకు తెలుసు. ఒక సర్యవేక్షకుడిగా (మానిటర్)గా ఉండండి.

109. చివరకు నేను చెప్పదలచుకొన్నదేమంటే అల్టిమేట్‌గా అందరిని మాస్టర్స్‌గా అనుకోవచ్చు. ఒకరు 1 సం॥ వయసున్న మాస్టర్ రెండవవారు 2 సం॥వయసున్న మాస్టర్. మరియు మూడవవారు 10 సం॥ వయసున్న మాస్టర్. ఈ విధముగా శక్తిగల (పొటెన్షియల్) మాస్టర్ ప్రతి ఒక్కరిలోను ఉన్నారు. మీరు ఆయనను బహిర్గతం తెలియచేయాలి. ఆయన కేంద్రములో ఉండి (సెంటర్‌లో ఉండి వర్తులము (సర్కిల్) నుండి కైవారము (పరిధి) వరకు గీయబడిన గీత అనగా వ్యాసార్ధము వలె నున్నమీద్వారా తన యొక్క కొంతభాగాన్ని వెల్లడిచేస్తున్నారు.




1. ట్రూత్ సెంటరు

2,3,4,5,6, - కేంద్రము నుండి పరిధికి గీయబడిన వ్యాసార్ధములుకానున్న శిష్యులు.



బహిరంగంగా ఒకరు, ఆంతరంగికంగా మరొకరు. ద్వంద్వం (ద్వైతము) నాలో పనిచేస్తున్నది. నేను ఉద్రేకము చెందినట్లు కనబడినపుడు, నాలోండి బలమైన ప్రకంపనలు (వైబ్రేషన్స్) ప్రారంభమవుతాయి. ఒక్కొక్కసారి నేను మనుషులను భయపెడుతున్నట్లు కనబడుతాను. కాని అటువంటి భయాన్ని కలిగించే క్షణములలోనే కొంతమంది సాధకులు 'గ్రేస్'ను రిసీవ్ చేసికొనే శక్తిని పెంచుకొకలుగుతారు.

110. బహువిత్తదారతనయః- మహమ్మదీయులలో బహుభార్యాత్వ సంప్రదాయమున్నది. మహమ్మదీయులు గోమాంసభక్షకులు. వారీ ఆధ్యాత్మిక లక్ష్య సాధనలో చివరగానే వస్తారు. లేక వారి జాతే మరి కొంతకాలానికి నశింపచేయబడుతుంది. మహమ్మదు ప్రవక్త చాలా గొప్ప వ్యక్తి సందేహము లేదు. కాని ఆయనను అనుసరించువారు, చాలా వరకు మూఢభక్తి (స్వమతమునందు అతి మూర్ఖాభిమానము) కలిగియుండిరి. కనుక బహుశఃతాత్కాలికముగా) మాస్టర్ గారి దృష్టి నుండి వారిని విడిచి పెట్టటం జరిగింది.

111. మనము పాపములు చేసినవారి కోసం, వ్యాధులతో బాధపడేవారి కోసం, మరియు వృద్ధులకోసం ఉన్నాము. సిద్ధుల కొరకు మహాత్ముల కొరకు కాదు. ఇదేవిధముగా బైబిలులో 'జీసస్' చెప్పినాడు. మాస్టర్ గారు మనము పాపులనడుమ పనిచేస్తామని చెముడు, మూగ, కుంటి మొదలగు వారికి ఉపశమనం (ట్రీట్‌మెంట్ ద్వారా) కలిగించాలి అని చెప్పినారు.

112. ఎం.ఎన్. మరియు వి.యస్. (వెలగపూడి సుబ్బారావు గారు మీడియం నెం.727) స్థిరమైన బుద్ధి కలవారు. సంశయాత్ములుకారు. నేను ఎం.ఎన్. కొంతకాలము బ్రహ్మసమాజిస్టును. నేను కుంభకోణం వెళ్లినప్పుడు మాస్టరు గారునన్ను 'ఆకాశం' అంటే ఏమిటి అని అడిగారు. నేను నాకుతోచిన సమాధానము చెప్పినాను. కాని ఆ సమాధానము సరిగా లేదని నాకు అనిపించింది. యోగంలో చేరటానికి పోయినపుడు మాస్టర్ గారు 'నీకేమి



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

కావలెనని' అడిగారు. నేను 'మనశ్శాంతిని'ని కోరుకున్నాను. వారు దానిని ఇచ్చినారు. తరువాత కాలంలో ఒకసారి వెలగపూడి సుబ్బారావు గారి యోగంలో చేర్పించటానికి తీసికొని పోయినాను. వారిని కూడా ఇట్లే అడిగినారు. వి.ఎస్. నాకు 'జ్ఞానము' కావలెనని అడిగినారు. వారికి అది ఇవ్వబడింది. వి.ఎస్.గారికి కాలువడము చక్కగా నడవ కలిగేవారు కాదు. ఇది గమనించిన మాస్టర్ గారు నీ యోగ ప్రాక్టీస్‌కు నీకాలు అడ్డమురాదని సెలవిచ్చారు. ఇదేవిధంగా మాధవపెద్ది కాళిదాసు, (బాపట్ల మీడియం నెం.731) కు (వీరు లాయర్) నీకు ప్రాక్టీస్ బాగా వృద్ది అవుతుంది. యోగం అడ్డురాదు. అని చెప్పినారు. 'నాడి' ద్వారా నా పూర్వజన్మలో నేను ముచికుంద మహర్షినని తెలివచ్చింది. (ఎం.ఎస్. గారు వీరి అంశంలో జన్మించారు.)

113. 'ధృతనాడి' గ్రంధములో మాస్టర్‌గారి జాతకము. జీవిత విశేషాలు చాలా విపులంగా ఇవ్వబడియున్నవి. అది ఎప్పుడో ప్రాచీన మహర్షులు వ్రాసియుంచిన గ్రంధము. విచిత్రమేమిటంటే వారి జాతకచక్రము, జీవితవిశేషములు, అందులో చెప్పబడిన విధంగానే సరిపోయనవి. దానిలో ఒకచోట "52 సం॥ వయస్సు దాటిన తరువాత వారిని గురించి ఎవరు చెప్పలేరు. మరియొక చోట 'విరాడేవనసంశయః' అని ఉన్నది. అనగా మాస్టర్‌గారు సాక్షాతోపరబ్రహ్మమే. విరాట్ స్వరూపుడే సందేహము లేదు.

114. వేదములు నాలుగు. ఇది అందరకు తెలిసినదే. అనేకా వైవేదాః అనగా వేదములు నాలుగు మాత్రమే కాదని అవి అనేకములని మాస్టర్‌గారే చెప్పినపుడు దానిని కాదని ఎవరు అనగలరు. మాస్టర్ గారు స్వతహాగా పిరికి చీకటిలో బయటకు వెళ్లుటకు భయపడేవారు. ధ్రువనాడిలో మాత్రము ఇందుకు విరుద్ధముగా శ్రీశౌర్య సరాక్రమః అని ఉన్నది. మరివారికి ఈ పిరికితనమెలా వచ్చిందో ఎవరికి తెలియదు. వారిని గురించిన మరియొక విషయమునాడిలో ఇట్లున్నది. 'నిష్కామాచ్చతృణం జగత్' అనగా కోరికలు లేనందువలన జగత్తును తృణంగా (గడ్డిపరకా) చూచెదరు. మనది ఆ పూర్వయోగము (నూతన



యోగము) కనుక ఈ యోగమును పూర్వపు యోగములతో పోల్చుటకు ప్రయత్నించవద్దు. తత్తతోకాలానుగుణ్యైవ' కాలానికి తగినట్లు ఈ యోగం వచ్చింది. విచారణ అనవరము.

115. ఆయతనవాన్‌భవతి :- బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులలో (త్రిమూర్తులలో) శివుడు సృష్టికర్తకు దగ్గరవాడౌతాడు. ఆయనకు ఒక్కరికే సృష్టి, స్థితి, లయలు అను మూడు లక్షణములున్నవి. 'శివ' శంకరలో ఉన్నవి. అ మంగళములో మంగళము వలె శివునిలో కూడ మంగళమున్నది.

116. కంపల్షన్ (Compulsion) - నిర్బంధము :- ఈ మార్గములో నిర్బంధము అను ప్రశ్నలేనే లేందు. యోగములో చేరమని ఎవ్వరిని బలవంతము చేయకూడదు. మన వద్దకు వచ్చే వారు మనసులో యేమి దాచుకొనకుండా (దాపరికం లేకుండా) రావాలి. కొందరు మాస్టర్‌గారిని పెద్ద మనిషిగా భావించినారు. కొందరు 'ఆరిజన్' (ఆదిమూలము) గా భావించారు. ఏవిధంగా ఎవరు అనుకున్నావారు నిరాకరించలేదు. మరికొందరు వారిని, వ్యాధులునయము చేసేవానిగా తలచినారు. చాలామంది యోగాన్ని మధ్యలోనే వదలివేస్తారని ఆయనకు తెలుసు. వారు తుదిదాకా అనుసరించినా మానుకొన్నా అది దాని ఫలితాలను ఇస్తుంది.

117. జెంటెల్ (శాంతముగల) :- మనము శాంతముగా, సహనంతో ఉండాలని ఇతరులకు ఉపశమనాన్ని కలిగించాలిని, చేసే ప్రయత్నములో అలజడికి లోనుగాక తప్పదు. మనము యోగములో అభివృద్ధి చెందుచున్నకొలది ఆలోచనలు ఫలవంతం కావాలి. మనలో వృద్ధి చెందుచున్న దేమిటో, అది భాగా ప్రత్యక్షంగా కనబడాలి. ఆశక్తి యొక్క సామర్ధ్యము, క్రొత్త రూపాలను సృష్టించటములో, తనకుతానుగా చూపించుకుంటుంది. వృత్తాకారంలో తిరగటంలో, కోణములలో మార్పు, ఏ నిమిషములోనోకాక ప్రతి క్షణంలో కనబడుతుంది. ప్రస్తుతం ఉన్న పదార్థమే, సరళరేఖలో పోతుంటే తిన్నగా పోతుంటే వ్యాధులను కలిగించింది. మార్గమును మార్చండి ఆ వ్యాధులు



TO ORDER A COPY CONTACT J. NARAYANA MURTHY CELL: 9849522671

అదృశ్యమైనట్లు గమనిస్తారు.

118. గాంధిగారిని గురించి :-

సి.ఆర్. (చిత్తరంజన్‌దాస్) స్వాతంత్ర్య సమర ఉద్యమములో పనిచేసిన నాయకుడు. వీరు గట్టిపట్టుదల గల గాంధిగారి అనుచరుడు కూడా. ఐనా మహాత్ముని దైవికమైన పిలుపులో విశ్వాసాన్ని చూపలేదు. గాంధి గారిని పూర్తిగా అనుసరించలేదు. మరియు విమర్శనలద్వారా ఆయన మనోదార్ఢ్యమును కలతపరచినాడు. మనకు మోహన్‌దాస్ కరంచంద్‌గాంధితో ఆంతరంగికమైన సంబంధమున్నది. ఆయన పరిశుభ్రతకు, పరిశుద్ధతకు ప్రతినిధి. (క్లెన్సింగ్ ఏజెంట్). యుద్ధాన్ని మధ్యలో ఏ సేనాపతి ఆపడు. అట్లే గాంధిగారు దేశస్వాతంత్ర్య సమరంలో, ఎన్ని కష్టాలు ఎదురయినా, దైవభక్తి, సత్యము, అహింసలను ఆయుధములుగా గ్రహించి తుదిదనకపోరాడి దేశానికి స్వాతంత్ర్యమును తెచ్చినారు. నెపోలియన్ - నడుస్తున్న యోధుల శవాలను నది మీద మానవ వంతెనగా యేర్పరచినాడు. మనకు మరణ సంభవించక పోవచ్చును. కాని ఆపదలు తప్పవు! నాన్యఃపంథా ఆయనాయవిద్యతీ (పురుషసూక్తము) వేరే మార్గము లేదు. ఆప్రయత్నములో ముందుకు సాగాలని మనఅభిలాష. కొద్ది మంది మహిమగలవారికే సిపాయిలుగా, బాధలను భరించు శక్తి ఇవ్వబడినది. ప్రయత్నములో, పాలు పంచుకొనకుండా ఫలితాన్ని పంచుకోనటం యోగ్యత అవుతుందా? నేను అ విధంగా అనుకోను. 'వి'ని ధన(భర్త) గా కలిగినవారు విధవలు 'వి' అనగా మాస్టర్ గారు.

119. గర్వము :- మీడియమున్తు మాస్టర్ గారి శిష్యులయినందుకు నిజంగా గర్వించాలి. సత్యాన్ని నొక్కి చెప్పటం గర్వింపదగినది. గర్వము ఉండవలసినదేకాని. అది అహంకారము లేకుండా ఉండాలి. దాన్ని ప్రకటించటంలో ఇతరులను గాయపర్చటం ఉండకూడదు.

120. ట్రీట్‌మెంట్‌ను గురించి : ఇది కృతజ్ఞతలు లేని పని. ట్రీట్‌మెంట్ ఇచ్చునతడు, స్వేచ్ఛగా చికిత్సకు తగిన రీతిలో, లేకపోతే, ట్రీట్‌మెంటు ఆధ్యాత్మికంగా కృతజ్ఞత లేని పని అవుతుంది. స్వేచ్ఛకు, విధేయతకు మధ్య సఖ్యత అక్కడ కావాలి. నీపని విధానము నీకు తెలసి ఉంటుంది కనుక, నీ ప్రవర్తన, మధ్యలో స్వేచ్ఛ నీస్వంతమవుతుంది. కరెంటు ప్రసారానికి వాహకంగా ఉన్న రాగితీగతనలో నుండి జరుగుచున్న పనిని తెలిసికొనకలిగినట్లు అయినప్పటికి దైవశక్తికి నీవు సహాయకారిగా ఉంటావు.

121. ఇతర దేశల్లోని అనుభవజ్ఞానమును, జాగ్రతావస్థకు తీసికొని రావటం, దానిని అలా పంపేందుకు తగిన ఉపకరణములు (మెషినరి) లేనందున సాధ్యపడలేదు. వ్యక్తి ఎంత గొప్పవాడయినప్పటికి, తాను సమాధిస్థితిలో పొందిన జ్ఞానాన్ని యథావత్తు, జాగ్రతావస్థకు తీసికొనిరాలేకపోతున్నాడు. ఆలా చేయటానికి, (ఆ ఉపకరణానికి) బీజము వేయబడినది. విత్తనము చల్లబడింది. అది క్రమంగా వృద్ధిపొందుతున్నది.

122. సూక్ష్మమైన పద్ధతులను, అనుభవములను రికార్డ్ చేయటానికి డైరి నిర్వహించాలి.

123. వకీలు (నైజాం) :- ప్రేయర్ వలన ఈయన స్థూల శరీరము గట్టిపడింది. సాధకుల శరీర పరిస్థితులు అనేక రకములు. ఈయన శరీరము ట్రీట్‌మెంట్ పనికి బాగా తగినదిగ తయారయింది. ఎవరైనా అల్పమైన దృక్పథంతో ఇతరులకు వచ్చిన అనుభవాలు తనకు రాలేదని, అదే విషయమును గురించి, తీవ్రంగా (దీర్ఘంగా) ఆలోచించటం మాను కున్నట్లయితే పూర్తిగా ఈ ప్రణాళిక (యోగ విధానము) గొప్పదనాన్ని ఊహించకలుగుతాడు.

124. జీసస్ :- ఆయన జీవించి యుండగానే పరిహసింపబడినాడు. "వైద్యుడు తనను తానే నయం చేసుకుంటాడు. మరితన్నుతాను ఎందుకు రక్షించు కొనలేదు" అని విమర్శించారు. కృష్ణుని విశ్వరూపప్రదర్శనాన్ని, ఇంద్రజాలమనిశకుని. మొదలగువారన్నారు. నమ్మలేదు. శ్రీరామకృష్ణ




TO ORDERA COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

పరమహంస గొంతునొప్పిని గురించి, అజ్ఞానులైన ప్రజలు ఇలా అన్నారు. "తనగొంతు నొప్పిని నయము చేసికొనలేనివాడు, ఇతరుల బాధలను నయము చేయకలిగిఉండలేడు" ప్రజల నమ్మకమింతే!

125. కేలెండర్‌ను గురించి :- 'డిశంబరు' - 'డెసి' అనగా పది డిశంబరు అనగా 10వ నెల. మొదట సంవత్సరము మార్చి నెలతో మొదలయ్యేది. ఈ పద్ధతిలో సెప్టెంబర్ - 7వ నెల, అక్టోబరు 8వ నెల, నవంబరు 9వ నెల, డిశంబరు 10వ నెలగా ఉండేవి. జీసస్ డిశంబరు నెలచివరలో పుట్టినాడు. కనుక క్రిస్టమస్ (క్రీస్తు జన్మదినం) తరువాత కొద్దిరోజులకు ప్రారంభమయ్యే జనవరి నెలను నూతన సంవత్సర ప్రారంభనెలగా గమనించటం జరిగింది. అయినా కూడ నెలల పేర్లు మాత్రము మార్పు చేయబడలేదు. అందువలన 10వ నెలగా ఉండే డిశంబరు 12వ నెలగా మారింది. ఒకప్పుడు నెలల పేర్లు, వారముల పేర్లు. అన్ని దేశముల ప్రజలకు ఒకే విధంగా ఉండేవి. తరువాత అవి మార్పు చేయబడి, అన్ని దేశముల వారు జనవరి నుండి డిశంబరు వరకు సంవత్సరముగా అనుసరించి క్రీ॥ శకమును అంగీకరించారు.

126. యోగానందమును గురించి :- 'యోగము దానంతట అది మంచిదే ఆనందము కూడ దానికది మంచిదే. ఈ రెండు కలిపి నట్లయితే యేమవుతుంది? యోగానందమును, యోగానందములో చూడవలెనని ఆశిస్తున్నాను.

127. సల్ఫర్ (గంధకము) యొక్క గుణము ప్రకాశించుట (బ్లేజింగ్) మెర్క్యురి - పాదరసము - దీని గుణము విస్తరించుట, లేక పైకి వ్యాకోచించుట. మెర్క్యురి - శక్తి -ఇది ఆయుర్వేద శాస్త్రము ప్రకారము తయారుచేయు - మకరధ్వజము అను మందులో నున్నది.

86 నం. ప్రక్రియను గురించి. "సుపీరియర్ మోన్యుఫేక్చర్ మెర్క్యురి"





1870 సం॥ పూర్వము ప్యూర్ సల్ఫర్, ప్యూర్ మెర్క్యురి ఈ విశ్వములో ఏర్పడియుండలేదు. అనగా ఆ పదార్థములు లేవు. The Quality of Mercury is rising (పైకి పోగలుగుటకుగుణము) Mercury (మెర్క్యురి) = బుధగ్రహము బుద్ధికి అధిష్టానదేవత. గ్రీకుల పురాణావాఙ్మయములో 'మెర్క్యురి' దేవదూత (Messenger of Gods). శుద్ధి చేయబడిన మెర్క్యురి, సల్ఫర్‌ల కలయిక వలన బంగారము ఉత్పత్తియగును. మెర్క్యురి - పురుషులకు సంబంధించినది. సల్ఫర్ - స్త్రీలకు సంబంధించినది. శుద్ధి చేయబడిన వీటి కలయిక వలన మానవరూపనిర్మాణము జరుగును. సూచన ప్రాయంగా 'బంగారము' అని తెలుపబడినది.

128. 12.5.1933 శ్రోత్రీయుడైన పెద్దమనిషి (వేదాధ్యయనము చేసిన పండితుడు) వేదము వల్లె వేస్తుంటే (వేదగానం) వారి ముఖములో బ్రహ్మతేజస్సు ఉట్టి పడుతుంది.

129. యోగవర్కింగ్ :- ప్రస్తుతదశలో ప్రతి పని వెనుక నున్న కారణములను అడగవద్దు (వెతకవద్దు). శరీరములోని ఒక భాగం చల్లగా నుండి, మరియొక భాగం వేడిగా ఉండటం కన్నా చాలా, చాల ఆశ్చర్యకరమైన విషయాలు వర్కింగ్‌లో జరుగుతుంటాయి, స్త్రీ, పురుషుల అవయవములు ఒక్కరిలోనే ఉండే అవకాశాన్ని నేను చూపించాను.

130. ప్రేయర్ (ప్రాక్టీస్) : ప్రేయర్‌లో కళ్లు మూసుకొని ఉండటంలో కళ్లు తెరచి ఉండటంలో కొద్ది తేడా ఉన్నది. కనులుమూసికొని ఉన్నప్పుడు తెలుసుకునే శక్తి లేక చూడగలశక్తి (పరిశీలనాశక్తి) ఎక్కువగా ఉంటుంది. ఇంతకు మించి తేడా ఏమియునులేదు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY, CELL: 9849522671

131. షట్చక్రములు :- వెనుకటి యోగములలో షట్చక్రముల వైఖరి ప్రాముఖ్యతను గురించి విపులీకరించబడింది. కాని మన ప్రాక్టీస్ వలన వాటి నిర్మాణము, ఆకారము, వాని పని, మార్పుచేయబడును. నూతన యోగవిధానములో ఆరు చక్రములను మార్చి (తుడిచివేసి) కొత్తవాటిని నిర్మించటం జరుగుతుంది.

132. మిమ్ములను యోగగమ్యము వైపు నడిపించుకొనిపోయే విధానమును గురించి ఒక ఉదాహరణ చెపుతాను. మీరందరిని ఒక రైలులో కూర్చొనపెట్టి తీసికొనిపోతున్నాను అనుకొనండి. మీరందరు ముందు పెట్టెలలో ఉంటారు. నేను మీకు గార్డియన్ (గార్డు)ను కనుక నాపెట్టె గార్డు పెట్టె తప్పనిసరిగా చివరకే వస్తుంది. బండిని సురక్షితంగా గమ్యము చేరటానికి బాధ్యుడు 'గార్డు' కదా. అనగా మిమ్మలిని గమ్యస్థానాకి సురక్షితంగా చేర్చే బాధ్యతనాది.

133. కొత్తగా యోగంలో చేరటానికి వచ్చే వారిని, సంభాషణతోగాని, వాదనతోగాని, ఒప్పించవలెనని ప్రయత్నించకండి. అది వృధా. అది మీశక్తిని వ్యయం చేస్తుంది.

134. ఒలిడియర్ 3 :- "డిప్ డీప్" అనునది ఒక సూత్రము (ప్రిన్సిపుల్, నిల్, నన్, నాట్ లెవెల్స్, ట్రూత్ లెవెల్" కు అవతల (ఆ లెవెల్‌ను దాటి) వున్నవి. అవి మేటర్ (పదార్ధము) యొక్క (రూట్) మూలమునకు చేరియున్నవి. నిల్, నన్, నాట్ మూడు దశలు (అంతస్తులు) ఉన్నవి. వాటిలో 'నిల్' చివరిది. అవి రూపమును నిర్గుణము నుండి సుగుణమునకు మార్చు అంతస్తులు. ఒలిడియర్-3 'ఆజ్ఞ' సెంటర్‌లో పనిచేస్తుంది.

135. ఎం.కె.గాంధి (మోహన్ దాస్ కరంచంద్ గాంధి) తనకు ఆధ్యాత్మికమైన ఆహారము ఇవ్వమని ప్రార్ధన చేసేవారు అది మన వలన మాత్రమే సప్లయి కావలసియున్నది. ఆయనకు ప్రకృతి సంబంధమైన ఆహారము అవసరము లేదు. ఒక ప్రయోగము కోసం క్రైస్ట్ ప్రయత్నించెను



(ప్రార్ధించెను). అది ఆయనకు సప్లయ్ చేయబడెను. అదే విధంగా ఎం.కె.జి.కి కూడ. గాంధిగారు ఒకసారి 21 రోజులు ఉపవాసదీక్ష పూనెను. ఆన ఉపవాసదీక్షను గురించి గాంధిగారు చెప్పినది (స్టేట్‌మెంట్స్) చదవండి. ఈ 21 రోజులలో దివ్య దర్శనము కోరుకుంటున్నాడని మీరు ఊహించకలుగుతారు. దానిని గురించిన మరికొన్ని విషయాలున్నవి. వాటిని ప్రస్తుతం మీకు చెప్పలేను. కొంతకాలం తరువాత చెపుతాను. అయితే దానిలో మనస్థితి యేమిటి? ఆయనను, ఎవరైనను అర్ధం చేసుకొనగలవారున్నారా అంటే అది మనమే. అయన శరీరానికి మరియొక పని (స్వాతంత్ర్య సమరము) లేకపోయినట్లయితే, గాంధిగారు శరీరము నాశనమయ్యేదికాదు. ఉన్నవాని (భాగ్యవంతుని శరీరములోని ఆహారము లేనివాని (బీదవాని)కి మార్పుచేయబడినది. ఇలాంటి సంఘటన కుంభకోణములోను, ఒంగోలులోను చూపబడినది. గాంధిగారి ఉపవాసదీక్ష ముగింపు మన యోగారంభము ఒకేసారి అనగా 1910 మే 29న జరిగింది.

136. మనకు వచ్చే వ్యాధులన్ని, సాంకేతికంగా చెప్పాలంటే 'శ్వాస' వలన కలుగుచున్నవి. అనగా కొన్ని గ్రహములు విడిచే శ్వాసవలన - గ్రహములు విడిచే శ్వాసను మనము పీల్చుచున్నాము. పుట్టుక సమయములో లోపలికి పీల్చుచున్నాము. ఈ మార్గము పనివిధానము వలన ఆగ్రహముల శ్వాసయొక్క ఫలితములను మనము మార్చవలెను. ఆనిశ్వాసలను మనము శ్వాసించకుండా మనము స్వయం సంపూర్ణంగా, స్వేచ్ఛగా, తయారవుతాము, అప్పుడే మోక్షము. ఇది ఒక చక్కని సాధన.

137. గాంధీగారి నిరాహారదీక్ష :- మే నెల 1వ తేదీన ప్రారంభించాలని ముందుగా అనుకున్నా 8వ తేదిన ప్రారంభించటం జరిగింది. దీక్ష 28వ తేదిన కాన ఆతరువాత గాని ముగింపు కావల,. కాని 29వ తేదీననే, అనగా మన యోగము ప్రారంభమైన రోజుననే దీక్ష ముగిసింది. ఇప్పుడు (1933) ప్రారంభం నాటి నుండి 23 సం॥ గడిచినవి. రెండు పదుల గ్రేడులు పూర్తి అయి మూడవ గ్రేడ్‌లో 3 సం॥లు. ఈ విధంగా నాల్గవ గ్రేడ్‌లో (1940-50 మధ్య) మన



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

యోగ డెవలప్‌మెంట్‌లో గాంధీగారి ఉద్యమములలో ఏదో ఒకటి తప్పక జరుగుతుంది. మనము తప్పక చూచి తీరాలి. ఇప్పటికే గాంధీ మన మార్గము ఈ మార్గము వల్ల ప్రభావితుడవుతున్నాడు. బహుశః దీక్ష ఉన్నత స్థితిని పొందే సమయానికి పూర్తిగా ఈ మార్గమునకు ఆకర్షితుడు కాగలుగుతాడు.

138. ది.8.5.1933 ఫ్లో (శక్తి ప్రవాహము) :- శక్తివంతమైన ఫ్లో మొదటి సారి 1913లో వచ్చింది. ఈ విధమైన ఫ్లో మళ్లీ రావటానికి చాలకాలము పడుతుందని కనుక మీడియమ్స్ ఈ అవకాశమును పోగొట్టుకొనకూడదని కె.ఎం.గారు చెప్పినారు. ఆ ఫ్లో తిరిగి ఇప్పుడు రిసీవ్ చేయబడుచున్నది. కనుక ప్రతివారు దీనిన ఉపయోగించుకొనవలెను.

139. ఆర్య సమాజము - వీరి పద్ధతిలో విగ్రహారాధన లేదు. అందువలన ఈ సంఘము జనులను ఆకర్షింప లేకపోయినది.

1) రమణ మహర్షి సంఘము, 2) రాధా స్వామి సత్సంఘ్ (రాధా-ధార ప్రవాహము) - ఈ రెండింటిలో ప్రాక్టీస్ (ధ్యానము)లో ప్రకంపనలున్నవి. వీరిది ఒక వాస్తవమైన తరగతి వర్కింగ్.

3) థియోసాఫికల్ సోసైటి (దివ్య జ్ఞాన సమాజము) : ఈసంఘము వారికి ప్రకంపనలు సిద్ధాంతములోనే యున్నవి. (ఊహలలోనే ఉన్నవి) అనగా ప్రాక్టికల్‌గా వీరికి ధ్యాన సమయములో వైబ్రేషన్స్‌లేవు. మొదటి రెండు సంస్థలు స్వామి వారు జన్మించిన తరువాత వచ్చినవి.

మన్నా (దివ్య ప్రసాదము) అనగా ఆంబ్రోస్ (అమృతం) మన్నా అను మాట బైబిల్‌లో కూడ ఉన్నది.

140. పరిపూర్ణ నిశ్చలత్వము :- అలలు లేని మానసిక స్థితి గూడ మంచిదే. అలలు లేచినపుడే ఆలోచనలు కలుగుతవి. కూర్చొని ప్రాక్టీస్ చేసే సమయములో నిద్ర ఎవరికి రాదు. అది వర్కింగ్ అయివుంటుంది. నిద్ర అంటే కండరములు పట్టు సడలటం. నరముల ఒత్తిడివలన సాధారణంగా (సహజంగా) తల ఓర్సు కుంటుంది మరియు వీపు మీద సమంగా ఆధారపడి ఉంటుంది. మేల్కొని ఉన్న స్థితిలో వెన్నెముక శ్రమకు గురిచేబడుతుంది. నిద్రలో ఇవి పట్టు సడలి ఉంటవి (రిలాక్స్) తల, వెన్నెముక విశ్రాంతిలో ఉంటవి.



141. ప్రస్తుతం మనం చూస్తున్న వర్కింగ్‌లోని వ్యత్యాసములు (తేడాలు) గతజన్మలోని కార్యముల వలన (ఆధ్యాత్మిక సాధనలలోని తేడాలు) సంభవిస్తున్నవి. రాజయోగి తన అంగవిన్యాసములతోనే ప్రశాంతమైన వర్కింగ్ పొందుతాడు.

**భారతదేశ స్వాతంత్ర్య సాధనము గురించి :**

142. 'వెడ్జ్ వుడ్ బెన్' వివరణ రీత్యా, రాష్ట్ర పాలన, అధికార హోదా క్రియలోనే వున్నది. కొంతవరకు ఆయన మాట సత్యమే. రానున్న కేంద్రము బాధ్యత, ఆ కేంద్రము బాధ్యతతోనే పలుచబడటమో, లేక సమానాధికారముగల పరిపాలనగా మారవచ్చును. కొంతవరకు స్వాతంత్ర్యము వస్తుంది. అప్పటికి మనకు స్వాతంత్ర్యము (యోగసిద్ధి)వస్తుంది.

143. విస్తరింపచేయండి. కాని వివేచనతో మాత్రమే. నేను మిమ్మలను ఏవిధంగా డెవలప్‌చేస్తున్నానో గమనించండి. శారీరక బాధలు కలిగినపుడు నన్ను తలచుకొని కొద్దిగా విభూతిని, శరీరములో బాగుచేయవలసిన భాగమమునకు పూయండి. అంతా చక్కబడుతుంది.

144. మాస్టర్ గారి గైడెన్స్ లేకపోయినట్లయితే, మనము ఎందుకు పనికిరాకుండా పోయేవాళ్లము. మనము మనకన్న బీదవారితో పోల్చుకొని తృప్తి చెందాలి. నేను గట్టిగాను లేను. మునిగిపోవటము లేదు. తేలుతూ పోయేందుకు ప్రయత్నిస్తున్నాను. అదే ఉండవలసినతీరు.

145. 'మాస్టర్' ఆదిగా మారినట్లయితే (మారితే) మానవుడు ఎందుకు కాకూడదు. ఒక్క మనిషి మారితే, మానవులందరు ఎందుకు మారకూడదు. దశలువారిగా మరియొకరికి వెలుగుచూపేటందుకు అది మొదలవుతుంది.

146. టి కోర్సు : ఇది మానవునిలో పెనుమార్పు చెందించే కోర్సు.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

కుండలినీల పరిణామమును, అవి మానవ శరీరములను నిర్మించు విధానమును తెలుపును.

147. పతికూడ, ఇంద్రిత శుక్రలాగ చూపించబడింది. 62 దశల తరువాత బ్రహ్మ ఇత్యాదులు వస్తారు. యం.టి.యె. - మాస్టర్‌టరస్ట్ ఆది, యం.టి.యే. - మేన్‌టరన్డ్ ఆది.

148. తెల్లని వెలుగులోని ఏడురంగులు సప్తలోకాలతో సంబంధము కలిగియున్నవి.

149. నిన్ను నీవు తెలుసుకో :

మన ఆంతరంగికమైన ఆలోచనలలో శుద్ధత్వం ఉండాలి. ఆ ఆలోచనలు నెరవేరడానికిగాని, లేక వాటిని ప్రకటించటానికి గాని, నిన్ను నీవు తెలుసుకోవాలి.

150. భవిష్యత్తును తెలుసుకోవటం సులభం. భౌతికంగా మనకు సంక్రమించే వ్యాధులు, ముందుగా లింగశరీరములోను (యాస్ట్రల్‌బాడి) తరువాత సూక్ష్మశరీరములోను (ఈథరిక్‌బాడి) అనుభవించబడుతవి. కొంత నియమిత కాలము తరువాత ఆ బాధలు భౌతికరంగములో (శరీరములో) అనుభవింపబడుతాయి. సూక్ష్మశరీరం వర్కింగ్‌ను కనుగొనగలశక్తితో, అది పయనించే కాలాన్ని తెలుసుకొనకలిగితే, ఆ వ్యాధి ఎప్పుడు సంభవించేది మనము ముందుగా చెప్పకలము.

151. ఈథరిక్ : ఇది భౌతికమునకు నకలు. దీనినే యాతనాశరీరమని కూడ అంటారు. ఎందుకనగా, భౌతికశరీరము అనుభవించే బాధలన్నింటిని, భౌతికాన్ని అంటె పెట్టుకొని యున్న ఈ శరీరము కూడ అనుభవిస్తుంది కనుక సూక్ష్మశరీరము, లింగశరీరము, భౌతికము నుండి వాటంతటఅవి విడిపడి పోయేశక్తి సామర్థ్యములు కలిగియున్నవి. అన్ని శరీరములలోను భౌతిక శరీరము చాలా ముఖ్యమైనది. ఒక విధంగా అన్ని శరీరాలు దీనిలో ఉన్నవి. గట్టి (దృఢమైన) కృషి కోసం శ్రీమహావిష్ణువు కూడా భౌతికరూపం తీసికొనవలసివచ్చింది.



152. కిరణములు (Rays) - వీని దశలు 1. ప్రవేశ (లోనికి జొరబడుట) 2. గతి (పొడిగించుట - పెంచు) 3. వ్యాపిత (విస్తరింపచేయుట).

153. ట్రీట్‌మెంట్ : పేషెంట్ యొక్క లగ్నమును ఇంగ్లీషు తేదీల పద్ధతిలోగాని, మరే ఇతర పద్ధతిలోగాని నిర్ధారించండి. రవి గ్రహస్థితిని గుర్తించండి. సింపుల్ (సింపుల్, ఆర్డర్, హోలర్ మొదలగునవి రాశుల పేర్లు) నుండి ప్రారంభించి ట్రీట్‌మెంట్‌లో దానికి సరిపడిన మాటను (రాశిపేరు) ను ఉచ్చరించండి.

20.8.32 :- పదముగ్గురు (13) సూర్యులు లేక 13 నెలలు.

154. కుంభకోణం మాస్టర్ గారు (సి.వి.వి. గారు) బోర్డు మీద వ్రాస్తూ వ్రాసుకోండి అన్నారు.

60 సెకండ్లు - 1 నిమిషమునకు సమానము.
60 నిమిషములు - 1 గం॥ సమానము
24 గంటలు - 1 దినమునకు సమానము
30 దినములు - 1 నెలకు సమానము
2 నెలలు - 1 ఋతువునకు సమానము
(ఈ పట్టిక మాస్టర్స్ నోట్సులో కూడ ఇవ్వబడినది.

155. ద్వాదశరాసుల వివరణ.

'బీటర్' మృదంగవాయిద్యంతో సమంగా 17 సంవత్సరాలను ప్రకటిస్తుంది.

ఆరి మెయిన్ - 1
దాని సబ్ డివిజన్లు
సిగ్నర్ - సింపుల్
ఆర్డర్ - హోలర్
బ్రిక్సర్ - వార్డర్
వెండర్ - కాలర్



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

ట్యూటర్ - హస్బర్

బీటర్ - వైటర్

వెయ్‌టర్ - కోర్సు 11 సం॥లు, కనుక కొందరు మీడియములు

1922 + 11 = 1933 నాటికి యోగ సిద్ధి జరుగగలదని వివరించారు.

(మాస్టర్ గారి నిర్యాణము తరువాత 11 సం॥లు)

మరియొక అభిప్రాయము

'టీన్స్' - యుక్త వయస్సును అనగా 17 సం॥ సూచించును. అనగా స్వతంత్రమైన పని - కనుక యోగము ప్రారంభమైనపుటి నుండి 17 సం॥లకు యోగము సిద్ధించును. అనగా 1910 + 17 = 1927.

156. కాస్మిక్ రే :- సూర్యోదయ సమయమున సూర్యునితో ఉదయించే కిరణాలు. ఈ కిరణములు భౌతిక రూపమును మార్చకలదని శాస్త్రజ్ఞుల అభిప్రాయము. 'ఈ క్రొత్తజీవనతరంగం' ఆకస్మికంగా - -ట్రిపుల్ యూనిట్ గ (ఒకటిగ) పరిగణింపబడినది. (ట్రిపుల్ అనగా కె3 "జిజ్ఞాసువులకు సూచన" ఇన్‌ఫర్మేషన్ ఫర్ ఇన్‌క్వైరర్స్ - అనే వ్యాసము చదవండి, వ్రాసుకోండి. ఇప్పుడు కాకపోయినా, తరువాత తరువాత మీకు బాగా అర్థమవుతుంది. బ్యాంకులో డిపాజిట్ అని చెపుతుండేవారు. మనలో కొన్ని సెంటర్స్ ఫారం అయితేకాని అర్థంకావు. బాహ్యలక్షణాలను చూపి, నేను చేయవలసిన వర్కు నాకు (ఎం.ఎన్) 1927లో తెలిసినది. అప్పుడు నేనొక పనికిమాలినవాడిని. నాకు ఉన్న అర్హతలు వాగ్దానమును నెరవేర్చుకొనే లక్షణము నాలో వారి యందుకల (మాస్టర్ గారి యందుగల) సంపూర్ణమైన విశ్వాసము. కె4 లోని 6వ స్క్వేర్‌లో యేర్పడిన ట్రిపుల్ 'ఇ' నేను.

157. కాంట్రాక్టు 1. ధనాన్ని ద్వేషించకూడదు. 2. బంగారం కోసం వెదకకూడదు. 3. ఎవరినైనా, వారి కోరికకు వ్యతిరేకంగా బలవంతం చేయటం గాని, వారిపై పలుకుబడిని ఉపయోగించటం గాని చేయకూడదు. నాతో సరిపోల్చుకునే వారిని అనగా నాతో సరి సమానమైన శక్తి గల వారిని, నేను



కోరుకుంటున్నాను.

158. రూల్ ఆఫ్ స్క్వేర్స్ :- ఒక సంఖ్యను అదే సంఖ్యతో రెట్టింపు (గుణించే) చేసే పద్ధతి. '2' సంఖ్య సంకల్పంగా రూపొందితే అది $2^{2}$- (4) గా ఫలితాన్ని కలిగి ఉంటుంది. కె.ఎం.గారు ఒకసారిలా అన్నారు. " నా మీడియమ్స్‌లో 7 (ఏడుగురు) 'డెవలప్‌మెంట్' అయినా , మొత్తాన్ని ఒక నిమిషంలోనే చూపించబడగలదు. నేను 7 గురితోనైనా మేనేజ్ చేయగలను (నిర్వహించకలను). మన మీడియములలో కొందరైనా కలిసి ఒకటిగా పనిచేస్తే నన్ను క్రిందికి తీసికొని రాగలరు. (మాస్టర్ గారు యడమైంటైన్ వాల్‌ను దాటి అనంత ప్రాణ వైపు 4వ కార్డినల్ పాయింట్‌ను స్థిరపరచటానికి వెళ్లియున్నారు. ఆ పాయింట్ ఫిక్స్ అయితే నాట్ (0) ఫార్మేషన్ పూర్తియగును. తిరిగి కాస్మాస్‌కు వారు వచ్చినపుడు యోగము సిద్ధించును. కనీసము 7 గురు మీడియమ్స్ కలిసిపనిచేస్తే, మాస్టర్ గారిని త్వరలో క్రిందికి తీసికొనిరాగలరని భావము).

159. కె.యం.గారి సతీమణి వెంకమ్మాళ్, తనకు నగలు కావాలని వారిని అడుగగా, మాస్టర్‌గారు ఎం.టి.యే. గారిని అడగమని సలహాఇచ్చారు. అనగా ఆమె ఆయనను బాధించకూడదని అర్థము. మేము కూడ స్వామి వారిని ఇంకొక విధంగా విసిగించేవారము. శ్రద్ధగా ప్రాక్టీస్ చేస్తున్న వారికన్నా, యోగాన్ని వదలి వేసినవారే మంచి స్థితిలో నున్నారని వారితో చెప్పినాము. అప్పుడు వారిలా అన్నారు. నాకంటె మంచి స్థితిలో ఉండాలని మీరెందుకు తొందరపడాలి. యోగ డెవెలప్‌మెంట్‌ను లౌకిక సుఖములతో Material Benefits తో ముడిపెట్టకూడదని భావము. ఆరి కోర్సులో ఒక ప్రార్థన ఉన్నది. అది మనకు బంగారము చేయగలశక్తిని ఇస్తుంది. కాని దానిని (ఆశక్తిని)



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

మీరు ఉపయోగించకూడదు. రానున్న కాలంలో ఇది మీకు తెలియచేయబడుతుంది. దాని వెనుకనున్న ఉద్దేశమేమిటంటే, ఏ ఒక్కరు కూడ, సృష్టిధర్మాలను అతిక్రమించి యేపనియు చేయకూడదు. బంగారము అను అర్ధము వచ్చు ఒక శబ్దమున్నది. ఆ సమాధిలేక ధ్యానమునకు 'ఆరి' (Avri) అని పేరు ఆరి లేక ఆరమ్ అంటే బంగారము. బ్రహ్మ హిరణ్య గర్భుడు బంగారము మొదలగు పర్యాయపదములు ఈ శబ్దము నుండియే వచ్చును. (హిరణ్యము)

160. శిశువునకు స్థూలజన్మకు ముందు సూక్ష్మజన్మ ఉంటుంది. అనగా జన్మకు రాబోవు జీవుడు రాశి చక్రములోని 12 రాశులను ఒకసారి చుట్టివచ్చిన తరువాతనే భూమిపై జన్మకు వచ్చును. సూక్ష్మజన్మతరువాత మాతృగర్భ ప్రవేశము. మాతృ గర్భములో కూడ 12 రాశులున్నవి. తల్లి గర్భములో 12 రాశుల అనుభవాన్ని 12 నెలలో పొందుతాడు. ఇవి 12 రకములైన ధ్యానములు (సమాధులకు) అనుగుణంగా ఉంటవి. మొదట మేషరాశి సంచారము. దానిలో చక్రములాగా తిరిగి పూర్తి చేయటం జరుగుతుంది. ఇట్లే మిగిలిన 11 రాశులలో తిరిగిన తరువాత ఒక చుట్టు (సర్కిల్) పూర్తి ఔతుంది. ఇట్లు మాతృగర్భములో కూడ, రాశిచక్ర సంచారము యొక్క అనుభవము పొందుతుంది.

161. 20.8.1932 - ట్రిపుల్

మేషలగ్నంలో ప్రథమ పాదమైన చిత్తానక్షత్రము నందు జన్మించుట. చిత్త నక్షత్రము మొదటి 2 పాదాలు కన్యారాశికి మిగతా 2 పాదాలు తులారాశికి చెందును. తులా రాశిలోని మొదటి డిగ్రీ, మేషరాశిలోని మొదటి డిగ్రీకి తిన్నని సరళరేఖ (Straight line)లో (180 డిగ్రీలలో) ఉన్నది. ఒక రాశి నుండి ఆ రాశికి ఎదురుగా నున్న మరియొక రాశికి కిరణం ప్రసరిస్తుందనే సిద్ధాంతము ప్రకారము ఈ మార్గాన్ని అర్థము చేసుకోవాలి. మాస్టర్ వారి రూపనిర్మాణం (moulding) జరిగినది చిత్తా నక్షత్రములో (మేషరాశి ప్రథమాంశంలో 1st



point of Aries) ద్వాదశ రాశుల సిద్ధాంతము ప్రకారము ట్రిపుల్ మానవ శరీరంలోని 12 అంశాలను స్పృశిస్తుంది (తాకుతుంది) అంటే యేమిటి? ఆదిలో శక్తి సర్వవ్యాపకముగా ఉండేది. అది కొన్ని పాయింట్ల వద్ద కేంద్రీకృతమయింది. ఆ పాయింట్లలో మొదటిది 'చిత్త' (అనగా ప్రస్తుతం 'చిత్త' ఉన్న స్థానము). మొదటగా స్థానాలను గుర్తించటం ప్రారంభమై, తర్వాత పని విధానము జరిగింది. అనగా ప్రథమంగా చిత్త మొదటి సూక్ష్మస్థితిలో ఈ గుర్తింపు (1st marking) జరిగింది.

162. ఇది యుగసంధి అందువల్లనే ఈ సంక్షోభం. తర్వాత నవ యుగం వస్తుంది.

163. అగ్ని యొక్క ప్రజ్వలనమే యోగం. అందువలన ఇది తప్పనిసరి.

164. సాధకులకు ఉపాసనా దేవతలుండవచ్చును. ఆ దేవతలే సాక్షాత్కరించి, ఈ యోగాన్ని ఆశ్రయించమని సలహాయిస్తారు.

165. కొద్దిగా అభివృద్ధి చెందితే, మీరు నా రూపాన్ని, మాస్టర్ వారి రూపాన్ని చూస్తారు. అంతేకాక వారిసాన్నిధ్యాన్ని చూస్తారు అనుభవిస్తారు. ఆ అనుభవాలను కపటమార్గదర్శనాలు (ట్రిక్ యాక్టివిటి) అంటారు. అయితే వాటి విలువ వాటి కున్నవి.

వర్కింగ్ విధానము - ఈ విధానములో రెండు దశలున్నవి.

1. ఇతరులను ఇది కనిపెట్టటం.

2. తనను తాను కనిపెట్టటం.

సత్యముతో చేసే ప్రయోగాలు ఎప్పుడు తప్పిపోవు.

166. ఈ ఉద్యమమం విజయవంతంగా పూర్తి కావటానికి అనుదినం ప్రయత్నము జరుగుచున్నదని ఆశిస్తున్నాము. మాస్టర్ వారు వారి జీవితకాలంలోనే దీనిని పూర్తి చేయాలని తలచారు. అందువల్ల జరిగే పర్యవసానంవల్ల మేలు కంటే కీడే అధికంగా జరుగునని గ్రహించి, ఆ ప్రయత్నం వాయిదావేశారు. పృథ్వి (భూమి) తట్టుకోలేకపోవటం వల్ల,



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

అలాచేయవలసిన వచ్చింది. సత్యంతో చేసే ప్రయోగాలు ఎన్నటికి అపజయాన్ని కలిగించవు.

167. ట్రిపుల్ పైన విరాట్ ఉన్నది. విరాట్ యొక్క సింబల్ (చిహ్నము చుక్క (డాట్). ట్రిపుల్ యొక్క గుర్తు త్రికోణం లేక ట్రయాంగిల్ (△). 188 సంవత్సరాల కోర్సును ఒకే రాత్రిలో పూర్తి చేసే అవకాశమన్నది. అయితే అందుకు తగిన వాతావరణం అనుభవించే సమర్ధుడైన వ్యక్తి అవసరం.

168. 20.8.1932 - ట్రిపుల్ - త్రిమూర్తి జన్మలెత్తాడు.

ప్రతి వ్యక్తి ప్రయత్నించి, తన పనిని తక్కువ వ్యవధిలో నెరవేర్చుకుంటాడు. అవతార పురుషులు దైవాంశసంభూతులు ఈ అనుభవాన్ని (జన్మానుభవాన్ని తప్పించుకోలేరు. కాకపోతే, సమాధి లేక ధ్యానకాలాన్ని 188 సంవత్సరముల నుండి చాలా తక్కువ కాలానికి తగ్గించు కొనకలుగుతారు. కనుక పెద్దల వాక్యానుసారము 'రాశి' అంటే 'ఆకాశం' గాని ఆకాశభాగం కాని కాదు. రాశి చక్రములో (ZODIAC) లో చివరివి 11,12 స్థానాలు ఈ రెంటిలో 11వ స్థానం 12 సంవత్సరములలోను, 12వ స్థానం 17 సం॥లలోను ట్రిపుల్ వల్ల పూర్తిచేయబడినవి. 11వ ఇంటిని గురించి సాంకేతిక భాషలో (BYME) నా వల్ల (K.M.) అని 12వ స్థానాన్ని గురించి (ఇంటి గురించి) నీ వల్ల (యం.యన్.) అనే రెండు దశలను కలిపితే 12 + 17 = 29 సంవత్సరాలు అగును. 1910లో యోగము ప్రారంభం నుండి 29 సం॥ల కాలాన్ని కలిపితే 1910 + 29 = 1939వ సం॥ అయితుంది. నాకు తోచిన ఈ విషయాన్ని మిత్రుడు K.S. కు వివరించి చెప్పాను. ఇది చాలా కాలం క్రిందటి విషయం అయితే దాని అర్థం ఇప్పటికి తెలిసింది. 188 సంఖ్యను నెలలుగా (మాస్టర్ గారి విషయంలో) భావిస్తే పరిసమాప్తి కాలం 15వ సం॥ల 8 నెలలవుతుంది. 1922 మే నెల నుండి లెక్క కడితే 1922 + 15 మా 8 నెలలు = 1937 సం॥ 8 నెలలవుతుంది. (యోగ సిద్ధి కాలమును గురించి అంచనా).

169. ఆపద - రక్షణ :- కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే కొన్ని సెంటర్లు యేర్పడుతాయి. బహుశః అటువంటి సందర్భాల్లో ఒకటి 'ఆపద'.



కుంభకోణం యోగశాలకు నిప్పంటించి గుగ్గిలంచల్లి అందరిని భయకంపియలైన సమయంలో మాస్టర్ వారు మీడియమ్స్‌కు ప్రాక్టీస్ ఇచ్చారు. రెండవ విషయమేమిటంటే మీకు లభ్యమైన దానితో మీరెందుకు తృప్తి చెందరు? మీకేమిటి కొరత? ఇది ఒక పోరాటం కావాలని మాస్టర్ వారు మీడియమ్స్‌తో అన్నారు. (మాస్టర్ వారి దృష్టిలో పోరాటం అంటే మన పురోభివృద్ధికి అడ్డు వచ్చే విషయాలని అర్థము) మీ పోరాటంలో తప్పకుండా మీకు సమాధానం లభిస్తుంది. డైరెక్ట్ లైను విధానం క్రింద రాబోయే సృష్టి పరిణామంలో డబ్బుతో అవసరం ఉండదు. ప్రతి వ్యక్తి బాధ తదితర వ్యక్తికి పంచిపెట్టబడుతుంది. బాధ పడుతున్న యే వ్యక్తి బాధయినా, ఇతరులకు ప్రకంపనాల ద్వారా చేరి అందరిలో అది రియాక్టవుతుంది. సహకారం (Cooperations) అంటే ఇదే మాంసాహారశరీరాలు సున్నితమైన ఈ ప్రకంపనలను గ్రహించలేవు.

170. O.M. గారి సూక్తులు :

1. అంతము గల బాష, అనంతమైన విషయాలను ప్రకటించలేదు. అవి బాషకు అందని విషయాలు

2. తెలుసుకొనవలెనను తృష్ణ సాధకుని జీవితంలో చాలా అవసరమైన దశ.

3. అంతిమ లక్ష్యం యేమిటి? అల్టిమేట్‌ను (Ultimate) (తుదిని) తెలుసుకోనటం ఎట్లా? సాధన వలన.

4. చిన్న బిడ్డ చేష్టలు (convulsions) తేలుకాటు - లను ట్రీట్‌చేయటానికి, అందరు మీడియమ్స్‌కు అనుమతినిచ్చారు.

5. మాస్టర్ సి.వి.వి తన పూర్ణ దృష్టిని, ఇతరులు భరించలేరనే భయంతో దృష్టి లోపాన్ని (మెల్లకన్ను) సాధన చేశారు.

6. ఆది నుండి వచ్చిన శక్తి తెలివైనది. అది పొరపాట్లు చేస్తుందని అనుకొనటం, మన ఆజ్ఞానాన్ని ప్రకటించటం అవుతుంది.



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

7. మహోత్కృష్టమైన, మహిమాన్వితమైన రూపము భూమి మీద ఇంకాయేర్పడలేదు (ప్యూర్ మెత్రిలైఫ్ రూపము)

8) ప్రతివ్యక్తి 360 డిగ్రీల చక్ర భ్రమణాన్ని. అనేక జన్మల్లో పూర్తి చేయవలసియున్నది.

9) చికాకు చెందకండి, యోగ వర్కింగ్ అనేక విధాలు. కొందరకు మత్తు వస్తుంది. కొందరకు ప్రకంపనలు కలుగుతాయి. కొందరికి బొమ్మలు (Pictures) కనబడతాయి. మరికొందరికి దృశ్యాలు (విజన్స్) కనబడతాయి.

10. రాశి ప్రాక్టీస్‌లో నీ లగ్నాన్ని (సబ్ రిజిస్ట్రార్) నా లగ్నాన్ని మాస్టర్ వారి లగ్నాన్ని చూడు. నీ శక్తి ప్రకారము నీకు అనుభవసిద్ధి కలుగుతుంది.

171. 16.8.1932 - ఈ రోజు రాత్రి అత్యున్నతమైనది. స్వాతంత్ర్యము: మానవుడు 7 జానల స్థలాన్ని ఆక్రమిస్తాడు. బ్రహ్మ అధికారం 7 జానల స్థలం మీదనే. ఇక్కడ జానలు అంటే సప్త భూమికలు (సెవన్ ప్లేన్స్). ప్రపంచలో దేనిమీద ఆధారపడి ఉండకుండా ఉండటమే స్వేచ్ఛ (స్వాతంత్ర్యము) అంటే ఈ సప్త భూమి కలమీద ప్రతి క్రియ కలిగించకపోవటమే. ఈ భావనలో బ్రహ్మ కూడ అస్వతంత్రుడే!

172. మెర్క్యురి - పాదరసం - పైకెదుగుతుంది.

సల్ఫర్ - గంధకము - మండుతుంది.

కుండలిని ఏకత్వాన్ని గురించి రెండు విధాల ఆలోచనలున్నవి.

1. అది ఒక దాని ఆధారము.

2. కుండలినిలోనే అంతా ఉన్నది.

మెర్క్యురి సహజ లక్షణం పైకెగడం (ధర్మా మీటర్‌లో పాదరసంలాగా) అసలు ప్రశ్న యేమిటంటే సహస్రారం వరకు కుండలినియే పైకిలేచివెళ్తుందా? లేక కుండలినిలోనిది యేదైనా పైకిలేచి వెళుతుందా? అని సమాధానమేమిటంటే కుండలినిలోని మెర్క్యురి (శక్తి) మాత్రమే పైకి ఎదుగుతుంది. ధర్మామీటరు లోని పాదరసంలాగా కుండలినిలోని మెర్క్యురి యెదిగితే, ఆ ఎదుగుదల సుషుమ్నానాడి ద్వారా సూచింపబడుతుంది. పురాణగ్రంధాలలో మెర్క్యురిని



ప్రాక్టీస్ పూర్తి చేసినవారు (1,2, 12, 12,1 సంఖ్య పూర్తి చేసిన వారు) ప్రతి రోజు ప్రాతఃకాలములో దీన్ని ఆచరించ వచ్చును.

173. 18.5.1932.

అహంకారాన్ని తొలగించటం - సూత్రాలు వైరుధ్యం - వ్యక్తిత్వాన్ని నిలుపుకోవడం - చాల సూక్ష్మమైన అంతరం. ఈ ప్రశ్నకు జవాబు కథా రూపంలో చెప్పబడ్డది.

"గౌరాంగుడు కృష్ణావతారం. భక్తులు తన్మయత్వంలో ఉన్నారు. ఆయన శిష్యులతో ప్రతి ఒక్కరు ఏన్ని జన్మలలో ముక్తిని పొందుతారనే విషయం చెపుతున్నాడు. చివరకు ఒక్కడు మిగిలిపోయాడు అతడు కూడా భక్తి కలవాడేనని అన్నాడు. అప్పుడొక భక్తుడు ఆ మిగిలి పోయిన వ్యక్తిని గురించి అడిగాడు. అందుకు సమాధానంగా గౌరాంగమహాప్రభువిలా అన్నాడు "ఓహో! అతడా! అతడొక వంచకుడు. మోసకాడు ఆకనబడే చింతచెట్టుకెన్ని ఆకులున్నవో, అన్ని జన్మలెత్తాలివాడు అప్పుడే వానికి ముక్తిని ప్రసాదిస్తాను. ఆభక్తుడు ఏమాత్రము చిన్న పుచ్చుకొనలేదు పైగా సంతోషములో ఇలా అన్నాడు.

1. స్వామీ! కనీసము అన్ని జన్మలెత్తిన తరువాత నైనా ముక్తి లభిస్తుంది కదా." అదే సరియైన విధానము (attitude).

= ః × = ః ×



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY, CELL: 9849522671

# అనుబంధము

మాస్టర్ ఎం.ఎన్. గారు మరికొన్ని సందర్భాలల్లో చేసిన ప్రసంగాలు Salvation పొందిన వారు నిర్మాణకాయులు లేక గుప్త బహిష్కృత్యులు.

ఒకసారి చుట్టి తిరుగుటయే మోక్షము. అనగా బయలుదేరిన స్థానమును చేరుట సహస్రారములో బయలుదేరి 'ఇడ' ద్వారా కుండలిని స్థానమునకు వచ్చి పింగళ ద్వారా తిరిగి సహస్రారము చేరుట.

'స్టెబిలిటి' లేకుండ కుండలిని పనిచేయకలదా? మాస్టర్ గారు మాకు ఇనిషియేషన్ ఇచ్చినపుడు మా 'స్టెబిలిటి''లను తీసికొన్నారు. ఇప్పుడు మేము స్టెబిలిటిలు లేకుండగనే పనిచేయుచున్నాము. మాలో (మీడియములలో) కుండలిని ఒక్కటే పనిచేస్తున్నది. ఒక భావనలో 'స్టెబిలిటి'ని గాసియస్ ఫిగర్ అనవచ్చును.

భగవంతుడు ఎవరిని ఎక్కువగా ప్రేమించునోవారికి దుర్భరమైన కష్టములు కలిగించును. " God given greatest troubles to those whom he loves best "

12.6'31 : హిప్‌రాడ్, పినియల్ గ్లాండ్, క్రేప్ట్ ఫారమ్ - ఇవన్ని తలలోని భాగములు. బుద్ధిక్ ప్రాక్టీస్ (N0.61) - ఈ ప్రాక్టీస్ వలన పైన చెప్పబడిన భాగములలోనే కాకుండా 'బుద్ధి' లో కూడ పనిచేయును.

N061 ప్రాక్టీస్ - "టు మెసెంజర్ లగ్నధి ప్రకృతి టి.యస్. బర్త్ టచ్ రీ వైండ్ టు ఆరిజోనా ప్రొడక్షన్ ఇండివిడ్యుఅల్, ప్రావర్టి ఇంప్రూవ్డ్ డైరెక్ట్ కోర్స్''

ఆత్మ బుద్ధి వీటికి పూర్ణ జ్ఞానమివ్వబడి స్థూలశరీరము నుండి విడగొట్టబడి శిరస్సుకు 1000 మైళ్ల ఎత్తున నక్షత్ర రూపములో ఉంచబడినవి. సాధకుడు (శరీరము) మెరిడియన్‌ను తాకినపుడు ఆత్మ మానవునిలోనికి

TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL. 9849522671

ప్రవేశించును. మానవుడు ఎన్ని జన్మలెత్తినను, ఆత్మ సాక్షాత్కారము పొందేవరకు ప్రతిసారి ఒకే లగ్నములో జన్మించును.

డిప్లొమా పాయింట్‌ను గురించి ...

మనము ప్రేయరు చేసినపుడు యాక్టివిటి మాస్టర్ గారి వద్ద నుండి బయలుదేరును. వారు లోపల తేడా వెలుపలనైనను ఉండవచ్చును ఏలననగా ఇన్నర్‌లోను ఆకారమున్నది. కనుక అది డిప్లొమా పాయింట్‌ను ఏర్పాటుచేయును. లేకచేసికొనును. మాస్టర్‌గారి నుండి వచ్చు ఎనర్జీ (కరుణ) అచ్చట నిలువ (Store) చేయబడును (డిపాజిట్ చేయబడును. మీరు ప్రార్థన చేసినపుడు అది నన్ను చేరుకొనును. ఈ విధముగా ఎనర్జి డిప్లొమా పాయింట్ ద్ద డిపాజిట్ చేయబడును. సాధకుని స్వార్థపూరిత ఆలోచనలను ఇది గమనించు చుండును. అనగా ఎనర్జి ఎప్పుడు వర్కు చేయవలసి ఉండునో దానికి తెలియును కాబట్టి, సాధకుడు తన స్వలాభము కొరకు ఎనర్జిని ఉపయోగించుటకు ప్రయత్నించిన, (భార్య పుత్రాదులకు ట్రీట్‌మెంట్ ఇచ్చిన) అది నెమ్మదిగా పనిచేయును లేదా పనిచేయకపోవచ్చును. ఏ పని కొరకు ఉపయోగింపవలెనో సాధకునకు (మీడియమునకు) తెలియకుండా కూడ ఆ ఎనర్జి పనిచేయును. ఆ డిప్లొమా పాయింట్ ఎక్కువగా విశ్వకల్యాణమునకు (Cosmic utility) సంబంధించిన పనులలోనే ఎనర్జిని ఉపయోగించును. డిప్లొమాపాయింట్ ఆల్‌బిట్ స్థానములో యేర్పాటగును. డిప్లొమాపాయింట్ ఫారమ్ కాకముందు సాధకుడు ఏది కోరిన జరుగుతుంది. ఆ పాయింట్ ఫిక్సు అయిన పిదప అట్లు జరగదు. మనము థాట్ (సంకల్పము) ఇచ్చినను అవసరమైన వరకే పనిచేయును. ఏది అవసరమో ఆ నాలెడ్జి (జ్ఞానము, తెలివిడి) ఆపాయింటుకున్నది. (It knous how to work in new evolution. It has got the knowledge to know or to understand such knowledge in realisation of self.

N.B. ఎటువంటి యాక్టివిటినైనను తీసికొని, నిలువచేసికొని



అవసరమైనపుడు డిస్ట్రిబ్యూషన్ (పంచిపెట్టుటకు) రిటార్ట్ చేయు స్థానమునకు డిప్లొమా పాయింట్ అని పేరు. Retortion is an all round action, the point acting is centre itself.

ఆల్‌బిట్ :- ఇదివరలో మీరు ఆల్‌బిట్ అనేది రొమ్ము గుంటకు దిగువనున్నదని చెప్పినారు. 107 ప్రాక్టీస్ (రాశి ప్రార్థన రాసుల పేర్లతో సహా) శరీరమునకు అన్వయించినపుడు, 'కె' (కుండలిని) వరకు ఆన్వయము కుదిరినది. ఆల్‌బిట్, ఎం.టి.ఏ. స్థానము కుదరలేదు అని అడుగగా ఓ.యం.గారు ఇలా అన్నారు. ఒరిజినల్ ఆల్‌బిట్ అనేది తలలో కుడివైపుననున్నది. తక్కిన ప్లేన్స్ లేక బాడీస్‌లో కూడ ఆల్‌బిట్‌లున్నవి. అట్లే డిప్లొమా పాయింట్లు కూడ ఉన్నవి.

3.4.'33: బీజ సంపుటి ప్రకారము సి.వి.వి అనునది ఆయా తత్వములను ప్రయోగించుట.

సి - ఆదితత్వము

వి - అమృత తత్వము

వి - వాయు తత్వము - వ్యాప్తి చెందుట

18.6.1931 - ప్రతి మానవునికి ప్రాణశక్తి ఏదో ఒక ప్లానెట్ నుండి లభించును. అది నాసిక (ముక్కు) గుండా పరనిర్వాణ కేంద్రమును చేరి, సుషుమ్న ద్వారా కుండలినిని చేరును. కుండలిని దీనిని గ్రహించి, యాస్ట్రల్ సిస్టమ్‌నకు (యాస్ట్రల్‌బాడి) రిటార్ట్ చేయును. యాస్ట్రల్ ఈథరిక్‌నకు, అందివ్వగా, ఈథరిక్ భౌతిక శరీరమునకు అందించును. ఈ విధముగా ఒకసారి కుండలిని గ్రహించిన ప్రాణశక్తి 49 రోజులు పంచుటకు సరిపోవును. మానవుడు శారీరక శ్రమ చేసిన పుడు, ప్రాణశక్తి ఖర్చుగును, అదే సమాధిస్థితిలో నున్న యోగికి, కొత్తగా ప్రాణశక్తి సప్లయ్‌కాదు. అంతకుముందు గ్రహించిన ప్రాణశక్తియే సరిపోవును. 'కుండలిని ఫీటర్స్' అనగా ట్రీక్ వర్క్‌తో సత్యము కానిది అని అర్థము. కామెట్ చలనము గ్రహచలనమునకు వ్యతిరేక దశలో



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

నుండును. ఈసారి వచ్చే కామెట్ తీసికొని వచ్చే శక్తి భూమికి అందివ్వవలసి యున్నందున అది మిగతాతోకచుక్క వలె తిరిగి పోవటంకాని, ఉల్కలుగా విడిపోవటంకాని జరగదు. ఈకామెట్ (సులోచన) యోగ పరిసమాప్తి కాలముననే వచ్చును. ఈ కామెట్లో మాస్టర్ గారు దిగివచ్చెదరు. భూమిపై గల ప్రజలందరు వారికి వందనములర్పించెదరు అని నాడి గ్రంథములో చెప్పబడినది.

గాసియస్ ఫిగర్కు ప్రత్యాక్షానుభవములేదు. అది అన్నియు తెలిసి యుండి (All knowing one) సంపూర్ణముగా చైతన్యశక్తి కలది. (It is an all conscious and all knowing one ) స్థూల శరీరములో కాకుండా హయ్యర్ బాడీస్లో కుండలిని ప్రకాశవంతమై వెలుతురు విరజిమ్ముచున్నట్లు కనబడును. అది 3 1/2 చుట్లు చుట్టుకొని యుండును. అందుచే దానిని 3 1/2 చుట్లు చుట్టు కొని యున్న ఆదిశేషునితో పోల్చెదరు. కుండలిని లీకు శేషుని ఆధారము లేనిచో విష్ణువు కూడ సముద్రములో పడిపోవలసినదే. విష్ణుమూర్తి పాలసముద్రములో శేషశాయిగా నుండునని పురాణకథనము.

Top is origin : పైన ఆరిజిన్ ఉన్నది. క్రిందనున్నది 'M'. (మాస్టర్).

శిశుజన్మకు సంబంధించిన ప్రిన్సిపుల్స్ :- ఈ సందర్భములో గ్రహములు 84 ప్రిన్సిపుల్స్పై ఆధిపత్యము కలిగియున్నవి. మాస్టర్ గారికి 'భృక్త' (మాస్టర్ గారి మోదటి కుమారుడు 'చందు' రెండవ కుమారుడు 'భృక్త' (భృక్తారావు) జన్మించినపుడు, అతనిలో 75 ప్రిన్సిపుల్స్ పనిచేసినవి. మొదట మాస్టర్ గారు, 'భృక్త', 'రా' ప్రిన్సిపుల్స్తో జన్మించాలని సంకల్పించారు. శిశు వు జన్మించినపుడు పూర్తిగా నీలవర్ణముతో నుండెను. బంధువులు కుటుంబసభ్యులు ఇదేదో భయంకరమైన వ్యాధిఅని తలచరి. మాస్టర్ గారు అది వ్యాధికాదని ఏవిధమైన వైద్యము అవసరము లేదని నొక్కిచెప్పిరి.

1918 నుండి మాస్టర్ గారిలో దివ్యత్వము ప్రస్ఫుటముగా గోచరించెను. 1918లోనే వారు ఆత్మసాక్షాత్కరము (self realisation) పొందిరి. 1918, జులై.



23వ తేదీన సృష్టిలో ప్రప్రథమంగా మాస్టర్గారికి 'మెర్రిలైఫ్' బ్రహ్మానందానుభూతి, పూర్ణజాగ్రతావస్థలో అనుభవములోనికి వచ్చెను.

విమానము - ఆటవస్తువు (Toy Aeroplane) - పిల్లలు ఆడుకునే బొమ్మ విమానములో క్రిందనున్న మీటనొక్కగనే, ఒక్క ఉదుటున ఆ విమానము స్ప్రింగ్వలె పైకి ఎగురును. కుండలిని (శక్తి స్వరూపము) కూడా ఇదేమాదిరిగా 'సహస్రారము' వరకు ఒక్కసారిగ పైకిలేచి అక్కడ పరమాత్మతో శివుని సమ్మేళనము పొంది, ఆ తరువాత తిరిగి మూలాధారము చేరుకుంటుంది. 'సహస్రహార' లో అనుభవమయ్యేది అమృతమే(Nector).

29.8.31 కుండలిని కొంచెము పైకిలేస్తే సమాధి స్థితి కలగుతుంది. ఇంక కొంచెము లేస్తే మరణము సంభవిస్తుంది. కుండలిని లేచే సమయములో ఒక స్థితిలో మనసుచలించి పిచ్చివాడగుతాడు (ఉన్మాదస్థితి).

ప్రాక్టీస్లో 'యాక్షన్' పైనుండి క్రిందికి జరగాలి. ట్రీట్మెంట్ సమయములో ఈ విధానమునకు వ్యతిరేక దిశలో క్రింది నుండి అనగా కుండలినినుండి వైబ్రేషన్స్ లేక యాక్షన్ పైకి జరగాలి. ఒకవేళ ట్రీట్మెంట్ ప్రారంభించినపుడు యాక్షన్ పై నుండి క్రిందికి జరిగితే ట్రీట్మెంట్ ఆపివేయాలి. ప్రాక్టీస్లో 'ఫ్లో' పై నుండి క్రిందికి ప్రవహించేటప్పుడు దాని గమనమును, అది ఎంతవరకు క్రిందికి ప్రవహించుచున్నది గమనించవలెను.

సుషుమ్న లోని శక్తి కేంద్రముల (షట్చక్రముల) ఆకారము నిలువుగా నున్న వృత్తములు (Vertical circles), అడ్డముగానున్న వృత్తములు (Horizontal circles) కలిగి ఒకే వ్యాసము కలిగియున్నట్లుండును. వీనిని గోళాకారముగనున్నట్లు ఊహించుకొనవలెను. అందువలన ఆ చక్రములలోతును (Depth) ముందు వైపున నుండికాని, వెనుక వైపున నుండి కాని తెలిసికొనవీలగును. (The depth can be felt either in the back or in the front).

మున్సిఫ్ను గురించి :- ఎవరు ప్రార్థన చేయుటం, వేచియుండటం,



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY CELL: 9849522671

చేయుదురో వారు సేవ చేస్తున్నట్లే.

లెన్స్ ప్రిన్సిపుల్ :- మన శరీరము ఒక లెన్స్ (కటకము) వలె పరిశుద్ధముగా ఉండాలి. అపుడే, ఇది తనపై పడిన వెలుతురును (Grace లేక మాస్టర్ గారి కరుణను) ఫోకస్ చేయగలదు. (కేంద్రీకరించకలదు) పరిశుద్ధమైన (Pure and Clean) శరీరము 'లెన్స్' వలె పనిచేసి మాస్టర్ గారి కరుణను కుండలిని పైన ఫోకస్ చేయును. (లెన్స్ ప్రాక్టీస్).

మే, 1932: Truth x Falsehood
(సత్యము × అసత్యము)
Heat x cold
వేడి × చల్లదనము
Love x Hate
ప్రేమ × అసహ్యము (అసహనము)

అసత్యము సత్యము కంటె అతి మిక్కిలి తక్కువ స్థాయిలోనున్న సత్యము. ఈరెంటికి మధ్యగల తేడా స్థాయీబేధమే. ఇట్లే ప్రేమకు విరుద్ధమైన భావన అసహ్యము ఆవిధంగా స్థాయీ బేధములేకున్న ఈ రెండు భావనలు ఒకటే ఎలాగంటే ప్రేమ అత్యంత తక్కువ స్థితిలో అనగా 'నిల్' పాయింట్ / 'జీరో' పాయింట్ వద్ద అసహ్యము లేక ద్వేషముగా మారును.

ఎట్టి పరిస్థితులలోనైనను వ్యతిరేకభావనలను (Negatiive thoughts) నీమనసులోనికి రానీయవద్దు. ప్రతి విషయములో మంచిగా ఆలోచించాలి మంచిగా మాట్లాడాలి. ఉ- Cooperation x Non cooperation

కాశ్మిక్ రే :- ఈ శక్తివంతమైన కిరణములు 'కేన్సర్' జోన్(కర్కాటక రాశి) నుండి బయలుదేరి భూమి వైపువచ్చును. ఈ కిరణములు 12 అంగుళములు మందము గల లోహమును (ex. Lead సీసమును) కూడ చొచ్చుకొని పోవును.

భౌతికశాస్త్రములో 'న్యూటన్' అను శాస్త్రజ్ఞుడు చలన సూత్రములను



కనిపెట్టెను. (Newton's Laws of Motion) మనయోగము ప్రకారము ఈ సూత్రముల కొంతవరకు మాత్రమే కరెక్టు నిత్యసత్యములు కావు. (Not correct from Absolute Point or view)

Absolute = Potential state
Manifested Sate = Kinetic state
Potential + Kinetic = Constant

Absolute అనాదిలోని పరబ్రహ్మస్థితి అనంతము, అతిశీతలము జడము, నామ రూప గుణరహితము. ఇది పొటెన్షియల్ స్టేట్. ఆ అనాదిలో ఒక పాయింటు వద్ద చలనము కలిగి ఒక అణువు బయలుదేరి బయటికి వచ్చినది. అనగా ఈ చలనము వలన పొటెన్షియల్ స్టేట్‌లో నున్న శక్తి కైనెటిక్ Energy గామారి ఆకాశము (Space) Time (కాలము) Distance (దూరము) అనే మూడు గుణములు కలది గా మార్పుచెందినది.

ఈ సృష్టి అంతటికి మూలము అణు కుండలిని. బ్రహ్మాండములన్నింటిని సృష్టించినది ఈ కుండలినియే. ఈ కుండలినిని మనము ఉపయోగించుకోవాలి. ఈ శక్తిని అర్థము చేసికొని ఉపయోగించుకొనవలెనంటే అట్టి కార్యమునకు సమర్థుడైన ఒక వ్యక్తి ఉండాలి. ఆయనయే మాస్టర్. సృష్టికి మూలము, సృష్టిని, దాని స్థితిని కాపాడునది (పుష్టి నిచ్చునది (creating and sustaining) 'ప్యూర్‌లవ్'. కుండలినిని వశపరచుకొనుట ద్వారా, మాస్టర్ గారు మాత్రమే కాకుండా, ఆప్రయోజనములన్నింటిని మనము కూడ అనుభవించే స్థితికి చేరాలి.

ప్రతిక్షణము మనకు సహాయము అందుచున్నది. సలహా లభిస్తున్నది. మన సందేహములకు సమాధానము అందుచున్నది. ఐనను మనము, మనకున్నదానితో తృప్తి పడక ఇంకా ఇంకా ఎదగాలని, అమితంగా ధన సంపదలు కూడ బెట్టాలని తాపత్రయ పడరాదు.

17.5.1932 - ఆరోజున ఒంగోలు మాస్టర్‌గారు సాధకులచే ఒక కోర్సు



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY. CELL: 9849522671

చేయించారు. ఆ తరువాత, వారిలా ఉపన్యసించారు. “ఈ రోజు సాయంత్రం నేను మీకు నా ఆశీస్సులను అందచేస్తున్నాను. ఈ క్షణం నుండి నా బాధ్యత తీరిపోయింది. అదే సమయంలో మీ బాధ్యత పెరిగింది. ఇకముందు ఏ సందర్భములోనైనా సలహా కొరకు నా వద్దకు రానక్కరలేదు. మీలోని అంతరాత్మ ఆదేశాలను పాటించండి. అవసరమైతే మీరు మానవాళి కొరకు బాధలనను భవించవలసిఉంటుంది. మీరు ఒక మహత్కార్యమునకు ధర్మకర్తలవంటివారు. మానవాళికి దిశానిర్దేశము చేయవలసినవారు. మీరు పతనమైతే ఆ నష్టము సర్వమానవులది. మీరు మీ కర్తవ్య సాధనలో విజయము సాధిస్తే, ఆప్రయోజనము మానవులకందరికి చెందుతుంది.

కనుక మానవకళ్యాణము కొరకైనా ఎట్టి పరిస్థితులలోను మీరు పతనము కాకూడదు. బాధ్యతలు నిర్వహించుటలో మీరు భయపడవద్దు. మీకు అనుక్షణము కావలసిన శక్తి మీకు ఇయ్యబడుతుంది. మాస్టర్‌గారి కార్యక్రమములో (యోగలక్ష్య సాధనలో) మనము భాగస్వాములు కావటం ఎంతగొప్ప విషయము! ఎంత అదృష్టము! ఏమాత్రము సందేహము వద్దు. మాస్టర్‌గారి వర్కు (ప్రోగ్రాము) వేగము నందుకొని ముందుకు సాగుచున్నది. భూమి మీద దివ్య మానవుని ఆవిర్భావము త్వరలో జరుగనున్నది. దైవరాజ్యము (Kingdom of God) భూమిపై స్థిరపడనున్నది. విజయము తథ్యము. అనుమానము లేదు.

మున్సిఫ్ భార్యకు ట్రీట్‌మెంటు :- మున్సిఫ్ ఒక రోజునా వద్దకు వచ్చి తన భార్య అనారోగ్యంతో బాధపడుచున్నది, వారింటికి వచ్చి ట్రీట్ చేయమని నివేదించుకొన్నాడు. “ఈ రోజు నుండి 5వ రోజున నేను వచ్చి ఆమెను టచ్‌చేసి ట్రీట్‌మెంట్ ఇస్తాను” అని ఓదార్చి పంపివేశారు. మాట ఇచ్చిన ప్రకారము ఆరోజున వారింటికి వెళ్లి ఆమెకు ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఆసమయములో మున్సిఫ్‌కు కలిగిన అనుభవమే మనగా ట్రీట్‌మెంట్ జరిగినంతసేపు, ఆయనకు ఓ.యం. గారు కనపడక ఆ స్థానంలో కె.యం. గారే ఆ పనిచేస్తున్నట్లు



దృశ్యమానమయింది.

17.5.31 - ఓ.యం. గారిలా అన్నారు. 'నేను మీ అందరిని త్యాగము (Sacrifice) చేయపోతున్నాను. ఒక విశిష్ట కార్యక్రమము కొరకు మీరందరను, నా పాదముల క్రింద నలిపి వేసినా ఫర్వాలేదు. శారీరకంగా, మానసికంగా బాధపడటానికి సిద్ధముగానున్న వారు డబ్బును తృణప్రాయంగా చూచేవారు నాకు కావాలి. కాని అట్టి వారు ఒకరిద్దరైనా నాకు కనబడటం లేదు.

**డెత్ కోర్సు (Death Course) ప్రాక్టీస్ ను గురించి :-**

**మరణానుభవము :-** ఈ కోర్సు ప్రాక్టీస్ మీకు ఇవ్వాలని తీవ్రంగా ఆలోచిస్తున్నాను. కాని ఏదియేమైనా ఫర్వాలేదు. నేను ఈ కోర్సు చేయటానికి రెడి అన్నే వారు కావాలి. గత రెండు రోజులనుండి ఇదే ఆలోచిస్తున్నాను. ధైర్యంగా ఉండండి. ఈ కోర్సు ప్రత్యక్షానుభవము ఒక గంట,లేదా ఒక రోజు లేదా 2 రోజులుండవచ్చును. ఈ మధ్య ఒక సంఘటన జరిగింది. నేను కుర్చీలో పడుకొని ధ్యానములో నున్నాను. సూరయ్య చేయి నా కాలికి తగిలింది. వెంటనే నా నుండి వాని శరీరములోనికి తీవ్రమైన శక్తి ప్రసారము జరిగి, అది మెదడను చేరి పక్షవాతానికి దారి తీసింది. ఇది జరిగిన తరువాత పునరాలోచన చేస్తున్నాను. 'డోస్' చాలా తగ్గించి యిద్దామనుకుంటున్నాను. 18.5.31 తేదీన మాస్టర్ గారు ఉదయం 9.55 - 10.55 వకు డెత్ కోర్సు కొంతమంది సాధకులకు ఇచ్చారు. బ్రహ్మాండం కుటుంబరావు, మొదట వరుసలో కూర్చొన్నారు. ప్రాక్టీస్ ప్రారంభమయింది ఈముగ్గిరికి పొట్ట బాగుగా ఉబ్బింది. వారు ఇది గమనించేలోపలే తిరిగి నార్మల్‌కు వచ్చింది. ఈ ప్రయోగంలో (కోర్సు ప్రాక్టీస్) వర్కింగ్ బాగుగా పరిశీలిస్తే మరణలక్షణాలన్ని కనబడతాయి. గుండె ఆగిపోవుట శ్వాస ఆగిపోవుట, మరణసమయములో లాగా పొట్ట ఉబ్బుట, కుండలినిలో తీవ్ర సంచలనము గమనింపబడతాయి.

మన శరీములో తయారయ్యే దివ్యశరీరమునకు ఉదాహరణగా



TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

కోడిగుడ్డులోని పదార్థము (సొన) చెప్పబడినది. లోపల పరిణామము పూర్తి కాగానే (కోడిపిల్ల తయారు కాగానే, అది గుడ్డు డొల్లను పగలకొట్టుకొని బయటకు వస్తుంది. మనలో తయారగు శరీరము కూడ. పూర్తిగా తయారయినపుడు భౌతిక శరీరమనే తొడుగును పగులకొట్టుకొని బయటపడుతుంది. కానిలోపల జరుగు మార్పులు మనగమనికలోనికి రావు.

TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671

మన యోగములో చేరుటకు వచ్చిన వారికి ఒంగోలు మాష్టరు గారు తయారు చేసిన ఒక ఫామ్‌ప్లెట్ (సంక్షిప్త యోగ దర్శిని) ని ఇచ్చి అది చదివిన తరువాత యోగములో చేరుటకు ఒక అప్లికేషన్ ను ఇచ్చుట జరుగును.ఆ సంక్షిప్త యోగ దర్శినిని మన జీవితాంతము బధ్రముగా దాచుకోని అప్పుడప్పుడు చదువుకొనిన ఎప్పటి కప్పుడు మనకు దానినుండి తెలుసుకొను విషయములు గోచరమగుచునే యుండును. ఆలాంటి ప్రాముఖ్యము గల దాని గురించి కొంత మేర తెలుసుకొను ప్రయత్నము చేసెదను.

ముందుగా ఆ సంక్షిప్త యోగ దర్శినిని ఈ క్రింద ఇచ్చి, దాని వివరణ తెలిపెదను.

ఓం పరబ్రహ్మణేనమ్ణ

ఓం శ్రీ సద్గురుదేవాయ నమ్ణ

1. శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండములకు, సర్వ జగత్తులకు అతీతమై వెలుగుచున్న ఆ యాది, ఆ పరబ్రహ్మముఅ అనంత శక్తి కేవలలోకోద్ధరణకొరకు అవతారమెత్తి, ఒకనూతన యోగానుష్టాన మార్గమును ప్రతిష్టించి, కొందరనుతన సంకల్ప , ఆకర్షణ శక్తి వల్లను సన్నిధానమున చేర్చుకొని, వారినుద్ధరించి, వారి ద్వారా సమస్త జీవులకు ముక్తి,బ్రహ్మసాక్షాత్కారము, బ్రహ్మైక్యము, బ్రహ్మత్వమును పొందుట కవకాశము కలుగజేయవలెననెడి సంకల్పమునునెర వేర్చు కొని అశాశ్వతమగు ఈ పాంచభౌతిక స్థూల శరీరమును విశర్జించి, స్వనిర్మితంబగు దివ్యదేహమును ధరించి, సర్వ వ్యాపకులై, సర్వమును తన అనంత శక్తిచే నడుపుచున్నారు. ముక్తి కాములగువారందరును ఈ మార్గము నధిష్టించి, వారి కృపకు పాత్రులయి ధన్యులగుదురుగాక !

2. ఈ పద్ధతి జ్ఞానయోగ, కర్మయోగ, భక్తి యోగములకంటే అతీతమై వారియందు పెద్దకాలము నిరంతర స్వయం కృషివలనకలుగు ఫలితముల కంటే అతీతములయిన ఫలములననతికాలమున శ్రీవారి కృపాకటాష్టవీక్షణములచే చేకూరచేయునని ప్రత్యక్షానుభవము చేతనే తెలియగలదు.

3. దీని పరమార్ధము ముక్తి, మోక్షము, నిర్వాణము, బ్రహ్మైక్యము, బ్రహ్మత్వసిద్ధి మొదలగు పర్యాయ పదములలోనిమిడియున్న భావము కంటే అతీతమైన స్థితినిబందుటయే. దేశ, భాషా, జాతి, మత, వివక్షా, రాగద్వేషములకులోనుగాక, లోక కల్యాణకరమైన ఈ నూతన యోగ మనుష్టించి, తమ కించితత్వమును పోగొట్టుకొని సిద్ధులయి,పరిపూర్ణులయి, దివ్యదర్శనమున కర్హులయి, ఇతరులనుగూడ ఇట్టి స్థితికి దెచ్చుటకు తమ శక్తి వంచనలేక తోడ్పడుదురుగాక !

విధానము:

4. 1. “ప్రణత నిజజనాన్ స్వాత్మతుల్యాన్ కరోతి’. రెండు చేతులు పయికెత్తి, తనకు నమస్కారము చేసినవారినితనతో తుల్యులుగా చేయుదునని కంకణము కట్టుకొనిరి. శ్రీవారిని తలచి, శక్తికొలది ధ్యానించి రెండుచేతులుకలిపినమస్కరించి, కనులు మూసుకొని

**“పరమాత్మా! పరబ్రహ్మ!! తేజోమయా!!! నాదేహమును, మనస్సును, ఆత్మను, తమకుఅర్పణము చేయుచున్నాను. ఈ కింకరుని తమ దాసానదాసునిగా అంగీకరించి, ఉ ద్ధరించి, దేహ, మన, ఆత్మ యుతుడ నయిన నన్ను పవిత్రునిచేసి, తమ దివ్య సంకల్పమగులోక కల్యాణము నందు తమరు నాకు నియోగించిన ధర్మమునునెరవేర్చుటకు తగినవానినిగా,అర్హునిగా చేయుడు.”**

అని ప్రార్ధించి, చేతులు విప్పి, కుడిచేయి కుడి మోకాలుమీదను, ఎడమచేయి ఎడమ మోకాలుమీదను ఉంచి,స్వప్రయత్నమున దేహమున నేవిధమయిన చలనమును గలుగనీయక, పరమాత్మకు

TO ORDER A COPY CONTACT J.NARAYANA MURTHY CELL:9849522671

సర్వ సమర్పణమను భావమును మనస్సు నందుంచుకొని, తాను దేహమునకు, మనస్సునకును, ప్రత్యేకమైనట్లు భావనను రూఢిచేసుకొని, సాక్షీభూతుడై, జాగ్రత్తతో దేహము నందలి చలనాదికములగు మార్పులను గమనించుచు, అట్లే తన మనస్సునజనించు సంకల్పములను గమనించుచు, తన యహంకారమును విడచి, తనదేహమునందును, మనస్సునందునుకలుగు చలనములను, మార్పులను, భావములను ఏమాత్రము నిరోధించక, తన కతృత్వమును వదలి సుఖాసనమున గూర్చున్నచో, ఇష్టసిద్ధి, సంకల్పసిద్ధి కొరకు కావలసిన-జరుగవలసిన దంతయు శ్రీవారి కృపాకటాక్షముచేతనేజరుగును.

4. (2). ఈ విదానమును ప్రతి దినమును ప్రాత్ణ సాయంకాలములయందును, వారు తెలుపు యితర కాలములయందును శ్రద్ధా భక్తులతో నమస్కారపూర్వకముగా ననుష్ఠించుచు, వారు కాలానుగుణ్యముగా తెలియు జేయుసూచనలను (ఇఅతీవష్ఱశీఅం) గమనించి అనుసరించుచు, ఇట్లు నిర్ణీతకాలము జరుపుచుండునది. ఇట్లుజరుపుచురాగా సర్వజ్ఞత్వ, సర్వ శక్తియుతులగు శ్రీవారి కృప, తేజస్సు, శక్తి భక్తుడైన సాధకునియందు ప్రవేశించి, వారి ఆజ్ఞ ప్రకారము భక్తుని స్థూల, సూక్ష్మ, మానసిక, బుద్ధి, నిర్వాణ, పరనిర్వాణ, మహాపరనిర్వాణ దేహములయందుఅవసరమైన మార్పులను, క్రొత్తనిర్మాణములను చేసి, పరిశుద్ధుని, పరిపూర్ణుని,బ్రహ్మసాక్షాత్కారమునకు, బ్రహ్మజ్ఞత్వమునకు, బ్రహ్మైక్యమునకు అర్హునిగా చేయుచున్నది.

4. (3) ఈ పరిణామావస్థ యందు సాధకులు పూర్వజన్మ, కర్మ, వాసనాజనితమైన ఏయేస్థితి యందుందురో,ఆయాస్థితిని ఆరంభముగా తీసుకొని,అచటినుండి క్రమ క్రమముగా ప్రస్తుత సృష్టికి విరోధము లేకుండ, ప్రాకృతదేహమునకు అపాయము లేకుండ కాలానుగుణ్యముగా తగు మార్పులను, క్రొత్త నిర్మాణములను, సర్వజ్ఞులయినశ్రీవారి కృపవల్లనే కలుగుచుండును.

4. (4) ఈ విధానము వలన భక్తులు శ్రీవారికి సంపూర్ణ సమర్పణ భావముతో సాధన నడుపుటచే "సంపూర్ణ శరణాగతులు" అను సార్ధకనాములై యుందురు. స్వప్రయత్నమున కాక, కేవల పతితపావనుని కృప మీదనే ఆధారపడి యుండుటచేత అహంకారమునకు ఇందులో తావులేదు.

4. (5) అనుష్టానేతర కాలములయందు నడుచుకొనవలసిన విధానము.

- మద్యమాంసములను విసర్జించ వలెను.
- కుటుంబ పోషణార్థము జరుగవలసినవృత్తులయందు మాత్రమే కాలమును వినియోగించవలెను గాని ఇతరులతో సంఘట్టనము సంభవించు నేయితరోద్యమములయందును పాల్గనరాదు.
- "ఏమియు నాదికాదు— అంతయు మీదే" అను సూత్రమును సదా మననము చేయుచు, శక్తిలోపము లేకుండా ఆచరణయందు పెట్టుటకు ప్రయత్నము చేయుచుండవలయును.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

TO ORDER A COPY CONTACT: J. NARAYANA MURTHY . CELL: 9849522671